# బదిలీ లేని ఉద్యోగం...

- కోట్లకు పడగలెత్తిన రవాణా శాఖ హోంగార్డులు
- మాతృ శాఖకు నెలనెలా మామూళ్లు
- అధికారి ఎవరైనా వారిదే పెత్తనం




కరీంనగర్ బ్యూరో, ప్రభాతవార్త: బదిలీ మాట అక్కడ వినిపించదు.. కనిపించదు... సహజంగా ఏ ప్రభుత్వ శాఖలో ఉద్యోగం చేసిన బదిలీలు సర్వసాధారణం కానీ ఏళ్ల తరబడి ఆ శాఖలో ఒకే చోట ఉద్యోగం చేస్తున్న బదిలీలు మాత్రం వారికి ఉండవు.. నిబంధనలు అందరికీ వర్తిస్తాయి కానీ వారికి మాత్రం వర్తించవు ఏమో గానీ ఆ శాఖ ఉన్నతాధి కారులు కూడా ఈ విషయంపై దృష్టి సారించడం లేదు... ఉమ్మడి కరీంనగర్ జిల్లా రవాణా శాఖలో ఏళ్ల తరబడి ఒకే చోట ఉద్యోగం చేస్తు కోట్లకు పడగలెత్తిన హోంగార్డులపై వార్త అందిస్తున్న ప్రత్యేక కథనం...

వివరాలు 2లో..


# కరీంనగర్ వార్త



కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

గురువారం 22, మే 2025 16 పేజీలు


## కొండంత కాషాయ వర్ణం 16లో..



# నారాయణ్‌పూర్‌లో భారీ ఎన్‌కౌంటర్..

- 27మంది మావోయిస్టులు మృతి..
- అగ్రనేత నంబాల కేశవరావు హతం..
- కోటి యాభైలక్షల రివార్డు..
- భారీ ఎత్తున మందుగుండు సామాగ్రి లభ్యం..



జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త: భారతదేశం గత 20రోజులుగా చుట్టూ ఉన్న దేశాలతో సరిహద్దుల్లో ఎప్పుడు ఏం జరుగుతుందోనన్న ఉద్రిక్తతల మధ్య పోరాటాలు నడుస్తుంటే మరో పక్క సొంత ఇంటిలోనే దేశంలో మావోయిస్టుల సమస్య కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు కంటి మీద నలుసులా మారిందంటూ 2026 మార్చి 31నాటికి మావోయిస్టు పార్టీ దాని అనుబంధ సంస్థను కూకటి వేళ్లతో పీకేస్తామంటూ కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ఇప్పటికి పలుమార్లు స్వయంగా ప్రకటించడం నిత్యం చత్తీస్‌ఘడ్, తెలంగాణ సరిహద్దుల్లో ఎక్కడో ఒక చోట మావోయిస్టుల ఏరివేతలో ఎన్‌కౌంటర్‌ల పరంపర 2లో..














## ఉగ్రవాద నిర్మూలనే మోదీ సర్కార్ లక్ష్యం

### కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్

### యాంటీ టెర్రరిజం డే ర్యాలీని ప్రారంభించిన బండి సంజయ్

2లో..











కలెక్టరేట్‌లో మానస-రాజేష్‌ల కళ్యాణ మహోత్సవం

వధూవరులను ఆశీర్వదించిన కలెక్టర్

16లో







# బదిలీ లేని ఉద్యోగం...

**కరీంనగర్ బ్యూరో,ప్రభాతవార్త:** బదిలీ మాట అక్కడ వినిపించదు.. కనిపించదు... సహజంగా ఏ ప్రభుత్వ శాఖలో ఉద్యోగం చేసిన బదిలీలు సర్వసాధారణం కానీ ఏళ్ల తరబడి ఆ శాఖలో ఒకే చోట ఉద్యోగం చేస్తున్న బదిలీలు మాత్రం వారికి ఉండవు..నిబంధనలు అందరికీ వర్తిస్తాయి కానీ వారికి మాత్రం వర్తించవు ఏమో గానీ ఆ శాఖ ఉన్నతాధికారులు కూడా ఈ విషయంపై దృష్టి సారించడం లేదు...ఉమ్మడి కరీంనగర్ జిల్లా రవాణా శాఖలో ఏళ్ల తరబడి ఒకే చోట ఉద్యోగం చేస్తు కోట్లకు పడగలెత్తిన హోంగార్డులపై వార్త అందిస్తున్న ప్రత్యేక కథనం...

## నిబంధనలు వర్తించవు:

సర్వ సాధారణంగా ఏ ప్రభుత్వ శాఖలో ఉద్యోగం చేసిన బదిలీ సర్వసాధారణం..కానీ అక్కడ వ్యవస్థ ఎలా ఉంది అంటే బదిలీ అనే మాటకు అర్థం లేకుండా రవాణా శాఖలో హోంగార్డులకే చోట ఏళ్ల తరబడి ఉద్యోగాలు చేస్తూ, రెండు చేతులతో సంపాదిస్తున్నారు..అంతేకాకుండా అధికారులకు కూడా ప్రతి నెల మామూళ్ళు వారి ద్వారానే వచ్చి చేరుతాయి...ఇంకేముంది వాళ్లను టచ్ చేస్తే అధికారుల బాగోతం బయట పడుతుందని అనుకున్నారేమో గానీ బదిలీ అనే విషయం పూర్తిగా మరచిపోయారు.. ఏ శాఖలోనైనాఅధికారులకు సైతం బదిలీలు ఉంటాయి..కానీ రవాణా శాఖలో పనిచేసే హోంగార్డులకి మాత్రంబదిలీలు ఉండవు...ఈ మధ్య కాలంలోనే జిల్లా రవాణా శాఖలో అవుట్ సోర్సింగ్ ఏజెన్సీ ద్వారా పనిచేసే డిబిఏ లను కూడా బదిలీ చేశారు.. అంతేకాకుండా రాష్ట్రంలో కొంతమంది డిబిఏలను కూడా తొలగించినట్లు సమాచారం..

## రవాణా శాఖలో హోంగార్డులదే పైచేయి..

ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా మొత్తం 600 మంది హోంగార్డులు ఉన్నారు..అందులో ఒక్క కరీంనగర్ జిల్లాలోనే లో 300 మంది విధులు నిర్వహిస్తుండగా, మిగతా మూడు జిల్లాలైపెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల, జగిత్యాలతో కలిపి 300 మంది హోంగార్డులు విధులు నిర్వహిస్తున్నారు.ఇక రవాణా శాఖ విషయానికి వస్తే కరీంనగర్ జిల్లాలో 4గురు,పెద్దపల్లిలో 4, జగిత్యాలలో 4,రాజన్న సిరిసిల్ల 4గురు హోంగార్డులు విధులు నిర్వహిస్తున్నారు.. మొత్తంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఉన్న రవాణా శాఖ కార్యాలయాల్లో 16మంది హోంగార్డులుపనిచేస్తున్నారు...అయితే పోలీస్ శాఖలో ఉద్యోగుల కొరత కారణంగా వివిధ పోలీస్ స్టేషన్లతో పాటు రవాణా శాఖ,మరికొన్ని ఇతర విభాగాల్లో సైతం హోంగార్డులువిధులు నిర్వహిస్తున్నారు.. వారిని సాధారణంగా నెల నుంచి ఆరు నెలల కొక్కసారి బదిలీ చేస్తుంటారు..కానీ అదేం వింతో,విచిత్రమో గానీ రవాణా శాఖలో ఏళ్ల తరబడి ఉద్యోగం చేస్తున్న వారినే కొనసాగిస్తూ అధికారులు సైతం చోద్యం చూస్తున్నట్లు విమర్శలు లేకపోలేదు... రవాణా శాఖలో విధులు నిర్వహించే హోంగార్డుల జీవితం మాత్రం మూడు పువ్వులు,ఆరు కాయలుగా విరాజిల్లుతుందని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదనే చెప్పుకోవచ్చు... ఈ శాఖలో పనిచేసే వారికి,బయట పనిచేసే హోంగార్డులు ప్రభుత్వ జీతం ఒక్కటే, కానీ కొద్దిగా అలవెన్స్‌లో మాత్రం తేడాలు ఉంటాయి... అయినప్పటికీ పెద్ద మొత్తంలో వాళ్ళ కుటుంబీకులు,బంధువుల,బినామీ పేర్లతో వ్యాపారాలు నిర్వహిస్తూ,భూముల కొనుగోలు చేస్తూ,కోట్లతో ఆస్తులు రవాణా శాఖలో పనిచేసే హోంగార్డులు కూడబెట్టుకున్నట్లు విశ్వసనీయ సమాచారం.. ఇదంతా ఉన్నతాధికారులకు తెలియడం లేదా లేక తెలిసి వాళ్ళ బండారం బయటపడుతుందని నోరు మెదపడం లేదా అనే ప్రశ్నలకు వాళ్ళే సమాధానం చెప్పాలి మరి..ఇప్పటికైన ఉమ్మడి కరీంనగర్ జిల్లా రవాణా శాఖలో పనిచేసే హోంగార్డులపై ప్రత్యేక దృష్టిసారించి,పూర్తి స్థాయిలో ఉన్నతాధికారులు విచారణ చేపడితే మరిన్ని నిజ నిజాలు వెలుగులోకి వచ్చే అవకాశం లేకపోలేదు..ఇకనైనా ఏళ్ల తరబడి ఒకే చోట ఉద్యోగం చేస్తున్న హోంగార్డులకిస్థానచలనం కల్పించి,కొత్త వారికి అవకాశం కల్పిస్తారో లేదో చూడాలి....




# నారాయణ్‌పూర్‌లో భారీ ఎన్‌కౌంటర్..

మొదటిపేజీ తరువాయి

చూస్తుంటే దేశంలో ఏదో జరిగిపోతుందన్న భయందోళనలు చెలరేగుతున్నా యి. అందులో భాగంగానే గత రెండు రోజులుగా చత్తీస్‌ఘడ లోని నారాయణపూర్, అబుజ్‌మడ్ అటవి ప్రాంతంలో నిరంతరంగా మావోయిస్టుల కు, భద్రత బలగాలకు జరుగుతున్న ఎదురుకాల్పుల్లో బుధవారం 27మంది మావోయిస్టులు మృతి చెందినట్లు చత్తీస్‌ఘడ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి విజయ్‌శర్మ మీడియాకు వెల్లడించారు. మృతుల్లో నాటి పీపుల్స్‌వార్ పార్టీ ఏర్పాటు చేసిన 17మందిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం శ్రీకాకుళం జిల్లా కోటబొమ్మాళి మండలం జీయన్నపేట గ్రామానికి చెందిన నంబాల కేశవరావు (74) అలియాస్ బస్వరాజు కాల్పుల్లో మృతి చెందినట్లు సాక్షాత్తుగా కేంద్ర హోంశాఖ మంత్రి వెల్లడించడం గమనార్హం. ఈ భీకర ఎన్‌కౌంటర్‌లో భారీ ఎత్తున మందుగుండు సామాగ్రి, ఆధునాతన ఆయుదాలు



లభ్యమైనట్లు పోలీసు వర్గాలు తెలిపాయి. కేశవరావు ప్రాథమిక విద్య వరకు ఆంధ్రప్రాంతంలో పూర్తి చేసి, అనాడు దేశంలోనే అగ్రగామిగా ఉన్న వరంగల్ ఆర్ఈసిలో ఇంజనీరింగ్ పూర్తిచేసి, ఎంటెక్ చేస్తుండగా, ర్యాడికల్ విద్యార్థి సంఘంలో చేరి ఆ పార్టీ పట్ల ఆకర్షితులై అజ్ఞాతంలోకి వెళ్లి అంచెలంచెలుగా గ్రామస్థాయి నుండి కేంద్ర సెంట్రల్ బ్యూరో ఛీఫ్‌గా 43 ఏళ్లుగా వివిధ హోదాలలో నంబాల కేశవరావు పనిచేసినట్లు తెలుస్తుంది. గణపతి మావోయిస్టు పార్టీలో బాధ్యతల నుండి తప్పుకున్న అనంతరం నంబాల కేశవరావు పూర్తి బాధ్యతలు చేపట్టి మావోయిస్టు పార్టీని చత్తీస్‌ఘడ్, జార్ఖండ్, ఒరిస్సా, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ప్రాంతాలలో పార్టీని బలోపేతం చేసారు. మావోయిస్టు పార్టీ మూడు దశాబ్దాల పోరాటంలో ఆయన పలు హోదాలలో పనిచేసారు. భద్రత బలగాలు జరుపుతున్న ఆపరేషన్ కగార్‌లో 24గంటల్లో దండాకరణ్యంలో 54మంది నక్సలైట్లు అరెస్టు అయ్యారని, మరో 84మంది లొంగిపోయారని చత్తీసఘడ్ ప్రాంతం ప్రకటిస్తుంది. నంబాల కేశవరావు ఆపరేషన్ కగార్ ప్రారంభమైనప్పటి నుండి చత్తీస్‌ఘడ్ దండకారణ్యంలో మావోయిస్టు పార్టీ దళాలకు మొక్కవోని దీక్షతో వారికి అండగా ఉంటూ, ఎప్పటికప్పుడు వారికి ధైర్యం నూరిపోస్తూ, పోలీసు బలగాల నుండి ప్రాణాలు కాపాడుకుంటూ రెండు సంవత్సరాలుగా దండకారణ్యంలో వేలాది మంది పోలీస్ బలగాలు దండకారణ్యాన్ని జల్లెడ పట్టిన పోలీసుల కళ్లుకప్పి అనేక మార్లు తప్పించుకున్న మావోయిస్టులు కేశవరావు అలియాస్ బస్వరాజు సారధ్యంలో మందుపాతరలు అమర్చడం, ఐఈడిలు పేల్చడం, రాకెట్ లాంచర్ల ఉపయోగించడం, శత్రువులను పసిగట్టి ముందుకుసాగిపోవడంలో నంబాల కేశవరావు అత్యంత శక్తివంతమైన వ్యక్తి అని పోలీసు వర్గాలు పేర్కొంటున్నాయి. 1990 నుండి మిలటరీ ఛీఫ్‌గా ఆయన వ్యవహరిస్తున్నారు. 2010లో దంతెవాడ మందుపాతరలు పేల్చి 76మంది భద్రత సిబ్బంది మృతికి ఆయనే కారణమని పోలీస్ వర్గాలు పేర్కొంటున్నాయి. తిరుపతి అలుపెరి ప్రాంతంలో అనాటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడిని మట్టుపెట్టడానికి ప్రధాన వ్యూహకర్త అని, ఎన్ఐఏ ఇప్పటికే వెల్లడించింది. వ్యూహాత్మక 27దాడుల వెనుక కేశవరావు హస్తం ఉందని తెలిపారు. గెరిల్లా పోరాటాలు ఆంధ్రప్రదేశ్, ఒరిస్సా, తెలంగాణ సరిహద్దుల్లో గెరిల్లా పోరాటాలలో ఇచ్చిన శిక్షణ నిపుణుడని, ఎమ్మెల్యేలను ఆంధ్రప్రదేశ్‌లో హతమర్చిన సంఘటనలో కేశవరావు ఆదేశాలు ఉన్నాయని పోలీసు వర్గాలు పేర్కొంటున్నాయి. శ్రీకాకుళం రైతాంగం పోరాటంలో కేశవరావు అనాడే ప్రధాన పాత్ర పోషించాడు. ఎన్ఐఏ సంవత్సరాల తరబడి నంబాల కేశవరావుపై ప్రత్యేక దృష్టి సారించి, ఆయనపై నమోదైన 35కేసులలో నాటి నుండి నేటి వరకు నిరంతరం రహస్య విచారణ జరుగుతునే ఉంది. మావోయిస్టు పార్టీలో గత మూడు దశాబ్దాల కాలంలో ఎన్నో ఎన్‌కౌంటర్‌లు జరిగినప్పటికి, ఎంతో మంది ప్రముఖ నేతలు హతమైనప్పటికి బుధవారం జరిగిన ఎన్‌కౌంటర్‌లో నంబాల కేశవరావు మృతి చెందడం ఆ పార్టీకి చరిత్రలో కోలుకోలేని దెబ్బగా పోలీసు ఉన్నతాధికారులు వెల్లడిస్తున్నారు. కేంద్ర, రాష్ట్రాల పరిధిలో మావోయిస్టు సుప్రీమ్ కమాండర్‌గా విధులు నిర్వర్తిస్తున్న నంబాల కేశవరావు అనేక సంఘటనలకు కేంద్ర బిందువుగా పనిచేసాడని, పోలీస్ ఇంటలిజెన్స్ వర్గాలు పేర్కొంటున్నాయి. కేంద్రమావోయిస్టు సెంట్రల్ కమిటీలో వ్యూహా కర్తగా, మిలిట్రీ శిక్షణ నిపుణుడుగా పేరున్న నంబాల మృతి ఆ పార్టీ మను గడకు తీవ్ర విఘాదం కల్గించింది. ఇంత వరకు మృతి చెందిన మావోయిస్టు అగ్రనేతలలో 50లక్షల నుండి కోటి రూపాయల వరకు మాత్రమే రివార్డులు ఉండగా, నంబాల కేశవరావుపై కోటి 50 లక్షల రివార్డు ఉండడం ఇది అతిపెద్ద రివార్డు అని పోలీస్ ఉన్నతాధికారులు వెల్లడిస్తున్నారు. ఏదిఏమై నప్పటికి కేంద్ర కమిటీ నాయకుడు నంబాల కేశవరావు మృతి మావోయిస్టు పార్టీకి కోలుకోలేని దెబ్బ అని ప్రజాసంఘాలు వాపోతున్నాయి.

## కేశవరావు మృతి.. నిజం కాదు.. ఏపి పౌరహక్కుల సంఘం

చత్తీస్‌ఘడ్ నారాయణ్‌పూర్ ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు అగ్రనేత నంబాల కేశవరావు మృతి చెందిన వార్తలను ఏపి పౌరహక్కుల సంఘం తీవ్రంగా ఖండించింది. ఆయన క్షేమంగా ఉన్నారని ఆ ప్రచారం అవాస్తవమని సంఘం కార్యదర్శి చంద్రశేఖర్ మీడియాకు ప్రకటన విడుదల చేసారు. ఈ ప్రకటనను పోలీసు అధికార యంత్రాంగం కొట్టిపారేసింది.

## 2026 మార్చి 31లోపు నక్సలిజం హతం.. హోంమంత్రి అమిత్‌షా

దేశంలో అంతర్గత తీవ్రవాదం వల్ల ప్రజాభివృద్ధి కుంటుపడుతుందని, దాని వల్ల విధ్వంసం తప్ప ప్రజలకు ఒరిగిందేమిలేదని, దేశంలోని మావోయిస్టు పార్టీ నక్సలిజాన్ని వచ్చే యడాది మార్చి 31లోపు అంతం చేయాలని సంకల్పించినట్లు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా ఎక్స్‌లో ట్వీట్ చేసారు. చత్తీస్‌ఘడ్‌లో బుధవారం భద్రత దళాలు, మావోయిస్టులకు జరిగిన ఎదురుకాల్పుల్లో 27మంది మావోయిస్టులు మృతి చెందారని వీరిలో సిపిఐ మావోయిస్టు పార్టీ జనరల్ సెక్రటరి నంబాల కేశవరావు అలియాస్ బస్వరాజు హతమైనట్లు కేంద్ర హోంమంత్రి అమిత్‌షా స్వయంగా ప్రకటించారు. గత మూడు దశాబ్దాల కాలంలో ఇంత పెద్ద మావోయిస్టు నేతను హతమార్చడం ఇదే తొలిసారి అని, చత్తీస్‌ఘడ్, మహారాష్ట్ర, తెలంగాణలో 54 మంది నక్సల్స్ అరెస్టు అయ్యారని, 84మంది మావోయిస్టులు లొంగిపోయారని హోంమంత్రి అమిత్‌షా పేర్కొన్నారు.



# ఉగ్రవాద నిర్మూలనే మోదీ సర్కార్ లక్ష్యం

## కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్

## యాంటీ టెర్రరిజం డే ర్యాలీని ప్రారంభించిన బండి సంజయ్

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** ఉగ్రవాదాన్ని సమూలంగా నిర్మూలించడమే నరేంద్రమోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా పనిచేస్తోందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు. పెహల్గాం ఘటన తరువాత దేశ ప్రజల్లో చాలా మార్పు వచ్చిందన్నారు. ఉగ్రవాద నిర్మూలన కోసం జరిగే యుద్ధంలో అవసరమైతే సామాన్య ప్రజలు కూడా పాల్గొనేందుకు సిద్ధమయ్యారన్నారు. పాకిస్తాన్ భూభాగంలోకి వెళ్లి అక్కడి ప్రజల ప్రాణాలకు ఇబ్బంది లేకుండా ఉగ్రవాద శిబిరాలను ధ్వంసం చేయడంతో పాటు ఉగ్రవాదులను మట్టుబెట్టిన ఘనత భారత సైన్యానిదేన న్నారు. బుధవారం 'ఉగ్రవాద వ్యతిరేక దినం' సందర్భంగా కరీంనగర్ జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి కరీంనగర్ ర్యాలీ నిర్వహించారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ ఈ సందర్భంగా జెండా ఊపి ర్యాలీని ప్రారంభించడంతోపాటు విద్యార్థులతో ఉగ్రవాదానికి వ్యతిరేకంగా ప్రతిజ్ఞ... చేయించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మట్లాడుతూ ప్రపంచంలో టెర్రరిజాన్ని అణిచివేసే శక్తి సామర్థ్యాలు భారత్‌కు ఉన్నాయనే విషయాన్ని ప్రపంచమంతా గుర్తించిందన్నారు. పెహల్గాం ఘటన అనంతరం భారత సైన్యం టెర్రరిస్టుల స్థావరాలను గుర్తించి ధ్వంసం చేయడంతోపాటు ఉగ్రవాదులను మట్టుబెట్టిన మన సైన్యం ధైర్య సాహసాలను చూశామని తెలిపారు.పాకిస్తాన్ టెర్రరిస్టులకు అడ్డాగా మారిందన్నారు.టెర్రరిస్టులను ప్రోత్సహిస్తూ ఆ దేశం ఆర్థిక సాయం చేస్తోందన్నారు.నరేంద్రమోదీ ప్రభుత్వం ఈ విషయాన్ని గుర్తించి ఆ దేశంలోని ఉగ్రవాద శిబిరాలను ధ్వంసం చేయడం జరిగిందన్నారు.ముంబయి పేలుళ్లు, లుంబినీ పార్క్, గోకుల్ ఛాట్ పేలుళ్లు, మక్కా మసీదు పేలుళ్ల తరువాత దేశ ప్రజల్లో మార్పులు వచ్చాయ న్నారు. అవసరమైతే దేశం పక్షాన టెర్రరిజంపై యుద్ధం చేసేందుకు సిద్ధంగా ఉండటం సంతోషకరమని తెలిపారు.మోదీ నాయకత్వం లో అమిత్ షా సారధ్యంలో టెర్రరిజం ఏ రూపంలో అంతం చేసేందుకు చర్యలు తీసు కుంటోందన్నారు. సామాన్య ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు, రాష్ట్ర ప్రభుత్వాలు దేశ సైన్యానికి మద్దతుగా నిలవడం దేశ భక్తికి నిదర్శనమని వివరించారు. యాంటీ టెర్రరిజం డే సందర్భంగా జిల్లా క్రికెట్ సంఘం వాళ్లు ముందుకొచ్చి ర్యాలీ నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు.

## విత్తనాలు, ఎరువుల నియంత్రణ చట్టంపై అవగాహన

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.** ఈ నెల 23న సమీకృత జిల్లా అధికారుల కార్యాలయంలో కలెక్టర్ కోయ శ్రీ హర్ష అధ్యక్షతన పోలీసు, వ్యవసాయ శాఖల సంయుక్త ఆధ్వర్యంలో విత్తనాలు, ఎరువుల నియంత్రణ చట్టంపై అవగాహన కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా వ్యవసాయాధికారి డి.ఆదిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. రాబోయే వానాకాలంలో వ్యవసాయ శాఖ చేపట్టే కార్యక్రమాలు, విత్తన, ఎరువుల నిల్వలు, విత్తన అమ్మకాలపై పోలీసు శాఖ అధికారులు, సహాయ వ్యవసాయ సంచాలకులు, మండల వ్యవసాయ అధికారులకు, అధికృత పురుగుల మందుల ఎరువులు, విత్తనాలు డీలర్లతో సమావేశం ఉంటుందని తెలిపారు. జిల్లాలోని పోలీసు అధికారులు, మండల వ్యవసాయాధికారులు, డీలర్లు పాల్గొనాలని కోరారు.

# రాజీవ్ గాంధీ సేవలు దేశానికి ఎనలేని సేవలు

**పెద్దపల్లి, ప్రభాతవార్త. :** అతి చిన్న వయస్సులోనే ప్రధాని అయ్యి దేశానికి రాజీవ్ గాంధీ ఎనలేని సేవలందించారని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు భూషణవేణి సురేష్ గౌడ్ అన్నారు. మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతిని పెద్దపల్లిలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ చిత్ర పటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాల వయ స్సు గల యువతీ, యువకులకు ఓటు హక్కు కల్పించిన ఘనత రాజీవ్ గాంధీదేనని అన్నారు. యువతకు ఉపాధి అవకాశం కల్పించే దిశగా దేశంలో ఐటీ రంగాన్ని ప్రవేశపెట్టిన ఘనత రాజీవ్ గాంధీకే దక్కిందని అన్నారు. భారత దేశంలో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఇప్పుడు ఎంతో ముందుకు పోయిందంటే ఆనాడు రాజీవ్ గాంధీ వేసిన పునాదే కారణమని అన్నారు. రాజీవ్ గాంధీ ఆశయ సాధనకు ప్రతి ఒక్క కాంగ్రెస్ నాయకుడు, కార్యకర్త పని చేయాలని పిలుపునిచ్చారు.



# గ్రామీణాభివృద్ధిలో ఉపాది హామీ పథకాన్ని పూర్తి స్థాయిలో వినియోగించాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**
**గ్రామీణాభివృద్ధి శాఖపై**
**సంబంధిత అధికారులతో రివ్యూ**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

గ్రామీణ అభివృద్ధిలో ఉపాధి హామీ పథకాన్ని పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో గ్రామీణాభివృద్ధి శాఖపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, గ్రామీణ ఉపాధి హామీ పథకం జిల్లాలో సమర్థవంతంగా వినియోగించుకోవాలని కలెక్టర్ తెలిపారు. గ్రామాలలో ఉపాధి హామీ కూలీలకు పని కల్పించాలని, అవసరమైన వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఉపాధి హామీ పథకం క్రింద కూలీల సంఖ్య పెంచెందుకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో చిన్న నీటిపారుదలు, లిఫ్ట్ ఇరిగేషన్, చెరువులు, ఎస్సా రెస్ప్ క్రింద ఉన్న వివిధ కాల్వల్లో మరమ్మత్తు పనులు గుర్తించి చేపట్టాలని, కాలువలలో నీటి ప్రవాహానికి ఎటువంటి ఆటంకాలు లేకుండా పూర్తిస్థాయిలో సిల్ట్, చెత్త , పిచ్చి మొక్కలు తొలగింపు వంటి పనులు ఉపాధి హామీ క్రింద చేపట్టాలని కలెక్టర్ సూచించారు. యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకం క్రింద లబ్ధిదారులకు జూన్ రెండు నాటికి స్వయం ఉపాధి యూనిట్ మంజూరు పత్రం పంపిణీ చేసే విధంగా అవసరమైన చర్యలు



చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. పారదర్శకంగా అర్హుల జాబితా ఎంపిక చేయాలని, జిల్లా ఇంచార్జి మంత్రి ఆమోదంతో తుది జాబితా తయారు చేయాలని అన్నారు. స్వయం ఉపాధి యూనిట్ గ్రౌండిరగ్ కు పకడ్బందీ కార్యాచరణ సిద్ధం చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం.కాళిందిని, జడ్పీ సీఈఓ నరేందర్, ఎంపిడిఓ లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

---

# సింగరేణి అభివృద్ధికి యువ ఉద్యోగులు కృషి చేయాలి

**సింగరేణి ఆర్జీ 2 జిఎం బి.వెంకటయ్య**
**18 మందికి కారుణ్య నియామక ఉత్తర్వులు**

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:

క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తూ సింగరేణి అభివృద్ధికి యువ ఉద్యోగులు కృషి చేయాలని ఆర్జీ 2 జిఎం బి.వెంకటయ్య సూచించారు. సింగరేణి ఆర్జీ 2 ఏరియాలో 18 మంది మాజీ ఉద్యోగుల వారసులకు ఆర్జీ 2 జిఎం బి.వెంకటయ్య యాజమాన్యం ద్వారా జారీ అయిన కారుణ్య నియామక ఉత్తర్వులను బుధవారం జిఎం కార్యాలయంలో అందజేశారు. వీరికి ఆర్జీ 2 ఏరియాలోనే పోస్టింగ్‌లు ఇవ్వడం జరిగిందని తెలిపారు. గైర్హాజరు లేకుండా భూగర్భ గనులలో అన్ని రకాల వృత్తులను నేర్చుకొని సీనియర్ ఉద్యోగుల సూచనలు, అధికారుల ఆదేశాలను పాటిస్తూ రక్షణతో పని చేయాలని, వారసత్వంగా తల్లిదండ్రులు అందించిన ఈ ఉద్యోగాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి బ్రాంచ్ సెక్రెటరీ జిగురు రవీందర్, అఫిషియేటింగ్ ఎస్ఓటు



జిఎం, ఏరియా రక్షణ అధికారి ఎస్.సంతోష్ కుమార్, డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి ఎస్.అనిల్ కుమార్, డిజిఎం ఐఇ మురళీకృష్ణ, డివైపిఎం వంశీధర్, నాయకులు అన్నారావ్ తదితరులున్నారు.

---

# ప్రమాదవశాత్తు.. ఫీజికల్ డైరెక్టర్ కళాధర్‌రాజు మృతి

**వ్యాయామ ఉపాధ్యాయుల సంతాపం**

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ),
ప్రభాతవార్త:



ప్రభుత్వ వ్యాయామ ఉపాధ్యాయ విద్యలో (పీఈటి) కరీంనగర్ జిల్లాకే తలమానికంగా 35సంవత్సరాల పాటు విద్యార్థులకు విద్యతో పాటు చక్కటి క్రమశిక్షణ, అంతకుమించిన ఆరోగ్యం విద్యార్థిలోకానికి అవసరమని కరీంనగర్ జిల్లాలో వ్యాయామ విద్యను దశదిశలా చాటి చెప్పిన ఉత్తమ రాష్ట్ర అత్లెటిక్ ఎర్రంరాజు కళాధర్ రాజు (70) బుధవారం హైద్రాబాద్‌లోని తన కుమారుని నివాసంలో ప్రమాదవశాత్తు అరోవఅంతస్తుల మెడపై నుండి కిందపడి ప్రాణాలు ఒదిలిన సంఘటన కరీంనగర్ జిల్లా హుజురాబాద్ మండలం స్వగ్రామం చెల్పూర్ గ్రామంతో పాటు జమ్మికుంట, కుడిమ్యాల, కరీంనగర్, బెజ్జంకి ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలో వ్యాయామ విద్య ఉపాధ్యాయుల్లో తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. జమ్మికుంట ప్రభుత్వ బాలుర పాఠశాల, ఆబాది జమ్మికుంట హైస్కూల్, కొడిమ్యాల, బెజ్జంకి, కరీంనగర్ మహిళా డిగ్రీ ఫిజికల్ డైరెక్టర్‌గా ఎన్నో సేవలందించిన కళాధర్‌రాజు రాష్ట్ర స్థాయిలో పలుమార్లు ఉత్తమ వ్యాయామ ఉపాధ్యాయునిగా అవార్డులు అందుకున్నారు. అంతకుమించి గ్రామీణ ప్రాంతాలలో ఉన్న విద్యార్థులను వారిలో ఉన్న ఆటల ప్రతిభను వెలికితీ యడానికి మండల స్థాయి, జోనల్ స్థాయి, జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయి, జాతీయ స్థాయి ఆటల పోటీలకు వందలాది మందికి శిక్షణ ఇచ్చి, పోటీలకు పంపిన కళాధర్ రాజు, శిష్యులు ఈరోజు రాష్ట్ర పోలీస్ శాఖలో వివిధ హోదాలలో పనిచేస్తున్నారు. ప్రతి సంవత్సరం ఎక్కడ ఉన్న విద్యార్థులలో శారీరక దారుఢ్యం పెంచేందుకు క్రీడల పోటీల నిర్వాహణకు కళాధర్‌రాజు ముందుండి సేవలు అందించేవారు. కళాధర్ రాజ మృతి పట్ల హుజురాబాద్ శాసనసభ్యుడు పాడి కౌశిక్‌రెడ్డి, హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఒడితల ప్రణవ్, హుజురాబాద్ మండల మాజీ ఎంపిపి ఇరుముల్ల రాణి సురేందర్, చెల్పూర్ మాజీ సర్పంచులు పొలంపెల్లి శ్రీనివాస్‌రెడ్డి, నేరేళ్ల మహేందర్‌గౌడ్, వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం నేతలు కొండపాక శంకర్‌గౌడ్, మద్దూరి రాజనర్సు, కొని రాజిరెడ్డి, పంజాల కొమురెల్లి, చిన్నక్క సుధాకర్ రెడ్డి, డి రామనాథం, టి మోహన్‌రావు, సారయ్య, హుజురాబాద్ హాకీ క్లబ్ అధ్యక్షులు తోట రాజేంద్రప్రసాద్‌లతో పాటు జిల్లాలోని పలు వ్యాయామ ఉపాధ్యాయ సంఘం నేతలు, కళాధర్‌రాజు మృతి పట్ల తీవ్ర ప్రగాఢ సంతాపం తెలిపారు. కళాధర్‌రాజు అంత్యక్రియలు గురువారం ఆయన స్వగ్రామం హుజురాబాద్ మండలం చెల్పూర్ గ్రామంలో జరుగుతాయని కుటుంబ సభ్యులు తెలిపారు.

---

# 13 మంది పేకాటరాయుళ్ల అరెస్టు

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:

కొత్తపల్లి మండలం రేకుర్తిలోని ఒక ఇంటిలో గేమింగ్ ఆడుతున్నారని సమాచారం మేరకు సి ఐ నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో దాడులు నిర్వహించారు. ఈ దాడులలో 13 మంది వ్యక్తులు డబ్బులను పెట్టి మూడు పత్తాలు ఆడుచుండగా పట్టుకుని వారి వద్ద నుండి 3,65,760/ రూపాయల నగదు, 14 సెల్ ఫోన్ లను స్వాధీన పరచుకొన్నారు. పట్టుబడిన వారిలో ముత్యాల తిరుపతి, సల్లూరి నర్సయ్య, గోనె సాగర్ రావు, తాళ్లపల్లి తిరుపతి, కేతిరెడ్డి జగన్మోహన్ రెడ్డి, రెక్కుల శ్రీనివాస్, నందలి అన్వేష్ , కిషోర్ కుమార్, వావిలాల వేణుగోపాల ప్రసాద్, కొండపాక శ్రీధర్, కొండ దేవయ్య, ముసక ఉపేందర్, బొట్టు రవీందర్ లు ఉన్నారు. పట్టుబడిన వారందరిపై కేసు నమోదు చేసి నోటీసు జారీ చేశామని తదుపరి చర్యల నిమిత్తం కోర్టులో



హాజరు పరిచనున్నట్లు ఇన్స్పెక్టర్ నిరంజన్ రెడ్డి తెలిపారు.

---

# నేరాలు-దారుణాలు

## రాజారంలో కరెంట్ షాక్‌తో వివాహిత మృతి

మల్యాల, ప్రభాతవార్త:



మల్యాల మండలం రాజారం గ్రామంలో బుధవారం సాయంత్రం శీలం మానస (28)అనే మహిళ కరెంట్ షాక్‌తో మృతి చెందినట్లు గ్రామస్తుల ద్వారా తెలిసింది, తమ బట్టలు ఉతికి ఆరేయడానికి వెళ్లిన క్రమంలో ఇంటి ఆవరణ కేబుల్ డిష్ వైర్ తగలడంతో సడన్ గా కుప్పకూలి ప్రాణాలు పోయినట్లు తెలిసింది, కేబుల్ వైర్ కు కరెంటు షాక్ రావడం వల్లనే ఈ ప్రమాదం సంభవించినట్లు అనుమానిస్తున్నారు. మృతు రాలు మానసకు ఇద్దరు పిల్లలు ఉండగా భర్త సంతోష్ మంగళవారం రోజే జీవనోపాధికై గల్ఫ్ దేశం వెళ్లడంతో ఈ సంఘటన గ్రామంలో విషాదం నెలకొల్పింది

## పోలాండ్ నుంచి మల్యాలకు చేరిన మృతదేహం

**బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ**

మల్యాల, ప్రభాత వార్త:

మల్యాల మండల కేంద్రంలో చెందిన పోన్నం మనోజ్ గౌడ్ అనే యువకుడు జీవనోపాధి కోసం పోల్నా డు దేశం వెళ్ళగా అక్కడ జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా, మృతదేహాన్ని స్వగ్రామానికి రప్పించేందుకు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చొరవ తీసుకున్నారు, ఈ మేరకు బుధవారం మనోజ్ మృతదేహం మల్యాలకు చేరగా, మనోజ్ పార్థీవ దేహానికి ఎమ్మెల్యే పూల మాలలు వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు ప్రభుత్వం తరఫున



అండగా ఉంటామని భరోసా ఇచ్చారు, కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ముత్యం శంకర్ గౌడ్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శనిగరపు తిరుపతి, నాయకులు సంత ప్రకాష్ రెడ్డి ,బట్టు విజయ్, మిలిటరీ శ్రీనివాస్ ,కంచర్ల లక్ష్మాచారి ,నేరెళ్ల సతీష్ రెడ్డి, కిషన్ రెడ్డి, అరుణ్ పాల్గొన్నారు.

## రాజన్న గుడి చెరువులు రెండు మృతదేహాలు లభ్యం

వేములవాడ, ప్రభాతవార్త:

వేములవాడ పట్టణంలోని రాజన్న గుడి చెరువులో రెండు గుర్తు తెలియని మృతదేహాలు బుధవారం లభ్యం అయ్యాయి. విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడికి చేరుకొని మృతదేహాలను గజ ఈతగాళ్ల సహాయంతో వెలికి తీశారు. మృతుల్లో ఒకరు 55-60 ఏళ్ల మధ్యలో ఉంటారని, మరొకరు 35-40 ఏళ్ల వయస్సు ఉంటుందని, ప్రమాదవశాత్తు పడి మరణించినట్లుగా అనుమానిస్తున్నట్లు ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని వేములవాడ పోలీసులు తెలిపారు.

## టిప్పర్..... స్కూటి ఢీ

**- ఒకరు మృతి**

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:



హుజురాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందారు. డివియల్ కంపెనీకి చెందిన టిప్పర్ స్కూటీని ఢీకొన్న సంఘటనలో స్కూటీపై ప్రయాణం చేస్తున్న వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. కాగా మృతుడు కరీంనగర్ పట్టణానికి చెందిన శ్రావణ్ కుమార్ అని, ప్రైవేట్ బ్యాంకులో ఉద్యోగం చేస్తున్నాడని తెలిసింది. కాగా పోలీసులు టిప్పర్ డ్రైవర్ ను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# ప్రభుత్వ కళాశాలలో నాణ్యమైన విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యం

**-నెరవేరిన ఉమ్మడి మేడిపల్లి మండల ప్రజల చిరకాల కోరిక**

**-ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**-విద్యాలయాల్లో మెరుగైన వసతులు కల్పించడం లక్ష్యం**

**-మేడిపల్లి,భీమారం మండల అభివృద్ధి కి కృషి**

మేడిపల్లి, ప్రభాతవార్త :



ప్రభుత్వ కళాశాలలో నాణ్యమైన విద్య అందించడమే లక్ష ్యంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళ్తుందని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. గత కొన్ని సంత్సరాల ఉమ్మడి మేడిపల్లి మండల ప్రజల చిరకాల కోరిక మండల కేంద్రంలో జూనియర్ కళాశాల ఏర్పాటు అయిన నేపథ్యంలో బుధవారం మేడిపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ పాల్గొన్నారు. మేడిపల్లి మండల కేంద్రంలో గ్రంథాలయ భవనాన్ని, జూనియర్ కళాశాల భవనాన్ని జిల్లా కలెక్టర్ తో కలసి విప్ పరిశీలించారు.. కట్లకుంట గ్రామంలో బీరప్ప కళ్యాణ మహోత్సవంలో పాల్గొని స్వామి వారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ఉమ్మడి మేడిపల్లి మండల ప్రజల చిరకాల కోరిక మండల కేంద్రంలో జూనియర్ కళాశాల మంజూరు అవడం, నేడు కళాశాల ప్రారంభ సమావేశం ఏర్పాటు చేసుకోవడం చాలా సంతోష కారమన్నారు. ప్రజా ప్రభుత్వంలో ప్రైవేట్ కళాశాలకు ధీటుగా ప్రభుత్వ కళాశాల బలోపేతం చేసుకుంటూ ముందుకు వెళ్తున్నా మన్నారు. గతంలో కోనరావుపేట, చందుర్తి, రుద్రంగి మండల కేంద్రాల్లో ప్రభుత్వ జూనియర్ కళాశాలను మంజూరి చేయడం జరిగిందని తెలిపారు.. గత పాలకులు మేడిపల్లి మండల కేంద్రంలో జూనియర్ కళాశాల ఏర్పాటు చేస్తారని ప్రజలు ఎంతో ఎదురు చూస్తే చివరికి వారికి నిరాశ మిగిలిందని మళ్ళీ ప్రజా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవతో మంజూరి చేసుకొని వారి చేతుల మీదుగా కళాశాల శంకుస్థాపన చేసుకొని ప్రారంభం చేసుకోవడం ఆనందంగా ఉందన్నారు..ఈ సంవత్సరం నుండే కళాశాల తరగతులు ప్రారంభం కానున్నాయని పేర్కొన్నారు.. మండల పరిధిలోని విద్యార్థిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.. నాయకుడు అనేవాడు పథకాలను పంపిణీ చేయడం కాదని ప్రజలు కోరుకునేది తేవాలన్నారు..150 కోట్లతో వేములవాడ రాజన్న అలయాన్ని అభివృద్ధి చేస్తున్నామని, కలికోట సూరమ్మ చెరువు రిజర్వాయర్, చందుర్తి మోత్కురావుపేట రోడ్డు అనుమతులు తీసుకు రావడం జరిగిందన్నారు. గత పది సంవత్స రాలుగా కనీసం అనుమతులు కూడా తేలేకపో యారని, గెలిచిన సంవత్సరం కాలంలోనే అనుమతులు తీసుకువచ్చామని త్వరలో పనులు ప్రారంభమవుతాయని తెలిపారు.. తద్వారా ప్రయాణికులకు , రాజన్న భక్తులకు దూర భారం



తగ్గుతుందని తెలిపారు..ప్రజా ప్రభుత్వంలో అన్ని వర్గాలకు సమన్యాయం చేస్తూ ముందుకు పోతున్నమన్నారు.. గ్రంథాలయ భవనాన్ని ప్రజా ఉపయోగం లోకి తీసుకువచ్చే విధంగా కృషి చేస్తానన్నారు.. కాచారం గ్రామంలో మహిళా సంఘ భవనా నిర్మాణానికి 8 లక్షలు మంజూరు చేశారు..

## రాజీవ్ గాంధీ సేవలు మరువలేనివి

మేడిపల్లి మండల కేంద్రంలో రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.. వారి సేవలను కొనియాడారు..

## విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలి

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని ప్రభుత్వ విప్ సూచించారు. పిఎన్ఆర్ గార్డెన్స్ లో మన ఊరు ఫండేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన పదవ తరగతి ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థుల సన్మాన కార్యక్రమంలో విప్ పాల్గొని విద్యార్థులను, వారి తల్లితండ్రులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో దజీవాకర్ రెడ్డి, మేడిపల్లి భీమారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, మార్కెట్ కమిటీ చైర్మన్, డైరెక్టర్లు, పలువురు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్ల వార్త

## క్యూఆర్ కోడ్,సిటీజన్ ఫీడ్ బ్యాక్ ఆధారంగా మేడిపల్లి పోలీస్ స్టేషన్ కు రెండవ స్థానం, ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్‌కు ఆరవ స్థానం

-మొదటి పది స్థానాలో జిల్లాకు రెండు స్థానాలు

-రాష్ట్ర డిజిపి జితేందర్ ఐపీఎస్ చేతులమీదుగా ప్రశంసా పత్రాలను అందుకున్న పోలీసు అధికారులు

-అభినందించిన జిల్లా ఎస్పి అశోక్ కుమార్

మేడిపల్లి/ఇబ్రహీంపట్నం,ప్రభాతవార్త :



ప్రజలకు, బాధితులకు మెరుగైన సేవలను అందించేం దుకు పోలీస్ శాఖ గురించి, స్టేషన్లలోని సిబ్బంది గురించి ప్రజలేమను కుంటున్నారు? పోలీస్ స్టేషన్లలో ప్రజలకు సరైన ఆదరణ, సేవలు లభిస్తున్నాయా, ఫిర్యాదు దారులతో సిబ్బంది ఏ విధంగా ప్రవర్తిస్తున్నారు? అనే విషయాలు తెలుసుకోవడం కోసం ఓ క్యూఆర్ కోడ్‌ను రూపొం దించారు. క్యూఆర్ కోడ్ సి ఎఫ్ సి ద్వారా పోలీసు సేవలపై ప్రజల నుండి వచ్చిన మొత్తం అభిప్రాయాల ఆధారంగా రాష్ట్ర స్థాయిలో 10 పోలీస్ స్టేషన్ లు ఎంపిక కాగా జగిత్యాల జిల్లా న్నుడి ఉత్తమ ప్రతిభ కనబరిచిన మేడిపల్లి ఎస్.ఐ శ్యామ్ రాజ్(రాష్ట్ర స్థాయిలో రెండవ స్థానం), ఇబ్రహీంపట్నం ఎస్సై అనిల్ (రాష్ట్ర స్థాయిలో ఆరవ స్థానం ) వచ్చి ఉత్తమ పోలీస్ స్టేషన్లుగా లుగా ఎంపిక కావడం జరిగింది. బుధవారం హైదరాబాదులోని డీజీపీ కార్యాలయం నందు పోలీస్ అధికారులకు ప్రశంసా పత్రాలను అందుకున్నారు. జిల్లా పోలీసు శాఖకు చెందిన ఇద్దరు పోలీసు అధికారులు తమ కృషి, నిష్ట, సమర్థతతో రాష్ట్రస్థాయిలో గుర్తింపు తెచ్చి ప్రశంసా పత్రాలు అందుకున్న అధికారులను జిల్లా ఎస్పి అశోక్ కుమార్ ఐపిఎస్ ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షి స్తున్నాను అని అన్నారు.

# భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతి

కథలాపూర్ ప్రభాతవార్త:



డిజిటల్ ఇండియా, కంప్యూటర్ విప్లవ పితామహుడు, ఆధునిక భారతదేశనికి మూలం, భారతరత్న, గౌరవ మాజీ ప్రధాని, స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని,బుధవారం కథలాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో, వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కాయితి నాగరాజ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండి అజీమ్, మార్కెట్ కమిటీ చైర్మన్ పుంద్ర నారాయణరెడ్డి, వెలిచాల సత్యనారాయణ,ఎస్సీ సెల్ పంబాల శంకర్, యూత్ అధ్యక్షుడు రాధాకృష్ణ, లింగారావు, చిన్నారెడ్డి, తిరుపతి, ఎండిమొయినోద్దీన్ నక్క శ్రవణ్ మండలంలో పలు హోదాలు కలిగిన నాయకులు, కార్యకర్తలు, పాల్గొని రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు.

# గంజాయి కేసులో నిందితుడు అరెస్టు

కమలాపూర్, ప్రభాత వార్త:

కేసు సంఖ్య 08/2017లో నమోదైన గంజాయి కేసులో నిందితుడు షేక్ సంశుద్దిన్ ను పోలీసులు అరెస్టు చేశారు. అతనిపై నాన్‌బెయిలబుల్ వారెంట్ జారీ అయింది. బుధవారం అతడిని హన్మకొండ సెషన్స్ జడ్జి ముందు హాజరుపరచగా జడ్జి అతడిని రిమాండు పంపించారు. ఈ వివరాలను సిఐ హరికృష్ణ వెల్లడించారు. షేక్ సంశుద్దిన్ తండ్రి బాసు బాపూజీ నగర్, కాజీపేటలో నివసిస్తున్నారు. పోలీసులు చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నారని, న్యాయస్థానం నిందితుడికి రిమాండ్ విధించిందని సిఐ హరికృష్ణ తెలిపారు.

# వ్యవసాయాన్ని పండుగ చేసిన నేత కేసీఆర్

**కాంగ్రెస్ ప్రభుత్వం పై రాష్ట మార్క్ ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపు రెడ్డి ఫైర్**

కథలాపూర్ ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర రైతులు వ్యవసాయం నమ్ముకొని జీవిస్తున్నారు, మనుషుల కష్టాలను తెలుసుకున్న నాయకుడు కేసిఆర్ కాబట్టే వ్యవసాయాన్ని పండుగ చేసి రైతుకు కుడి భుజంగా నిలిచాడు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన ఆ మహానేతను లక్ష ్యంగా చేసుకొని ,విచారణ పేరుతో ప్రస్తుత సర్కారు ఇబ్బంది పెట్టాలని చూస్తే తెలంగాణ మరోసారి మర్లబడడం ఖాయమని ,రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపు రెడ్డి బుధవారం ఓ ప్రకటనలో హెచ్చరించారు.కాళేశ్వరం కమిషన్ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం కేసీఆర్ పై కుట్రలకు తెరలేపిందని,సర్కారు చేతకాని తనాన్ని, పాలనా వైఫల్యాన్ని కప్పిపుచ్చుకునేందుకు ఇలాంటి చర్యలకు పాల్పడడం సిగ్గుచేటన్నారు. పదేళ్లలో కేసీఆర్ తెలంగాణను అన్ని రంగాల్లో ముందుంచారని, రాష్ట్ర కీర్తిని విశ్వవ్యాప్తం చేశా రన్నారు. ముఖ్యంగా కాళేశ్వరం ప్రాజెక్టుతో తెలంగాణను కేసీఆర్ సస్యశ్యామలం చేశారని, రైతుల సాగునీటి గోస తీర్చేందుకు భగీరథుడిలా కంకణం కట్టుకున్నారన్నారు. తద్వారా తెలంగాణను ధాన్యాగారంగా మారిందని, దీనిని దేశంతోపాటు మిగతా దేశాలు మెచ్చుకున్నాయ న్నారు. కేసీఆర్ గుర్తులు చెరపాలనుకుంటే ఇంకా ఎదుగుతారనే విషయాన్ని మరువొద్దన్నారు. ఏడాదిన్నర కాంగ్రెస్ పాలనలో ప్రజలు కేసీఆర్ పాలననే గుర్తు చేసుకుంటున్నారని, రాష్ట్రానికి ఎవరు వచ్చినా ఇక్కడి కట్ట డాలను, జరిగిన అభివృద్ధికి, ఇందుకు కారణమైన కేసీఆర్ ను అందరూ గుర్తు చేసుకుంటున్నారన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను కప్పి పుచ్చేం దుకు, కేసీఆర్ కు ఉన్న ఇమేజ్ ను ఓర్వలేకనే సీఎం రేవంత్ రెడ్డి విచారణ పేరుతో ఆయనకు నోటీసులు ఇస్తున్నారన్నారు. ఇంత చేసినందుకా కేసీఆర్ కు నోటీసులు అని, ముమ్మాటికీ కాంగ్రెస్ కక్ష సాధింపు నోటీసులుగానే పరిగణిస్తామన్నారు. ప్రజలు అన్నివేళలూ కేసీఆర్ తోనే ఉన్నారు. ఆయనను అడ్డుకోవాలన్న ప్రతి ప్రయత్నం చివరికి ప్రజలే తిప్పికొడతారని లోక బాపురెడ్డి ఈ సందర్భంగా హెచ్చరించారు.

# ఐటీ రంగానికి పునాది వేసిన గొప్ప నేత రాజీవ్ గాంధీ

కోరుట్ల, ప్రభాతవార్త:



భారతదేశం ఐటీ రంగంలో విప్లవాత్మక విజయం సాధించడానికి పునాది వేసింది మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు. కోరుట్ల పట్టణంలో గల జువ్వాడి కృష్ణారావు స్వగృహం జువ్వాడి భవన్ లో బుధవారం స్వర్గీయ రాజీవ్ గాంధీ 34వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ ఎంతో ముందు చూపుతో దార్శనికతతో ఐటీ రంగంను భారతదేశానికి పరిచయం చేసిన గొప్ప మహానియులు స్వర్గీయ రాజీవ్ గాంధీ అని ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ, నాయకులు ఎంబేరి నాగభూషణం, ఏలేటి మహిపాల్ రెడ్డి, పసుల కృష్ణ ప్రసాద్, ఏఆర్ అక్బర్, ఆడెపు మధు, కట్కమ్ చంద్రశేఖర్, గంగాధర్, చిట్యాల లక్ష్మీ ్మనారాయణ, శ్రీరాముల అమరేందర్, మర్రిపెల్లి జనార్దన్, రమేష్, కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులను ఇంటర్వ్యూ ద్వారా ఎంపిక

**జగిత్యాల రూరల్, ప్రభాతవార్త:**

జగిత్యాల మండల రూరల్ పరిధిలో గల గ్రామాలలో రాజీవ్ యువ వికాసం పథకం 202425 సం.నకు గాను కేటాయించబడిన బ్యాంకు అనుసంధాన స్వయం ఉపాధి పథకాలకు వ్యక్తిగత రుణాల కోసం ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు ఈనెల 22.05.2025 నుండి 29.05.2025 వరకు ఉదయం 10 గంటల నుండి కార్పోరేషన్ వారిగా జగిత్యాల రూరల్ మండల ప్రజా పరిషత్ కార్యాలయములో మండల స్థాయి కమిటీ ఆధ్వర్యంలో ఇంటర్వ్యూ నిర్వహించి లబ్ధిదారుల ఎంపిక చేయనున్నారు ఎస్టి కార్పోరేషన్ ఈ బీసీ వారికి 22.05.2025 ఉదయం మైనార్టీలకు మధ్యాహ్నం ఇంటర్వ్యూ నిర్వహించనున్నారు అనంతారం అంతర్గాం బాలపల్లి చెల్ గల్ చర్లపల్లి ధర్మారం గొల్లపల్లి గుల్లపేట్ గుట్రాజ్ పల్లి హబ్సీ పూర్ హన్మాజీపేట హైదర్ పల్లి జాబితాపూర్ కల్లెడ గ్రామాలకు చెందిన ఎస్సీ కార్పొరేషన్ దరఖాస్తుదారులకు 23.05.2025 రోజు నకండ్లపల్లె కన్నాపూర్ లక్ష్మీపూర్ మొరపల్లి నర్సింగాపూర్ ఒడ్డెర కాలనీ పొలాస పోరండ్ల సంగంపల్లి సోమన్ పల్లి తక్కళ్ళపల్లి తాటిపల్లి తిమ్మాపూర్ వంజరిపల్లి వెల్దుర్తి ఎస్సీ



కార్పొరేషన్ దరఖాస్తుదారులకు 24.05.2025 రోజు నఅనంతారం అంతర్గాం బాలపల్లి చెల్ గల్ చర్లపల్లి ధర్మారం గొల్లపల్లి గ్రామాలకు చెందిన బిసి కార్పొరేషన్ దరఖాస్తుదారులకు 26.05.2025 రోజున గుల్లపేట్ గుట్రాజ్ పల్లి హబ్సీ పూర్ హన్మాజీపేట హైదర్ పల్లి జాబితాపూర్, కల్లెడ గ్రామాలకు చెందిన బీసీ కార్పొరేషన్ దరఖాస్తుదారులకు 27.05.2025 రోజు నకండ్లపల్లె, కన్నాపూర్ లక్ష్మీపూర్ మొరపల్లి నర్సింగాపూర్ ఒడ్డెర కాలనీ పొలాస గ్రామాలకు చెందిన బిసి కార్పొరేషన్ దరఖాస్తుదారులకు 28.05.2025 రోజున పోరండ్ల సంగంపల్లి సోమన్ పల్లి తక్కళ్ళపల్లి తాటిపల్లి తిమ్మాపూర్ వంజరిపల్లి వెల్దుర్తి గ్రామాలకు చెందిన బీసీ కార్పొరేషన్ దరఖాస్తుదారులకు 29.05.2025 రోజున ఇంటర్వ్యూలు నిర్వహించనున్నారు ఇంటర్వ్యూకు వచ్చే లబ్ధిదారులు ఆన్లైన్ దరఖాస్తు ఫామ్ ఆధార్ కార్డ్ రేషన్ కార్డు కుల ధ్రువీకరణ పత్రం ఆదాయ ధ్రువీకరణ పత్రం బ్యాంక్ ఖాతా రెండు ఫోటోలు పాన్ కార్డు వంటి ధ్రువీకరణ పత్రాలతో మండలం ప్రజా పరిషత్ జగిత్యాల రూరల్ కార్యాలయం నందు హాజరు కాగలరని ఎంపీడీవో నీర్ల రమాదేవి తెలిపారు

## ముగింపు దశకు చేరుకున్న ధాన్యం కొనుగోళ్లు

**జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:**



ఐకేపీ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు సంబందించి కొనుగోళ్ల ప్రక్రియ ముగింపు దశకు వచ్చాయని జిల్లా గ్రామీణభివృద్ధి శాఖ అధికారి రఘువరణ్ అన్నారు బుధవారం రోజున జగిత్యాల రూరల్ మండలం పోరండ్ల ఐకేపీ కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది కేంద్రంలో కొనుగోలు ప్రక్రియ రవాణా టాబ్ డేటా తదితర అంశాలను సిబ్బంది ని అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ జిల్లా లో ఐకేపీ 137 కొనుగోలు కేంద్రాలకు గాను 65 కేంద్రాలను ముగించడం జరిగిందని మిగతా కేంద్రాలను త్వరిత గతిన ముగించడం జరుగుతుందని ఇప్పటివరకు 11,51,922.00 క్వింటాళ్ల ధాన్యం సేకరించడం జరిగిందని వాతావరణం పరిస్థితుల దృష్ట్యా నిర్వాహకులు రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు అంతకుముందు గుల్లపేట ఐకేపీ కొనుగోలు కేంద్రాన్ని జిల్లా మార్కెటింగ్ డిపియం మల్లేశం ఫైనాన్స్ డిపియం విజయ భారతి సందర్శించి కొనుగోలు ప్రక్రియను పరిశీలించన్నడ జరిగింది ఈ కార్యక్రమంలో ఎపియం వి. గంగాధర్ సి. సి. రవీందర్ శ్రీనివాస్, వి. ఓ. ఏ. లు రమ జ్యోతి కమిటీ సభ్యులు రైతులు తదితరులు ఉన్నారు

## రాజీవ్ యువ వికాస్ పథకం లబ్ధిదారులకు ఇంటర్వ్యూలు

**బీర్ పూర్ ప్రభాతవార్త.**

జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలంలో రాజీవ్ యువ వికాస్ పథకం లో అప్లై చేసుకున్న వారికి ఎంపీడీవో కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్టు ఎంపీడీవో లచ్చాలు తెలిపారు. జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఆదేశాల మేరకు 22వ తేదీ నుండి 23వ తేదీ వరకు ఇంటర్వ్యూలు నిర్వహించడం జరుగుతుందన్నారు. 22వ తేదీ ఉదయం 10 గంటల నుండి 1:30 వరకు రాజీవ్ యువ వికాస్ పథకంలో ఎస్సీ మరియు ఈ బీసీ కార్పొరేషన్ కింద అప్లై చేసుకున్న లబ్ధిదారులు అందరూ ఇంటర్వ్యూకు హాజరు కావాలని, అదేవిధంగా 22వ తేదీ మధ్యాహ్నం 2 గంటల నుండి 5 గంటల వరకు ఎస్టీ మరియు మైనార్టీ కార్పొరేషన్ కింద అప్లై చేసుకున్న లబ్ధిదారులు అందరూ ఇంటర్వ్యూకు హాజరు కావాలని తెలిపారు. 23వ తేదీ శుక్రవారం రోజున ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు బీసీ కార్పొరేషన్ కింద అప్లై చేసుకున్న లబ్ధిదారులు అందరూ ఇంటర్వ్యూకు హాజరు కాగలరని తెలిపారు. రాజివ్ యువ వికాస్ పథకం రుణాల కోసం అప్లై చేసుకున్న వారు తప్పనిసరిగా వారికి సూచించిన సమయంలో ఎంపీడీవో కార్యాలయంలో ఇంటర్వ్యూలకు హాజరుకావాలని ఇంటర్వ్యూ ద్వారా మాత్రమే అర్హులను ఎంపిక చేసి నిర్ణయించడం జరుగుతుందని తెలిపారు.

## యువతకు 18 ఏళ్లకే ఓటు హక్కు ఘనత రాజీవ్ గాంధీదే

**రాయికల్ ప్రభాతవార్త:**



ప్రజాస్వామ్యంలో యువతను భాగస్వామ్యం చేసేందుకు ఓటు హక్కును 21 ఏళ్ల నుండి 18 ఏళ్ళకు తగ్గించిన ఘనత దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ దేనని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి రాజారెడ్డి అన్నారు. బుధవారం రాయికల్ పట్టణంలోని గాంధీ చౌక్ వద్ద దివంగత మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా రాజీవ్ గాంధీ చిత్ర పటానికి పూల మాల వేసి, రెండు నిమిషాలు మోనం పాటించి, నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ భారత రాజ్యాంగంలోని 61వ సవరణ శాసనసభ, లోక్ సభలో ఓటు వేసే వయస్సును 21 నుండి18 సంవత్సరాలకు తగ్గించేందుకు భారత రాజ్యాంగంలోని 326వ ఆదికరణ సవరణ బిల్లును 1989 మార్చి28 న ఆమోదం చేశారన్నారు . ఐటీ పితామహుడు అతిపిన్న వయసులోనే భారతదేశాన్ని అగ్రరాజ్యాల సరసన నిలబెట్టిన గొప్ప యోధుడు, ఆధునిక భరతవనికి పునాదులు వేసి అణగారిన బతుకుల్లో వెలుగులు నింపి, తుది శ్వాస వరకు దేశం కోసమే బతికిన మహానేత భారత మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ అని కొనియాడారు. స్థానిక సంస్థల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించేందుకు కృషితో పాటు చేశారని కేంద్రం నుండి నేరుగా స్థానిక సంస్థలకు నిధులు అందించేందుకు మార్గం సుగమం చేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి గుర్రం మహేందర్ గౌడ్, హనుమాన్ ఆలయ చైర్మన్ దాసరి గంగాధర్, కొయ్యేడి మహిపాల్ రెడ్డి, బాపురపు నర్సయ్య, షాకీర్, ఎద్దండి దివాకర్, బత్తిని భూమయ్య, షంషీర్, వాసం దిలీప్, తలారి రాజేష్, కడకుంట్ల నరేష్, హరీష్ రావు, పొన్నం శ్రీకాంత్, రాకేష్ నాయక్, మసూద్, బొమ్మకంటి నవీన్, అశోక్, సాగర్, సంతోష్, రాజేష్, ఆకుల రాజేందర్, మండ రమేష్, నరసింహారెడ్డి, కుంట గంగారెడ్డి, గుండేటి ఆనందం, శివ, రమేష్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి శ్రీధర్ బాబును మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**



కాళేశ్వరం సరస్వతి పుష్కరాలకు వెళ్లిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ మాజీ మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి వర్యులు శ్రీధర్ బాబు దుర్గయ్య ని మర్యాద పూర్వకంగా కలిశారు.

# జగిత్యాల వార్త

## దుస్తుల తయారీ కేంద్రాన్ని పరిశీలించిన డిఆర్ డి.ఓ రఘువరణ్

**జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:**



జగిత్యాల మండలం రూరల్ పోరండ్ల గ్రామంలో దుస్తులు కుట్టే కేంద్రాన్ని సందర్శించిన డి ఆర్ డి ఓ రఘువరన్ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థిని విద్యార్థులకు ప్రభుత్వం అందించే దుస్తులు మహిళా సంఘాల సభ్యులచే నాణ్యతతో కూడిన డ్రెస్సులు కుట్టించి అందేలా చేయడం జరుగుతుందని రఘువరణ్ అన్నారు కేంద్రంలో దుస్తుల తయారీ విధానం నాణ్యత స్కూల్ వారీగా విద్యార్థి వారీగా కుట్టే విధానాన్ని పరిశీలించన్నడ జరిగింది ఈ సందర్బంగా డి ఆర్ డి ఓ మాట్లాడుతు జిల్లాలో పాత 18మండలాల్లో ఆయా క్లస్టర్స్ వారీగా కుట్టు కేంద్రాలను ఏర్పాటు చేసి అక్కడే ఆ మండలం కి సంబందించి డ్రెస్స్ లు కుట్టుంచి ఇవ్వడం జరుగుతుందని రాష్ట్ర సెర్ప్ సి. ఇ. ఓ ఎప్పటికప్పుడు జిల్లా ల వారీగా పర్యవేక్షణ చేయడం జరుగుతుందని జిల్లా లో ఎపియం లు సి. సి. ల ద్వారా నిత్యం పర్యవేక్షణ చేస్తు నిర్దేశించిన గడువు లోగా అందేలా చూడటం జరుగుతుందని అన్నారు వెంట డిపియం మల్లేశం ఎపియం వి. గంగాధర్, సి. సి. బి. రవీందర్, వి. ఓ ఏ. రమ కేంద్రం నిర్వకూలు విజయ పలువురు కుట్టే మహిళలు ఉన్నారు

## బీర్ పూర్ సహకార సంఘం ఆధ్వర్యంలో జీలుగా విత్తనాల పంపిణీ

**బీర్ పూర్ ప్రభాతవార్త;**



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండల కేంద్రంలోని బీర్పూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో రైతులకు జీలుగా విత్తనాలు పంపిణీ కార్యక్రమం సంఘం అధ్యక్షులు శ్రీ ముప్పాల రామచంద్ర రావు అధ్యక్షతన ప్రారంభించి రైతులకు అందించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా డిఏఓ వి. భాస్కర్ మాట్లాడుతూ రైతులు అందరికి బీర్పూర్, పిఏసిఎస్ నందు జీలుగా విత్తనాలు అందుబాటులో ఉన్నవని పట్టాదారు పాస్ బుక్ తీసుకుని వచ్చి తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏడిఏ తిరుపతి నాయక్, ఏఈఓ శిరీష ,వినోద్, మరియు సంఘం పాలకవర్గ సభ్యులు రైతులు పాల్గొన్నారు.

## ఆలయంలో చోరీకి పాల్పడ్డ నిందితునికి ఏడు నెలల జైలు

**జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:**

జగిత్యాల ధరూర్ క్యాంప్ కోదండ రామాలయంలో 17 అక్టోబర్ 2024 రోజు చొరబడి హుండీ లో నుండి రూ 4 000 దొంగిలించి చోరీకి పాల్పడ్డ జగిత్యాల మండలం రూరల్ తాటిపల్లికి చెందిన వద్లూరి నాగరాజుకు ఏడు నెలల జైలు శిక్ష, రూ 100 జరిమానా విధిస్తూ జగిత్యాల ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ శ్రీనిజ కోయిల్కార్ తీర్పు చెప్పారు.

# మెట్‌పల్లి వార్త

## మాజీ ప్రధాని రాజీవ్ గాంధీకి ఘన నివాళులు అర్పించిన కాంగ్రెస్ నాయకులు

మెట్‌పల్లి అర్బన్, ప్రభాతవార్త :



పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు ఆదేశాల మేరకు రాజీవగాంధీ 34వ వర్ధంతి సందర్భంగా బుధవారం కాంగ్రెస్ నాయకులు అయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ దేశం కోసం ప్రాణత్యాగం చేసిన కుటుంబం రాజీవగాంధీ కుటుంబమని అయన తీసుకొచ్చిన సంస్కరణల మూలంగానే ఈ రోజు హైటెక్ పరంగా భారతదేశం ప్రపంచంతో పోటీ పడుతోందని పేర్కొంటూ ఆయనను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిప్పిరెడ్డి అంజిరెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి రాంప్రసాద్, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు జెట్టి లక్ష్మణ్, మాజీ కో ఆప్షన్ సభ్యులు మాధవరెడ్డి, సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు నాయిని సురేష్, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు అమ్ముల రాహుల్, నాయకులు బొడ్ల ఆనంద్, 10 వ వార్డు ఇంచార్జి నరేష్, ఎల్లేష్, ఆకుల రాము తదితరులు పాల్గొన్నారు.

**సుజిత్ రావు నివాసంలో.....**

టీపీసీసీ డెలిగేట్ సుజిత్ రావు నివాసంలో నవ భారత నిర్మాత, భారతరత్న దివంగత ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించిన కాంగ్రెస్ నాయకులు ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ భారతదేశ సాంకేతిక అభివృద్ధి ఆద్యుడు, పరిపాలనలో సంస్కరణలు తెచ్చిన నాయకులని, దేశ సౌభ్రాతృత్వం కాపాడటం కోసం తన ప్రాణాన్ని త్యాగం చేసిన మహనీయులని కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఉద్యోగ, నిరుద్యోగ యువతకు యువ వికాసం, ఇందిరమ్మ ఇండ్లు, సన్న బియ్యం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,, రైతు రుణ మాఫీ, వంటి ఎన్నో పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు.. ఈ కార్యక్ర మంలో కాంగ్రెస్ నాయకులు కల్లెడ గంగాధర్, మామిడి రాజశేఖర్ రెడ్డి, మొగిలి రాజేందర్, గోపిడి నరేశ్, కోరే రాజ్ కుమార్, గోండు గణేష్ సింగ్, మనీ, రోహిత్ భవాని శంకర్, హర్ష, అబు బకర్, మహి కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో తిరంగా ర్యాలీ

కోరుట్ల, ప్రభాతవార్త :



ఆపరేషన్ సింధూర్ విజయాన్ని పురస్కరించుకుని త్రివిధ దళాల సేవలకు కృతజ్ఞతగా, అలాగే భారతదేశ ఐక్యత, దేశభక్తి సమైక్యతను ప్రజలకు చాటిచెప్పే ఉద్దేశంతో సిటిజెన్స్ ఫర్ నేషనల్ సెక్యూరిటీ ఆధ్వర్యంలో కొత్త పాత బస్టాండ్ లోని అంబేద్కర్ విగ్రహం నుండి నంది చౌరస్తా వరకు ఘనంగా తిరంగా యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మన త్రివిధ దళాల ధైర్య సాహసాలు వెలకట్టలేనివని, దేశానికి మనమిస్తున్న మద్దతును తెలిపేలా కుల మత వర్గ భేదం లేకుండా ప్రతి ఒక్కరూ మూడు రంగుల జెండా చేతబూని పెద్ద ఎత్తున పాల్గొని యాత్రను విజయవంతం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి కార్యవర్గ సభ్యులు సురభి నవీన్ కుమార్, మాజీ కౌన్సిలర్ మాడవేని నరేష్, నాయకులు ఇందూరి సత్యం తిరుమల వాసు మహేష్ గౌడ్, నవీన్ కుమార్ తో పాటు పలువురు బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## పోలీస్ పహారాలో అటవీ భూములకు కందకం

మెట్ పల్లి, ప్రభాతవార్త:



మండలం లోని ఆత్మకూర్ గ్రామ శివారులో ఆక్రమణకు గురైన అటవీశాఖ భూములను గుర్తించి, పోలీస్ పహారాలో బుధవారం అటవీ సరిహద్దులో కందకాలు త్రవ్వించారు. అటవీ శాఖ భూములు ఆక్రమణకు గురికాగా.. గ్రామస్తుల పిర్యాదు మేరకు అటవీశాఖ అధికారులు హద్దులు గుర్తించి, ఆక్రమించిన అటవీ భూములకు గ్రామస్తుల డబ్బులతో జేసీబీ ఏర్పాటు కందకాలు త్రవ్వించారు. ఇకనుండి అటవీశాఖ భూములు ఎవరైనా అక్రమిస్తే తిరిగి మళ్ళీ కేసులు నమోదుచేసి, చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అటవీశాఖ అధికారులు హెచ్చరించారు.

## సరస్వతి పుష్కర స్నానం చేసిన ఎమ్మెల్యే

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

ప్రతి 12 ఏళ్లకోసారి వచ్చే భక్తి, ఆధ్యాత్మికత, సంప్రదాయాల సమ్మేళనం ప్రాచీన నదీ సంస్కృతికి ప్రతిరూపం సరస్వతి పుష్కరాలు. కాళేశ్వరం త్రివేణి సంగమం వద్ద పవిత్ర సరస్వతి పుష్కర మహోత్సవంలో గోదావరి, ప్రాణహిత నదుల అంతర్వాహిని సరస్వతీ నదిలో పుణ్య స్నానాలు ఆచరించి దేవీ మహా సరస్వతి అమ్మ వారికి ప్రత్యేక పూజలు చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ మాజీ మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ .

## రాజీవ్ యువ వికాసం లబ్ధిదారులకు ఇంటర్వ్యూలు

### ఎంపీడీఓ మహేశ్వర్ రెడ్డి

మెట్‌పల్లి, ప్రభాతవార్త:

మండల పరిధిలో గల ఆయా గ్రామాలలో రాజీవ్ యువ వికాసం పథకం 2024-25 సం.నకు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు ఈనెల 23తేదీ నుండి 28 వతేది వరకు కార్పొరేషన్ల వారిగా ఇంటర్వ్యూలు నిర్వహించబడునని ఎంపీడీఓ మహేశ్వర్ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇందుకుగాను కేటాయించబడిన బ్యాంకు అనుసంధాన స్వయం ఉపాధి పథకాలకు వ్యక్తిగత రుణాల కోసం ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు మెటుపల్లి మండల పరిషత్ కార్యాలయంలో ఉదయం 10 గంటల నుండి ఈ క్రింద తెలిపిన తేదీల ప్రకారం కార్పొరేషన్ వారిగా మండల స్థాయి కమిటీ ఆధ్వర్యంలో ఇంటర్వ్యూ నిర్వహించి లబ్ధిదారుల ఎంపిక చేయబడునని తెలిపారు. ఎస్ టి కార్పొరేషన్, ఈబీసీ, మైనారిటీ, క్రిస్టియన్ మైనారిటీ లకు 23వ తేదీన, ఎస్ సి కార్పొరేషన్ వారికి 24వ తేదీన, బీసీ కార్పొరేషన్ వారికి 26వతేది నుండి 28 వరకు జరుగునని, లబ్ధిదారులు ఈక్రింద తెలిపిన ధృవీకరణ పత్రములతో హాజరుకావాలని కోరారు. 1. ఆన్లైన్ దరఖాస్తు ఫారం, 2. ఆధార్ కార్డ్, 3. రేషన్ కార్డ్, 4. కుల ధృవీకరణ పత్రము, 5. ఆదాయ ధృవీకరణ పత్రము, 6. బ్యాంక్ ఖాతా, 7. రెండు ఫోటోలు, 8. పాన్ కార్డ్ వెంట తీసుకురావాలని ఎంపీడీఓ సూచించారు.

## వర్షాల దృష్ట్యా అప్రమత్తంగా ఉండాలి

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :

పట్టణంలో కురుస్తున్న వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్, టిపిఓ ప్రవీణ్ కుమార్ తెలిపారు. బుధవారం వారు విలేకరులతో మాట్లాడుతూ బుధవారం తెల్లవారుజాము నుండి కురుస్తున్న వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, శిథిలావస్థలో ఉన్న ఇండ్లలో ప్రజలు నివసించకూడదన్నారు. ఏదైనా ప్రమాదం జరిగే వెంటనే మున్సిపల్ అధికారులకు సమాచారం అందజేయాలని సూచించారు. శిథిలావస్థలో ఉన్న ఇండ్లని తమ దృష్టికి తీసుకువస్తే వాటిని కూల్చివేస్తామని, ప్రజలు సహకరించాలని కోరారు.

## కాకతీయ కెనాల్ లో గుర్తుతెలియని శవం లభ్యం

మానకొండూర్, ప్రభాతవార్త:

మండల పరిధిలోని ఈదల గట్టే పెల్లి గ్రామంలోని ఎస్సారెస్పీ కాకతీయ కెనాల్ లో గుర్తుతెలియని వ్యక్తి శవం లభించినట్లు మానకొండూరు సిఐ సంజీవ్ బుధవారం తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఈదుల గట్టపెల్లి గ్రామ శివారులో ని కాకతీయ కెనాల్లో గుర్తుతెలియని శవం కనిపించిందని సమాచారం మేరకు స్థానిక పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు. మృతి చెందిన వ్యక్తి వయసు సుమారు 30 నుండి 35 సంవత్సరాల వరకు ఉంటుందని, బీహార్ రాష్ట్రానికి చెందిన వ్యక్తిగా గుర్తించడం జరిగిందని, నాలుగు రోజుల క్రితమే మృతి చెందినట్లు తెలిపారు. గ్రామా కారోబార్ ఎల్లయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు సీఐ తెలిపారు... రెండు రోజుల్లో ఇద్దరీ గుర్తుతెలియని మృతదేహాలు.. మానకొండూర్, ప్రభాతవార్త: మానకొండూరు మండలంలో పచ్చునూర్ సరిహద్దులో పంట పొలాల వద్ద సోమవారం గుర్తుతెలియని మృతదేహం, ఈదెల గట్టపెల్లి గ్రామాలలో బుధవారం ఎస్సారెస్పీ కెనాల్ లో గుర్తుతెలియని వ్యక్తి శవం లభించడంతో రెండు రోజుల్లో మండలంలో రెండు చోట్ల గుర్తుతెలియని ఇద్దరి వ్యక్తుల మృతదేహాలు లభించడంతో మండలంలో కలకలం రేపుతుంది. మృతి చెందిన ఇద్దరు ఇతర రాష్ట్రాల నుండి లేబర్ పని కోసం వచ్చి మృతి చెందారు. ఇద్దరు మృతి చెందిన నాలుగు రోజుల అనంతరం శవాలు లభించడం, మృతి గల కారణాలు అలాగే మృతుని ఆనవాలు కనబడకుండా మృతి చెందడం పట్ల అనుమానం వ్యక్తం అవుతుందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. పోలీసుల విచారణలో ఇద్దరు మృతి గల కారణాలు తెలియవలసి ఉంది.

## అభివృద్ధి ధ్యేయంగా కాంగ్రెస్ పాలన

### మాజీ జడ్పీటిసి జంగిలి సునీతదేవి

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :



అభివృద్ధి ధ్యేయంగా కాంగ్రెస్ ప్రజా పాలన కొనసాగుతుందని ఇబ్రహీంపట్నం మాజీ జెడ్పీటిసి జంగిలి సునీత దేవి అన్నారు. ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకురాలు మాజీ జడ్పీటిసి సభ్యులు జంగిలి సునీత దేవి ప్రత్యేక చొరవ తీసుకుని ఒక లక్ష నాలుగు వేల రూపాయల సిఎంఆర్ఎఫ్ చెక్కును మంజూరి చేయించి లబ్దిదారు గౌడ సంఘం మండల అధ్యక్షుడు భూసారపు రాజేశ్వర్ కు బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు మాట్లాడుతు కాంగ్రెస్ ప్రజా పాలనలో నవతెలంగాణ పున:నిర్మాణం జరుగుతోందని, అన్ని వర్గాల ప్రజల సంక్షేమం, అన్ని రంగాల్లో తెలంగాణ ముందుకు ధూసుకు పోవటం చాలా సంతోషంగా ఉందని అన్నారు. అదే విధంగా లబ్ధిదారు మాట్లాడుతు చెక్కు మంజూరు చేసిన ప్రజా ప్రభుత్వానికి, మా కష్టాన్ని తమ కష్టంగా భావించి చొరవ తీసుకుని చెక్కు మంజూరు చేయించిన జంగిలి సునీత దేవి కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరింగ్ రాజు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వెంకటరెడ్డి, డైరెక్టర్ భూక్య రాజేందర్, మాజీ ఎంపిటిసి గూడ రాజారెడ్డి, కాంగ్రెస్ యువ నాయకులు దేశెట్టి జీవన్, పుప్పాల నాగేష్, తిప్పిరి అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## నాటుసారా తయారు చేస్తే చర్యలు తప్పవు

### 15 లీటర్ల గుడుంబా, 1500లీటర్ల ముడి ద్రావణం స్వాధీనం

### ఎస్.ఐ కిరణ్ కుమార్

మెట్‌పల్లి, ప్రభాతవార్త:



నాటుసారా(గుడుంబా)తయారు చేసినా, విక్రయించినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని మెటుపల్లి ఎస్.ఐ కిరణ్ కుమార్ పేర్కొన్నారు. మండలంలోని ఆత్మనగర్ గ్రామ పరిధిలో బుధవారం గుడుంబా తయారు స్థావరం పై దాడులు నిర్వహించి 15 లీటర్ల గుడుంబా స్వాధీనం చేసుకుని, సుమారు1500 లీటర్ల ముడి ద్రావణం ధ్వంసం చేసినట్లు, తయారీ దారుడు పరారీలో ఉన్నట్లు త్వరలోనే పట్టుకుంటామని ఎస్.ఐ కిరణ్ కుమార్ తెలిపారు. నాటుసారా సేవించడం ఆరోగ్యానికి హానికరమని, ఎవరైనా నాటుసారా విక్రయయించినా పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ఈదాడుల్లో పోలీసు సిబ్బంది విశాల్, ప్రణయ్ తదితరులు ఉన్నారు.

## హిందూ ఏక్తా యాత్రనువిజయవంతం చేయండి

### బిజెపి పట్టణ అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్



వేములవాడ టౌన్ ప్రభాతవార్త రేపటిహిందూ ఏక్తాయాత్రనువిజయవంతం చేయండి అని వేములవాడ పట్టణ బిజెపి అధ్యక్షుడు రాపెల్లి శ్రీధర్ పిలుపునిచ్చారు. ఈసందర్భంగా బిజెపి పట్టణ అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్ మాట్లాడుతూ హిందూ సంఘటితం కొరకు గత 15 సంవత్సరాలుగా హనుమాన్ జయంతిని పురస్కరించుకొని కరీంనగర్‌లో కేంద్రమంత్రి బండి సంజయ్ ఆధ్వర్యంలో నిర్వహించే హిందూ ఎక్తాయాత్రను వేములవాడ పట్టణం నుండి పెద్ద ఎత్తున స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు హిందువులందరం కూడా బంధువులుగా ఏకతాటిపై రేపటి హిందూ ఏక్తా యాత్ర విజయవంతం చేయాల్సిన అవసరం ప్రతి ఒక్క హిందూవు పై ఉందని ఆయన తెలియజేశారు

# 30 రోజులలోగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు ప్రారంభించాలి

*ఎల్లారెడ్డి పేట, మే 21 ప్రభాత్త వార్త*

ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులను లబ్ధిదారులు 30 రోజులు లోగా ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా లబ్దిదారులకు సూచించారు.బుధవారం కలెక్టర్ ఎల్లారెడ్డి పేట మండలం లో రెండో విడత క్రింద 643 ఇందిరమ్మ ఇండ్ల మంజూరి ఉత్తర్వులు కేకే మహేందర్ రెడ్డి తో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ ఎల్లారెడ్డిపేట మండలంలో రెండో విడత కింద 643 లబ్ధిదారులను పారదర్శకంగా అర్హులుగా ఎంపిక చేసి నేడు ఉత్తర్వులు పంపిణీ చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులకు 4 దశలలో 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందుతుందని వెల్లడించారు. .30 రోజుల లోగా నిర్మాణ పనులను లబ్ధిదారులు ప్రారంభించాలని లేని పక్షంలో మంజూరు చేసిన ఇండ్లు రద్దు అయ్యే అవకాశం ఉంటుందని తెలిపారు. నిరుపేదలకు పెట్టుబడి లేని పక్షంలో స్వయం సహాయక మహిళా సంఘాల ద్వారా లక్ష రూపాయల రుణం అందిస్తామని అన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను వినియోగించుకుంటూ సొంత స్థలంలో



మంచి ఇండ్లు నిర్మించుకొని ప్రజల సంతోషంగా ఉండాలని ఆకాంక్షి ంచారు.కార్యక్రమంలో పిడి హౌసింగ్ శంకర్, మండల ప్రత్యేక అధికారి అఫ్జల్ బేగం, మార్కెట్ కమిటీ ఛైర్పర్సన్ సాబేరా బేగం,సింగిల్ విండో చైర్మెన్ గుండారపు కృష్ణా రెడ్డి, సెస్ డైరెక్టర్ వరుస కృష్ణహరి, బ్లాక్ కాంగ్రెస్ పట్టే అధ్యక్షులు దోమ్మాటి నరసయ్య మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు షేక్ గౌస్ బాయ్ పాల్గొని ప్రసంగించారు , మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు సాహేబ్ ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, ఎంపీడీవో సత్తయ్య, తాసిల్దార్ సుజాత,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు

## సిరిసిల్ల వార్త



## తాటిచెట్టు నుంచి పడి గీత కార్మికుడు మృతి.

*.ముస్తాబాద్, ప్రభాతవాముస్తాబాద్*

మండలం, కొండాపూర్ గ్రామానికి చెందిన గీత కార్మికుడు పెద్దూరి బలరాం (55) ప్రమాదవశాత్తు తాటిచెట్టు పై నుంచి కిందపడి మృతి చెందాడు. నిన్న ఉదయం 11 గంటల సమయంలో కల్లు గీయడానికి తాటిచెట్టు ఎక్కిన బలరాం తిరిగి ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు, గౌడ కులస్తులు కలిసి గాలింపు చేపట్టారు. అయినప్పటికీ ఆచూకీ లభించలేదు. ఈ ఉదయం మరలా వెతికిన సమయంలో బలరాం తాటిచెట్టు నుంచి పడి మృతి చెందినట్లు గుర్తించారు. ఈ ఘటనతో కుటుంబంలో, గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని సిరిసిల్ల జిల్లా ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. మృతునికి భార్య, ముగ్గురు కుమారులు ఉన్నారు. గీత వృత్తిపై ఆధారపడి జీవనం సాగిస్తున్న ఈ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు, గౌడ సంఘం సభ్యులు కోరుతున్నారు.

## ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు

*సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త*



రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బుధవారం రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని గాంధీ చౌక్ వద్ద రాజీవ్ గాంధీ చిత్రపటానికి పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్ పూలమాల నివాళులర్పించారు . రాజీవ్ గాంధీ ఆశయ సాధనకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ, సీనియర్ నాయకులు సంగీతం, శ్రీనివాస్ గడ్డం నర్సయ్య, ఆకునూరి బాలరాజ్, సూర దేవరాజ్, మ్యాన ప్రసాద్ , దేవయ్య కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు..

*తంగళ్ళపల్లి,ప్రభాతవార్త.*

.తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జలగం ప్రవీణ్ టోని ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి,మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా టోనీ మాట్లాడుతూ భారతదేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన గొప్ప నాయకుడు రాజీవ్ గాంధీ అని అన్నారు.దేశంలోనే సాంకేతిక విప్లవానికి నాంది పలికిన ఘనత రాజీవ్ కే దక్కుతుందని పేర్కొన్నారు.అభివృద్ధి చెందుతున్న దేశాల సరసన భారతదేశాన్ని నిలిపారని అన్నారు.యువతకు 18 సంవత్సరాలకు ఓటు హక్కు కల్పించే మహానేత అని అన్నారు.రాజీవ్ గాంధీ చేసిన సేవలు మరువలేవని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు టోనీ,వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నేరెళ్ల నరసింగం గౌడ్,నాయకులు లింగాల భూపతి,మచ్చ శ్రీనివాస్,సుద్దాల కర్ణాకర్,పెద్దూరు తిరుపతి,జూపల్లి రాజేశ్వరరావు,పొన్నం లక్ష్మణ్,మునిగల రాజు, చేన్నమనేని ప్రశాంత్,సత్తు శ్రీనివాస్ రెడ్డి,మందాటి తిరుపతి యాదవ్,సామల గణేష్,ముక్క వాసు, గుగ్గిల శ్రీకాంత్,ఎగుర్ల ప్రశాంత్,బైరినేని రాము,ఆసరి బాలరాజు యాదవ్,సామల రమేష్, సుద్దాల కరుణాకర్,బాలు,తిరుపతి రెడ్డి,భరత్,మల్లేశం, లింగారెడ్డి,సుద్దాల కరుణాకర్,చోటు,గుగ్గిళ్ళ అభి, నాయకులు,కార్యకర్తలు తదితరు పాల్గొన్నారు..

## ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి

*గంభీరావుపేట, ప్రభాతవార్త:*



దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు బుధవారము గంభీరావుపేట మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యండి హమీద్ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూమాజీ ప్రధాని రాజీవ్ గాంధీ భారత రత్నగా పేరుగాంచిన మహనీయులని కొనియాడారు.దేశంలోనే సాంకేతిక విప్లవానికి నాంది పలికిన ఘనత రాజీవ్ కే దక్కుతుందని పేర్కొన్నారు.అదేవిధంగా అభివృద్ధి చెందుతున్న దేశాల సరసన భారతదేశాన్ని నిలిపారని. దేశంలోని పేదరికాన్ని పారదోలి సమ సమాజ స్థాపన కు రాజీవ్ గాంధీ చేసిన సేవలు మరువలేవని అన్నారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పాపాగారి రాజు గౌడ్, పార్టీ సోషల్ మీడియా శంకర్, ఏఎంసి డైరెక్టర్ ఎడబోయిన ప్రభాకర్, పాక్స్ డైరెక్టర్ మల్యాల రాజ్వీర్, గ్రామ శాఖ అధ్యక్షులు కూడెల్లి లక్ష్మణ్, ఒరగంటి నర్సింలు, మహేందర్, మోహన్ నాయక్, ప్రసాద్ రావు, రాజశేఖర్, పార్టీ సీనియర్ నాయకులు గోపగారి లక్షీ ్మనారాయణ గౌడ్, జంగం రాజులు, అక్కపల్లి బాలయ్య, జంగ కాశి రాములు, నక్క ప్రశాంత్, లక్కం నాంపల్లి, బాబు, బంగ్ల రాజు గౌడ్, టేకుమల్ల ప్రవీణ్, ఏగదండి వినోద్, బంటు ప్రసాద్, భరిగల సురేష్ లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇంటి పట్టాల పంపిణీ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు

*...ఎల్లారెడ్డిపేట మే 21 ప్రభాత్త వార్త*

ఇందిరమ్మ ఇంటి పట్టాల పంపిణి లో అధికారులు ఇష్టా రాజ్యాంగ వ్యవహారించారాని కృష్ణహరి అన్నారు స్థానిక ఎమ్మెల్యే ఈ ప్రాంత అభివృద్ధి ప్రదాత కేటీఆర్ గారి ఫోటోను అధికారిక ఫ్లెక్సీలో పెట్టకుండా అవమానించారని వేదికపై ఎటువంటి ప్రోటోకాల్ లేని నాయకులను ఆహ్వానించి ఇష్టానుసారం వ్యవహరించారని దీనిని ఖండిస్తున్నామని తెలిపారు మాజీ జెడ్పిటిసి లక్ష్మణరావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అలవికాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి ఇచ్చిన హామీలను ప్రజా సమస్యలను గాలికి వదిలేసి ఇష్టానుసారం పాలన చేస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధిని దిగజారుస్తున్నారన్నారు తెలంగాణను కోటి ఎకరాల మాగానిగా మార్చే లక్ష ్యంతో నిర్మించిన కాలేశ్వరం ప్రాజెక్టు బద్నాం చేసుకుంటూ మరమ్మతులు చేయకుండా విచారణల పేరుతో కాలయాపన చేస్తూ రైతులను మోసం చేసి అలాగే అపర భగీరథుడు కేసీఆర్ కు నోటీసులు ఇవ్వడం తెలంగాణ ప్రజలు జీర్ణించుకోలేరని అన్నారు స్థానిక ఎమ్మెల్యే ను అవమానించే విధంగా అధికారులు వ్యవహరించడాన్ని వేదికల మీద ఇష్టానుసారం వ్యవహరించడానికి తీవ్రంగా ఖండిషతున్నామని రాబోయే రోజుల్లో వీటిని ఎదుర్కోవడానికి ఎటువంటి మార్గంలోనైనా సిద్ధంగా ఉన్నామన్నారు ఈ కార్యక్రమంలో నాయకులు పిల్లి కిషన్ నెమలికొండ శ్రీనివాస్ మహమ్మద్ జబ్బార్ మీసం రాజం గుండాడి వెంకటరెడ్డి ఎడ్ల సందీప్ నెమలికొండ నరసింహులు ఎండి హసన్ సీత నాయక్ ఆకుల మురళీమోహన్ గౌడ్ బంధారపు బాల్ రెడ్డి పుణ్యా నాయక్ సుధాకర్ రావు దూస శ్రీనివాస్ మందాటి రాము శివారెడ్డి శరత్ అల్లం శ్రీకాంత్ ధర్వేశ్ పవన్ తదితరులు పాల్గొన్నారు

## కాలయాపనతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసింది

### మాజీ నాస్కాప్ చైర్మన్ కొండూరి రవీందర్



*సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్రంలో కాలయాపనతో ప్రభుత్వం ప్రజలను మభ్యపెట్టి మోసం చేస్తుందని మాజీ నాస్కాప్ చైర్మన్ కొండూరు రవీందర్ అన్నారు. బుధవారం ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన సమావేశంలో కొండూరి మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన చేయడంలో విఫలమై కేసీఆర్ ఈటెలపై తప్పుడు నోటీసులు పంపించి ప్రజలను మభ్యపెట్టడం తప్పుదోవ పట్టిస్తున్నారన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుతోనే తెలంగాణలో జలకల సంతరించుకుందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు చంద్ర గోష్ కమిషన్ పేరిట కాలయాపన చేయడం జరుగుతుందన్నారు. 17 మాసాలలో అధికారం వచ్చి ఏ ఒక్క హామీని అమలు చేయలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి, తోట ఆగయ్య, కుంభాల మల్లారెడ్డి, పూర్ణచందర్ తదితరులు పాల్గొన్నారు

## కేసీఆర్ పై ప్రభుత్వం కక్ష సాధింపు సరికాదు

*ఇల్లంతకుంట,ప్రభాతవార్త*

తెలంగాణ జాతిపిత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పై రాష్ట్ర ప్రభుత్వం కక్ష సాధింపు చర్య సరైంది కాదని జడ్పీ మాజీ వైస్ చైర్మన్ వేణు పేర్కొన్నారు.బుధవారం ఆయన మాట్లాడుతూ కాళేశ్వరం నిర్మాణం వల్ల తెలంగాణ ప్రాంతం పసిడి పంటలతో సస్య శ్యామలంగా మారిందన్నారు.నిర్మాణ లోపాల పేరుతో ఒక మాజీ ముఖ్య మంత్రికి నోటీసులు పంపడం కక్ష పూరితమన్నారు.రెండేళ్ల కాంగ్రెస్ పాలన రాష్ట్ర రైతులకు ఏమి చేసిందో చెప్పాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రజలు పడుతున్న ఇబ్బందులపై దృష్టి పెట్టి సమస్యలు తీర్చాలని పేర్కొన్నారు.కార్యక్రమం లో శేఖర్, మహేష్, మధు, సాగర్ పాల్గొన్నారు.



## మోత్కూర్ మున్సిపాలిటీ కేంద్రంలో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి

*మోత్కూర్ ఏప్రిల్ 21 ప్రభాతవార్త*

మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ వర్ధంతి పురస్కరించుకొని పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద రాజీవ్ గాంధీ చిత్రపటానికి బుధవారం పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ దేశానికి ఐటీ సాంకేతిక పరిజ్ఞానాన్ని, వయోజన ఓటు హక్కు, రక్షణ రంగాన్ని అభివృద్ధి పథం లో నడిపించిన ఘనత రాజీవ్ గాంధీ దక్కుతుందని కొనియాడారు సుంకిశాల అనిల్, మార్కెట్ డైరెక్టర్ సమీర్,,తాండా సత్తయ్య, పల్లపు సమ్మయ్య, గుండు శ్రీను అన్నెపు నర్సింహా, గుండ రాములు, ఖలీల్,శేఖరా చారి, గడ్డం సోమనర్సయ్య, స్వామి రాయుడు,మున్నీరు,మెంట నాగేష్, అయాజ్,పురుగుల యాదగిరి, రాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి నాణ్యమైన విద్యను అందించాలి

### కలెక్టర్ పమేలా సత్పతి

*కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త*

:ప్రభుత్వ పాఠశాలల్లో నమోదు శాతాన్ని పెంచి నాణ్యమైన విద్యను అందించాలని, ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.పాఠశాల విద్యను బలోపేతం చేయడంలో భాగంగా విద్యాశాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉపాధ్యాయులకు ఐదు రోజుల శిక్షణా కార్యక్రమం కొత్తపెల్లిలోని సెయింట్ జార్జ్ పాఠశాలలో నిర్వహిస్తున్నారు.బుధవారం ఈ శిక్షణ కార్యక్రమానికి హాజరైన కలెక్టర్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు పిల్లలకు విద్య నేర్పడంతో పాటు విభిన్నమైన కొత్త అంశాలను వారు కూడా నేర్చుకోవడం ముఖ్యమన్నారు. ప్రభుత్వం ఎన్నో నిధులు వెచ్చించి ప్రభుత్వ పాఠశాలలో అనేక సదుపాయాలను కల్పిస్తున్నదని, తల్లిదండ్రులతో మాట్లాడి పిల్లలను ప్రభుత్వ పాఠశాలకు పంపించే విధంగా చూడాలన్నారు. జిల్లా యంత్రాంగం తరఫున ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నామని గుర్తు చేశారు. ఈ అంశాలను ప్రజల్లోకి తీసుకెళ్లి నమోదు శాతాన్ని పెంచాలని సూచించారు. ప్రాథమిక పాఠశాల దశ విద్యార్థులకు పునాది వంటిదని, విభిన్న నైపుణ్య మెళకువలతో ఉపాధ్యాయులు వారికి విద్యాబుద్ధులు నేర్పించాలని అన్నారు. అప్పుడే వారు భవిష్యత్తులో రాణించగలరని తెలిపారు. పాఠశాలలకు ప్రభుత్వం సరఫరా చేస్తున్న ట్రైనింగ్ మెటీరియల్ సద్వినియోగం చేసుకోవాలని, సౌకర్యాలను వినియోగించుకోవాలని కోరారు. గురువులు విద్యార్థులకు సంరక్షకులని, వారిని సన్మార్గంలో నడిపించాలన్నారు. సేవా దృక్పథంతో కూడిన ఉపాధ్యాయ వృత్తి ఎంతో విలువైనదని తెలిపారు.ప్రైవేటు ప్రభుత్వ ఒప్పందంలో భాగంగా సెయింట్ జార్జ్ పాఠశాలలో సుమారు 60 మంది ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు బాస్కెట్ బాల్, స్విమ్మింగ్ బుక్ రీడింగ్ లలో వేసవి శిక్షణ శిబిరం నిర్వహిస్తున్నారు. ఈ శిక్షణ పొందుతున్న విద్యార్థులతో జిల్లా కలెక్టర్ మాట్లాడి వారి శిక్షణ తీరును అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో క్వాలిటీ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి, సెయింట్ జార్జ్ పాఠశాల చైర్మన్ ఫాతిమారెడ్డి,మండల విద్యాధికారులు పాల్గొన్నారు.




# హిందూ ఏక్తా యాత్రకు పటిష్ట బందోబస్తు.

*కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:*

హనుమాన్ జయంతిని పురస్కరించుకొని గురువారం కరీంనగర్ పట్టణంలో నిర్వహించనున్న హిందూ ఏక్తా యాత్ర రూట్‌ను కరీంనగర్ పోలీస్ కమీషనర్ పరిశీలించారు. ఈ యాత్రకు పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు



చేసినట్లు ఆయన తెలిపారు.హిందూ ఏక్తా యాత్ర సందర్భంగా ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా తగు చర్యలు తీసుకున్నామని సిపి పేర్కొన్నారు. బందోబస్తు ఏర్పాట్లను స్వయంగా పరిశీలించి, అధికారులకు అవసరమైన ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యంగా సున్నితమైన ప్రాంతాల్లో భద్రతను మరింత పెంచాలని ఆదేశించారు. శాంతి భద్రతలకు ఎటువంటి విఘాతం కలగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు.ఈ కార్య క్రమంలో ఏసీపీ వెంకట్ స్వామి , ఇన్‌స్పెక్టర్లు బిల్లా కోటేశ్వర్ , సృజన్ రెడ్డి , ఖరీముల్లా ఖాన్ తదితర పోలీస్ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# వైభవంగా బీరన్న పెద్ద పండుగ ఉత్సవాల ప్రారంభం

*వీణవంక, ప్రభాత వార్త:*

వీణవంక మండల కేంద్రంలో గొల్ల, కురుమల ఆరాధ్య దైవమైన శ్రీ బీరప్ప పెద్ద పండుగ ఉత్సవాలు బుధవారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఈ వేడుకల్లో భాగంగా బుధవారం మొదటి రోజు వీరన్న పూజారుల వేశాధారణ డప్పుచప్పుల్లు, నృత్యాలతో గొల్ల కురుమ కులస్తులు, మహిళలు భారీ వూరేగింపుగా బీరన్న దేవాలయానికి చేరుకొన్నారు. బీరన్న దేవాలయములో పూజల అనంతరం గ్రామములోని పోచమ్మ, మహంకాలమ్మ, వెంకటేశ్వర ఆలయం, శివాలయం, భూ లక్ష్మి, మహాలక్ష్మి, పెద్దమ్మ తల్లి, మదేలయ్య, ఎల్లమ్మ దేవాలయాల్లో దేవతామూర్తులకు పాలు, జలముతో అభిషేకాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి చైర్మన్ నీల మొండయ్య, వైస్ చైర్మన్ గెల్లు శ్రీనివాస్, మాజీ సర్పంచులు చిన్నాల ఐలయ్య, నీల కుమార్, కుల పెద్దలు నీల కుమార్, మర్రి రవీందర్, దాడ సమ్మయ్య, గెల్లు సమ్మయ్య, ముష్క ఐలయ్య, తొట్ల మల్లయ్య తో పాటు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థుల నమోదు పెంచాలి...

### రాష్ట్ర పరిశీలకులు కృష్ణారావు.

*తిమ్మాపూర్, ప్రభాత వార్త :*

మండలోని ఎల్ యం డి కాలనీలోని గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఐదు రోజుల శిక్షణ శిబిరాన్ని మండల విద్యాధికారి యం శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు కేపాజసిటి బిల్డింగ్ పై శిక్షణ



కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. రెండవ రోజు శిక్షణ శిబిరాన్ని రాష్ట్ర పరిశీలకులు కృష్ణారావు సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాబోయే విద్యా సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెంచాలని,విద్యార్థుల్లో అభ్యాసన స్థాయి విధానం మూస పద్ధతి అయినా నల్ల బల్ల తో కాకుండా ఆక్టివిటీ విధానంలో ఏసిటి, ఏ ఐ లాంటి నూతన విధానములో విద్యార్థులు కేంద్రం గా మరిన్ని బోధన వ్యూహాల్ని రూపొందించి అమలు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో యం. ఈ. ఓ. యం శ్రీనివాస్ ఆర్పీలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# లోక్ అదాలత్ లో కేసులు త్వరితగతిన పరిష్కరించాలి

### జిల్లా ప్రధాన న్యాయమూర్తితో సిపి సమావేశం

*కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:*

కరీంనగర్ జిల్లా సెషన్స్ డిస్ట్రిక్ట్ జడ్జి ఎస్. శివకుమార్‌ను బుధవారం పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మర్యాదపూర్వకంగా కలిశారు. జూన్ 14వ తేదీన జరగనున్న లోక్ అదాలత్‌లో పెండింగ్‌లో ఉన్న రాజీపడే కేసులను కోర్టుల వారీగా పరిష్కరించాలని ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, జడ్జి ఎస్. శివకుమార్‌ను కోరారు.లోక్ అదాలత్ సన్నద్ధతలో భాగంగా, కోర్టు ఆవరణలోని మీటింగ్ హాలులో సీనియర్ సివిల్ జడ్జి, లీగల్ సెక్రటరీ వెంకటేష్ ఆధ్వర్యంలో కమిషనరేట్‌లోని పోలీస్ స్టేషన్ల ఎస్.హెచ్.ఓ.లతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పోలీస్ స్టేషన్ల వారీగా పెండింగ్‌లో ఉండి, రాజీపడిన కేసుల వివరాలను చర్చించారు. కక్షి దారులు , ఫిర్యాదుదారులు రాజీపడే కేసులను రానున్న లోక్ అదాలత్‌లో పరిష్కరించేలా కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఫస్ట్ అడిషనల్ జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ డి. ప్రీతీ, స్పెషల్ జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ బి. రాజేశ్వర్, ఏసీపీ వెంకట్ స్వామి, ఇన్‌స్పెక్టర్లు బిల్లా కోటేశ్వర్, సృజన్ రెడ్డి, ఖరీముల్లా ఖాన్, సంతోష్ కుమార్, సునీల్ కుమార్, ఇతర ఎస్సైలు, పోలీస్ ఉన్నతాధికారులు, కోర్ట్ డ్యూటీ అధికారులు పాల్గొన్నారు.



# అధికారులారా వాల్టా అనుమతి తుంగలోకేనా??

*చిగురుమామిడి, ప్రభాత వార్త :*

చిగురుమామిడి మండల కేంద్రం లోని మండల పరిషత్ కార్యాలయ ఆవరణంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణం పేరుతో చెట్లను యాథేచ్ఛగా నరికి వేశారు. గత ఎన్నో సంవత్సరాల నుండి పెంచుతున్న చెట్లను నిర్మాణానికి అడ్డు లేకపోయినప్పటికి సదరు నిర్మాణం చేపట్టే ఏఈ ఇష్టారాజ్యాంగా చెట్లను వేర్లతో సహా తీసి వేయించారు. ఇట్టి చెట్లను తొలగించే అనుమతి గ్రామ పంచాయతీ నుండి కానీ, గ్రామ స్పెషల్ ఆఫీసర్ నుండి గానీ, వాల్టా అనుమతులు కానీ తీసుకోని సంబంధిత ఏఈ తన ఇష్టానుసారంగా తొలగించటాన్ని పలువురు గ్రామస్తులు ఖండిస్తున్నారు. నిర్మాణ స్థలం కంటే ఎక్కుభాగం లో చెట్లు తొలగించడం బాధాకారం. అయ్యా అధికారులారా మీ ఇష్టారాజ్యంగా మొక్కలు నాటుతారు, మీ ఇష్టా రాజ్యాంగానే వాటిని తొలగిస్తారు. ఇదెక్కడి న్యాయం అంటే సమాధానం చెప్పే వారు ఉండరు. అకారణంగా చెట్లను తొలగించడం లో వాల్టా అనుమతులు తీసుకోని వారిపై చర్యలు తీసుకోవాలని హరితహారం ప్రియులు, వన సంరక్షణ అభిమానులు కోరుతున్నారు.



# ఈ నెల 23న అవగాహన

*పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.*

ఈ నెల 23న సమీకృత జిల్లా అధికారుల కార్యాలయంలో కలెక్టర్ కోయ శ్రీ హర్ష అధ్యక్షతన పోలీసు, వ్యవసాయ శాఖల సంయుక్త ఆధ్వర్యంలో విత్తనాలు, ఎరువుల నియంత్రణ చట్టంపై అవగాహన కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా వ్యవసాయాధికారి డి.ఆదిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. రాబోయే వానాకాలంలో వ్యవసాయ శాఖ చేపట్టే కార్యక్రమాలు, విత్తన, ఎరువుల నిల్వలు, విత్తన అమ్మకాలపై పోలీసు శాఖ అధికారులు, సహాయ వ్యవసాయ సంచాలకులు, మండల వ్యవసాయ అధికారులకు, అధికృత పురుగుల మందుల ఎరువులు, విత్తనాలు డీలర్లతో సమావేశం ఉంటుందని తెలిపారు. జిల్లాలోని పోలీసు అధికారులు, మండల వ్యవసాయాధికారులు, డీలర్లు పాల్గొనాలని కోరారు.

# ఏక్తా యాత్ర ను విజయవంతం చేయాలి

### బిజెపి మండల అధ్యక్షుడు కంది రాజి రెడ్డి..

*మానకొండూర్, ప్రభాతవార్త :*

హనుమాన్ జయంతిని పురస్కరించుకొని గురువారం సాయంత్రం కరీంనగర్ లో నిర్వహించే హిందూ ఏక్తాయాత్ర కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేపట్టాలని బిజెపి మండల అధ్యక్షుడు కంది రాజి రెడ్డి బుధవారం ఓ ప్రకటన ద్వారా పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కంది రాజిరెడ్డి మాట్లాడుతూ కరీంనగర్ పార్లమెంటు సభ్యుడు బండి సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న హిందూ ఏక్తా యాత్ర లో హిందూ బంధువులు, బిజెపి నేతలు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు.

కరీంనగర్ వార్త

# షేర్ అలీ బాబా దర్గా భూమిని అన్యాక్రాంతం కానివ్వను..

## దర్గా అభివృద్ధికై కృషి చేస్తా

## ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయ

తిమ్మాపూర్, ప్రభాత వార్త:

నగర శివారులోని కేబుల్ బ్రిడ్జి పక్కన, 8వ డివిజన్ అలుగునూర్ రెవెన్యూ పరిధిలోని హజరత్ సయ్యద్ షేర్ అలీ బాబా దర్గాభూమిని, ఎట్టి పరిస్థితుల్లోనూ అన్ని అక్రాంతం కానివ్వమని కబ్జాకు గురైన స్థలాన్ని సర్వే చేయించి దర్గా భూమిని తేల్చాలని రెవెన్యూ యంత్రాంగాన్ని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆదేశించారు. దర్గా అభివృద్ధి కోసం ఎల్లవేళలా కమిటీకి అండగా ఉండి, శాయశక్తులా సహాయ సహకారాలను అందిస్థానని, దర్గా అభివృద్ధి కోసం ప్రత్యేకమైన నిధులను కేటాయిస్థానని, మానకొండూర్ ఎమ్మెల్యే అన్నారు. బుధవారం ఉదయం మార్నింగ్ వాక్ లో భాగంగా హజరత్ సయ్యద్ షేర్ అలీ బాబా దర్గాను ఎమ్మెల్యే సత్యనారాయణ సందర్శించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. దర్గా కమిటీ అధ్యక్షుడు వాజిద్ అలీతో కలిసి అన్యాక్రాంతానికి గురైన దర్గా భూమిని ఎమ్మెల్యే పరిశీలించారు. రెవెన్యూ లెక్కల ప్రకారం దర్గా భూమి ఎంత ఉందో తేల్చాలని తిమ్మాపూర్ తహసిల్దార్ ను క్షేత్రస్థాయిలో పరిశీలించి సర్వే చేయాలని ఆదేశించారు. దర్గా భూమి అయిన ఆలయ భూములైన ఎట్టి పరిస్థితుల్లోనూ మానకొండూరు నియోజకవర్గం లో అన్యాక్రాంతం కాకుండా కబ్జాలకు గురికాకుండా చూసే బాధ్యత తనపై ఉందన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అన్యాక్రాంతానికి గురైన దర్గా భూమిని దర్గాకే చెందేట్లు చొరవ తీసుకుంటానని హామీ ఇచ్చారు. సుడా నిధులతో దర్గా ఆవరణలో మినీ హైమాస్ట్ లైట్లు కేబుల్ బ్రిడ్జ్ నుంచి దర్గా వరకు లైట్లు అమర్చేందుకు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి తో మాట్లాడి తక్షణమే లైట్లను అమర్చేలా చొరవ తీసుకోవాలని చెప్పారు. అన్ని అక్రాంతానికి గురైన భూమిని సర్వే చేయించి అందులో ధర్మశాలలు నిర్మించేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని చెప్పారు. మొట్టమొదటిసారి దర్గాకు విచ్చేసిన ఎమ్మెల్యే డాక్టర్ సత్యనారాయణకు దర్గా కమిటీ అధ్యక్షుడు మహమ్మద్ వాజిద్ అలీ ఆధ్వర్యంలో ఈ సందర్భంగా శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈకార్యక్రమంలో షేర్ అలీ బాబా దర్గా కమిటీ ప్రధాన కార్యదర్శి నదీముద్దీన్, ఉపాధ్యక్షుడు ఎండి.ఇర్ఫాన్ మొహియుద్దీన్, ఆయుబ్ ఖాన్, జాయింట్ సెక్రటరీలు మీర్జా యూసుఫ్ బేగ్, ఎండి. సలీం, కోశాధికారి అలీ, అడ్వైజర్లు మోలానా అలీముద్దీన్ నిజామి, లయిఖ్ ఎంఎ సలాం, సభ్యులు ఫహీం, ముసా తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం..

తిమ్మాపూర్, ప్రభాత వార్త:

రైతులకు మేలైన సాగు పద్దతులపై అవగాహన కల్పించడంతో పాటు, వానాకాలం సాగుకు రైతులను సమాయత్తం చేసేందుకు ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో గల వ్యవసాయ పరిశోధన స్థానం, కరీంనగర్, ఆధ్వర్యంలో వ్యవసాయ శాఖ వారితో కలిసి సంయుక్తంగా రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే వినూత్న కార్యక్రమాన్ని బుధవారం తిమ్మాపూర్ మండలములోని మొగిళిపాలెం గ్రామంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయ పరిశోధన స్థానం ,శాస్త్రవేత్త పి మధుకర్ రావు రైతులందరూ యూరియా వాడకాన్ని తగ్గించి,చెట్లని పెంచి పర్యవరణాన్ని కాపాడాలని, సమగ్ర నీటి యాజమాన్య పద్ధతులను పాటిస్తు అవసరం మేరకు రసాయనాలను ఉపయోగి చాలని ,రసిదుల్ని భద్రపరచాలని సూచించారు. అలాగే రాబోవు నెల రోజుల పాటు జిల్లాలో వివిధ గ్రామాలలో జరిగే ఈ రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని రైతులందరూ వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన వ్యవసాయ పరిశోధన స్థానం, కరీంనగర్ శాస్త్రవేత్త డి శ్రావణి తక్కువ యూరియా వాడండి సాగు ఖర్చుని తగ్గించండి, అవసరం మేరకు రసాయనాలను వినియోగించండి నేల తల్లి ఆరోగ్యాన్ని కాపాడండి, రశీదులను భద్రపరచండి కష్టకాలంలో నష్ట పరిహారాన్ని పొందండి, సాగు నీటిని ఆదా చేయండి భావి తరాలకు అందించండి, పంట మార్పిడి పాటించండి సుస్థిర ఆదాయాన్ని పొందండి, చెట్లను పెంచండి పర్యావరణాన్ని కాపాడండి అనే అంశాలపై శాస్త్రవేత్తలు, అధికారులు రైతులకు తెలిపారు. తదుపరి రైతులు అడిగిన ప్రశ్నలకు అధికారులు సమాధానాలు తెలియజేశారు. ఉద్యానవన అధికారి రవళి మట్లాడుతు కురగయాల ని సాగు చేస్తూ అదిక లాభాలు పొందాలని సూచించారు.. జిల్లా వ్యవసాయ అధికారి జీ .భాగ్యలక్ష్మి మ్ర మాట్లాడుతూ పంటమార్పిడి చేస్తూ అదిక దిగుబడి సాధించాలని , సాగు నీరు నీ పోదుపు చేసుకోవాలని తెలిపారు. సహయ వ్యవసాయ సంచాలకులు, శ్రీధర్ మాట్లాడుతూ రశీదులను భద్రపరచండి కష్టకాలంలో నష్ట పరిహారాన్ని పొందాలని సూచించారు, సాగు నీటిని అవసరం మేరకు వాడాలని సూచించారు. మండల వ్యవసాయ అధికారి, సురేందర్ మాట్లాడుతూ రైతులు తమ విత్తనాని తామే తయారుచేసుకోవాలని సూచించారు, ఎరువులను అవసరం మేరకే వాడాలని సూచించారు, పచ్చిరొట్ట విత్తనాలను వేసి పూత దశలో కలియ దున్నాలని సూచించారు. పశు వైద్యాధికారి జి భారతి పశువులకు నాన్యామైనా గడ్డి ఇవ్వాలని కోరారు . ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జిల్లా వ్యవసాయ అధికారి, వ్యవసాయ పరిశోధన స్థానం, కరీంననగర్ శాస్త్రవేత్తలు డా. పి మధుకర్ రావు, డా. డి. శ్రావణి, సహయ వ్యవసాయ సంచాలకులు, శ్రీధర్ వ్యవసాయ అధికారి, సురేందర్ , వ్యవసాయ విస్తరణ అధికారి ప్రవీణ్ , వ్యవసాయ విద్యార్థులు, సుమారు 150 రైతులు పాల్గొన్నారు.



# ఏక్తా యాత్రలో పెద్దఎత్తున పాల్గొని ఐక్యతను చాటుదాం

చిగురుమామిడి, ప్రభాత వార్త:

బుధవారం రోజున చిగురుమామిడి మండలం లోని పాంబండ పంచముఖ ఆంజనేయస్వామి సన్నిధిలో బిజెపి మండల అధ్యక్షుడు పోలోజు సంతోష్ నేతృత్వంలో ఏక్తాయాత్ర మండల ఇంచార్జి ఖమ్మం వేంకటేశం తో కలిసి హిందూ ఏక్తాయాత్ర విజయవంతం కావాలని కోరుతూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రివర్యులు కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ కుమార్ ప్రతి సంవత్సరం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న హిందూ ఏక్తా యాత్ర 22 తేది గురువారం రోజున సాయంత్రం 4 : 00 గంటలకు ప్రారంభం అవుతుందని మండలం లోని ప్రతి గ్రామం నుండి బస్సులు ఏర్పాటు చేశామని అందులో హిందూ బంధువులు ప్రతిఒక్కరు తరలిరావాలని తెలియజేశారు. ఈ మధ్యకాలంలో జరిగిన ఉగ్రధాడులలో ప్రత్యేకంగా మతం అడిగి మరీ హిందువులను లక్ష్యంగా చేసుకొని చేస్తున్న దాడుల తర్వాత భారత సైన్యం నిర్వహించిన ఆపరేషన్ సిందూర్ విజయవంతం అయినందున హిందువులంతా సంఘటితం ద్వారా మన ఐక్యతను చాటాలని మండలం లోని అన్ని గ్రామాల నుంచి స్వచ్ఛందంగా తరలిరావాలని హిందూ ఏక్తా యాత్ర చిగురుమామిడి మండల ఇంచార్జీ ఖమ్మం వెంకటేశం మండల అధ్యక్షుడు పోలోజు సంతోష్ తో కలిసి పిలుపునిచ్చారు.!!ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పిల్లి నర్సయ్య గౌడ్, జిల్లా అధికార ప్రతినిధి పొన్నం శ్రీనివాస్, తాజా మాజీ ఉపసర్పంచ్ లు బుదార్తి మహేందర్, జంగ శ్రీనివాస్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు అచ్చ రవీందర్, కంది శంకర్, భీమరా లక్ష్మణ్, గర్ధాస్ సతీష్, బుర్ర శ్రీనివాస్, నక్క రాజేందర్, గొల్లపల్లి సధాచారి, గుళ్ళ రాజు, తులాఇల వెంకటేష్, గోలి ప్రాతినవ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# భరోసా కేంద్రం తనిఖీ చేసిన సిపి గౌష్ ఆలం

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:

కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం బుధవారం కొత్తపల్లిలోని భరోసా కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. తెలంగాణ పోలీస్ శాఖలోని ఉమెన్ సేఫ్టీ వింగ్ ఆధ్వర్యంలో గత డిసెంబర్ నెలలో ప్రారంభమైన ఈ కేంద్రం పనితీరును, బాధితులకు అందిస్తున్న సేవలను ఆయన అడిగి



తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సిపి కేంద్రంలోని సిబ్బందితో మాట్లాడి, రికార్డులను పరిశీలించి, వాటిని సక్రమంగా నిర్వహించాలని సూచించారు. బాధితులకు భరోసా కేంద్రంలో అందించే సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. కేసుల వివరాలను పరిశీలించిన ఆయన, నిందితులకు శిక్షలు పడేలా కృషి చేయాలని, బాధితులకు నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం మాట్లాడుతూ, లైంగిక వేధింపులకు గురైన మహిళలు, పిల్లలకు పోలీస్ స్టేషన్లు, ఆసుపత్రులకు దూరంగా సురక్షితమైన వాతావరణంలో చేయూత అందించేందుకే తెలంగాణ రాష్ట్ర పోలీసుశాఖ, ఉమెన్ సేఫ్టీ వింగ్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని కమిషనరేట్ , జిల్లాల్లో ఈ భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసిందన్నారు. బాధితులకు సేవలందించడంలో భరోసా కేంద్రాల ఏర్పాటు మంచి సత్ఫలితాలనిస్తోందని, లైంగిక వేధింపుల కేసుల్లో శిక్షల శాతం పెరిగిందని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ మాధవి, ఇన్స్పెక్టర్ శ్రీలత, ఎస్సై అనూష తదితర సభ్యులు పాల్గొన్నారు.

# చెత్తను మూడు పద్దతుల్లో వేరు చేయాలి

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:

ఇంట్లో ఉత్పత్తి అయ్యే చెత్తను మూడు పద్దతుల్లో వేరు చేయాలని మున్సిపల్ కమీషనర్ చాహాత్ బాజ్ పాయ్ అన్నారు. కరీంనగర్ నగరపాలక సంస్థ పారిశుధ్య కార్యక్రమంలో భాగంగా బుధవారం 12 వ డివిజన్ భగత్ నగర్ లో కమీషనర్ పర్యటించారు. పలు కాలనీల్లో పాదయాత్ర చేసి... పారిశుధ్య పనులను తనిఖీ చేసి, పరిశీలించారు. చెత్త కలెక్షన్ పాయిట్లను తనిఖీ చేసి... పరిశుభ్రత పనుల పై పారిశుధ్య విభాగం అధికారులు, కార్మికులకు సలహాలు సూచనలు చేసి ఆదేశాలు జారీ చేశారు. అనంతరం నగరపాలక సంస్థ స్వచ్ఛ సర్వేక్షన్, పారిశుధ్యంలో భాగంగా భగత్ నగర్ శివాలయం వద్ద పలు అపార్టుమెంట్ల ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. పర్యావరణ పరిరక్షణ నేపథ్యంలో అపారుమెంట్లలో నివాసం ఉంటున్న ప్రజలకు తడి, పొడి చెత్త వేరుచేయడం,చెత్తను ప్రాసెస్ చేసి...డంపుయార్డుకు వెల్లకుండ తగ్గించడం, ప్లాస్టిక్ ను నివారించడం, చెత్త ద్వారా లాభ నష్టాలు, అనారోగ్య సమస్యలు తదితర అంశాలపై కమీషనర్ ప్రజలకు అవగాహన కల్పించారు. ఉత్పత్తి అయ్యే చెత్తను సెక్రిగేషన్ చేసే పద్దతులను స్వయంగా వివరించారు. ప్లాస్టిక్ వాడకంతో చాలా అనారోగ్య సమస్యలు తలెత్తుతాయని వివరించారు. ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నివారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ స్వామీ, ప్రజలు పాల్గొన్నారు.



## దేశం కోసం ప్రాణాలర్పించిన గొప్ప నాయకుడు రాజీవ్ గాంధీ..

### ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి..

### రాజీవ్ గాంధీ విగ్రహానికి నివాళులు అర్పించిన ప్రణవ్

జమ్మికుంట (హుజూరాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:

భారతదేశం కోసం ఏనలేని సేవలు చేసి, తన ప్రాణాలను కూడా అర్పించిన గొప్ప నేత రాజీవ్ గాంధీ అని, వారు చేసిన సేవలు మరవలేనివని హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఒడితల ప్రణవ్ అన్నారు. బుధవారం రాజీవ్ గాంధీ 34వ వర్ధంతి సందర్భంగా హుజురాబాద్ పట్టణంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రణవ్ మాట్లాడుతూ దేశంలో నూతన విద్యావిధానాన్ని తీసుకువచ్చి, అందరికి విద్యను అందించారన్నారు. జవహర్ నవోదయ విద్యాలయాలను ప్రారంభించి ప్రతి ఒక్కరికి నాణ్యమైన విద్యను అందించేలా కృషి చేసారని, ఇప్పటికి టెక్నాలజీ వ్యవస్థ ముందుకు పోతుందన్నారు. దేవాలంలోని పరిశ్రమలకు రాయితీలను కల్పించి అనేక సంస్కరణలను తీసుకువచ్చారని ఆయన అన్నారు. రాజీవ్ గాంధీ చేసిన ఎన్నో సంక్షేమ పథకాలు, కార్యక్రమాలు ఎన్నటికి మరవలేనివని ప్రణవ్ అన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు పత్తి కృష్ణారెడ్డి, హుజురాబాద్ పట్టణ అధ్యక్షులు కిరణ్, మండల అధ్యక్షులు తిరుపతి, మహిళా అధ్యక్షులు పుల్ల రాధ, పుష్పలత, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రాజేశ్వరి స్వామి రెడ్డి, డైరెక్టర్లు హనుమాన్ దేవాలయ చైర్మన్ కొలిపాక శంకర్, డైరెక్టర్లు, మాజీ మున్సిపల్ చైర్మన్ వడ్లూరి విజయ్, చెల్పూర్ మాజీ సర్పంచ్ నేరెళ్ల మహేందర్‌గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సొల్లు బాబు, దశరథం, ఎస్సి సెల్ అధ్యక్షుడు రవీందర్, సోషల్ మీడియా ఇంచార్జి రాజు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## మాజీ ప్రధాని, దివంగత రాజీవ్ గాంధీ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయం

### -- ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:

మాజీ ప్రధాని దివంగత రాజీవ్ గాంధీ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయని కాంగ్రెస్ పార్టీ నాయకులు కొనియాడారు. బుధవారం జమ్మికుంట పట్టణంలోని గాంధీ చౌరస్తాలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సుంకరి రమేష్ ఆధ్వర్యంలో స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశ ఆరవ ప్రధానమంత్రిగా గాంధీ నెహ్రూ కుటుంబం నుంచి మూడవ వ్యక్తిగా 40 సంవత్సరాల వయసులో ప్రధానమంత్రి అయిన రాజీవ్ గాంధీ భారత ప్రధానమంత్రి పదవి నిర్వహించిన వారిలో అతిపిన్నవయస్కుడు అని తెలిపారు. శ్రీలంక దేశానికి చెందిన తమిళ తీవ్రవాదులు ఎల్టిటిఈ చేసిన మానవ బాంబు దాడిలో మృతి చెందాడని, అతని వర్ధంతి రోజైన మే 21 నాడు జాతీయ తీవ్రవాద వ్యతిరేక దినోత్సవంగా నిర్వహిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పరుశరామారావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మొలుగూరి సదయ్య, పిసిసి ప్రచార సభ్యులు సాయిని రవి, దేవస్థానం మాజీ చైర్మన్ దేశిని కోటి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాజేశ్వరరావు, మహిళా కాంగ్రెస్ పట్టణ అధ్యక్షురాలు పూదరి రేణుక శివకుమార్ గౌడ్, మండల కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు తోట స్వప్న, పిడుగు భాగ్యక్క, ముద్దమల్ల రవి, మంద అశోక్, యోజన కాంగ్రెస్ నాయకులు పంజాల అజయ్ గౌడ్, పోతుల శ్రీనివాస్, ఎండి. సజ్జు, పర్లపల్లి నాగరాజు, మైస మహేందర్, చిలువేరు రాజమౌళి, తిరుపతి, శ్రీనివాస్, ఆడెపు కిరణ్, దొడ్డే నవీన్, రాజ్ కుమార్, అశోక్, కలీం, అనిల్, సుధాకర్, మొగిలి తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా రామాలయ ధ్వజస్తంభ ప్రతిష్ఠ కార్యక్రమం

హుజూరాబాద్ టౌన్, ప్రభాత వార్త:

హుజురాబాద్ పట్టణంలో పాతవాడలో గల శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో ధ్వజస్తంభ ప్రతిష్ఠ, ఉత్సవ విగ్రహాల ప్రతిష్ఠ కార్యక్రమం బుధవారం వేద పండితులు ఆగమ శాస్త్ర ప్రకారం సాంప్రదాయ బద్ధంగా భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. ప్రతిష్ఠను పురస్కరించుకొని బుధవారం దేవాలయంలో ఉదయం స్వామి వారికి పంచామృత అభిషేకం, యాగశాల ప్రవేశం, వాస్తు పూజ కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం ఉత్సవ విగ్రహాలకు, ధ్వజస్తంభానికి జలవివాసం, క్షీరదివాసం కార్యక్రమను శాస్త్రోత్తంగా వేద పండితులు చెరుకుపల్లి శ్రీధరాచార్యులు, రామాచార్యులు, రాఘవాచార్యులు, నిఖిలాచార్యులు, లిఖిలాచార్యులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో చలువ పందిర్లు వేసి యాగశాలను నిర్మించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు, అన్న ప్రసాదాలు సమర్పించారు. అలాగే హుజురాబాద్ పట్టణంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో ధ్వజస్తంభ ప్రతిష్ఠ ఉత్సవ విగ్రహాల ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొనడానికి ఈనెల 22వ తేది గురువారం రోజు శ్రీ శ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి రానున్నారు. ఈ సందర్భంగా రామాలయంలో విమాన శిఖర ప్రతిష్ఠాపన మహోత్సవం జరుగునని, ఈ కార్యక్రమంలో చిన్న జీయర్ స్వామి వారు పాల్గొని అనంతరం భక్తులకు మంగళాశీస్సులు అందించనున్నారు. స్వామి వారి రాక సందర్భంగా హుజురాబాద్ పట్టణంలో ప్రత్యేక ఏర్పాట్లను చేశారు. దేవాలయాన్ని రంగురంగుల దీపాలతో అలంకరింపజేశారు. స్వాగత తోరణాలు ఏర్పాటు చేశారు. మున్సిపల్ అధికారులు పారిశుద్ధం కై ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. భక్తులకు అన్నదానం నిర్వహిస్తున్నారని ఆలయ చైర్మన్ క్యాస చక్రధర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటి సభ్యులు ఆకుల సదానందం, బుర్ర నటరాజ్, గట్టు మహదేవ్, కాసార్ల శ్రీహరి, యతిపతి అరుణ్ కుమార్, ఆకినపల్లి శ్రవణ్, క్యాస కమల్ కుమార్, చిదురల నాగరాజు, కరుణ శ్రీ కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.




## సిపిఐ మహాసభలు.... 100 సంవత్సరాల సంబరాలు

కమలాపూర్, ప్రభాత వార్త:

భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా జిల్లాలో సిపిఐ మహాసభలు జరుగుతున్నాయి. ఈ మహాసభల సందర్భంగా జిల్లాలోని 13 మండల కేంద్రాల నుండి ప్రతినిధులు పాల్గొంటున్నారు. రెండు రోజుల పాటు జరిగే మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ బుధవారం కమలాపూర్ మండల కేంద్రంలో సిపిఐ హన్మకొండ జిల్లా జీప్ జాత కళాకారులు కళాకృత్యాలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి నకీర్త ఓదెలు మాట్లాడుతూ పార్టీ స్వతంత్ర పోరాటంలో చేసిన త్యాగాలు, పేదల హక్కుల సాధన కోసం చేసిన కృషిని గుర్తు చేశారు. భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమానికి పార్టీ చేసిన కృషిని, పేదల హక్కుల కోసం చేసిన పోరాటాలను ఎత్తిచూపారు. భూ సంస్కరణలను అమలు చేయడానికి, రైతులకు సహాయాన్ని అందించడానికి వ్యవసాయ కార్మికులకు మెరుగైన పని పరిస్థితుల కోసం వాదించడానికి పార్టీ చేసిన ప్రయత్నాలు కూడా వివరించి చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కు రాజు గౌడ్, సిపిఐ మండల సహాయ కార్యదర్శి గోలే మహేందర్, కొట్టపాక రవీందర్, రవన్న, కళాకారులు పాల్గొన్నారు.



# హుజూరాబాద వార్త



## పంట మార్పిడి పాటించండి....

### సుస్థిర ఆదాయాన్ని పొందండి

### -- రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు

బోయినిపల్లి, ప్రభాత వార్త:

బోయినిపల్లి మండల కేంద్రంలో రైతులకు మేలైన సాగు పద్ధతులపై అవగాహన కల్పించడంతో పాటు వానాకాలం సాగుకు రైతులను సమాయత్తం చేసేందుకు ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో గల జిల్లా ఏరువాక కేంద్రం కరీంనగర్ వారి ఆధ్వర్యంలో వ్యవసాయ శాఖ బోయినిపల్లి వారితో కలిసి రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే వినూత్న కార్యక్రమాన్ని బుధవారం బోయినిపల్లి మండలములో గల రైతువేదిక నందు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్ డా.కె. మదన్ మోహన్ రెడ్డి ఈ రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే కార్యక్రమాన్ని



ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం వారు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్నారని, అందులో భాగంగా రైతులను వచ్చే వానకాలం సాగుకు సమాయత్తం చేసే అంశాలపై చర్చించడం జరుగుతుందని తెలిపారు. అలాగే రైతులందరూ పంట మార్పిడి పాటిస్తూ అధిక దిగుబడులు పొందాలని కోరారు. ఈ కార్యమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన వ్యవసాయ సహ సంచాలకులు, వేములవాడ డివిజన్ రామారావు మాట్లాడుతూ..... రైతులందరూ యూరియా వాడకాన్ని తగ్గించి, సమగ్ర నీటి యాజమాన్య పద్ధతులను వాడి అధిక దిగుబడులు పొందాలని సూచించారు. అలాగే రాబోవు నెల రోజుల పాటు జిల్లాలో వివిధ గ్రామాలలో జరిగే ఈ రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని రైతులందరూ వినియోగించుకోవాలని కోరారు. అలాగే ఈ కార్యక్రమానికి విచ్చేసిన జిల్లా ఏరువాక కేంద్రం, కరీంనగర్ శాస్త్రవేత్తలు, రావేప్ విద్యార్థినులు ఈ రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమంలో ముఖ్యంగా ఆరు సూత్రాలైన తక్కువ యూరియా వాడండి..... సాగు ఖర్చుని తగ్గించండి..... అవసరం మేరకు రసాయనాలను వినియోగించండి..... నేల తల్లి ఆరోగ్యాన్ని కాపాడండని అన్నారు. రశీదులను భద్రపరిచి కష్టకాలంలో నష్ట పరిహారాన్ని పొందండని, సాగు నీటిని ఆదా చేయండి భావి తరాలకు అందించండి, పంట మార్పిడి పాటించండి సుస్థిర ఆదాయాన్ని పొందండి, చెట్లను పెంచండి.... పర్యావరణాన్ని కాపాడండి అనే అంశాలను రైతులకు వివరంగా తెలిపారు. తదుపరి రైతులు అడిగిన ప్రశ్నలకు అధికారులు సమాధానాలు తెలియజేశారు. అలాగే పైన తెలిపిన ఆరు అంశాలను పాటిస్తామని రైతులందరూ అధికారులతో కలిసి ప్రతిజ్ఞ చేశారు. మండల వ్యవసాయ అధికారిని ప్రణీత ఫార్మర్ రిజిస్ట్రీ యొక్క ముఖ్య ఉద్దేశాన్ని తెలుపుతూ రైతులతో రిజిస్ట్రేషన్ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జిల్లా వేములవాడ డివిజన్ వ్యవసాయ సహ సంచాలకులు రామారావు, జిల్లా ఏరువాక కేంద్రం కరీంనగర్ కోఆర్డినేటర్ డా.కె. మదన్ మోహన్ రెడ్డి, శాస్త్రవేత్త డా.ఏం. రాజేంద్ర ప్రసాద్, మండల వ్యవసాయ అధికారి ప్రణీత, మండల పశు వైద్య అధికారి శ్రీ. సతీష్, వ్యవసాయ విస్తరణ అధికారులు శ్రీదేవి, లక్ష్మణ్, రావేప్, విద్యార్థినులు, ఉత్తమ రైతులు పాల్గొన్నారు.

## యువత డ్రగ్స్ కు అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకోవద్దు

### -- జమ్మికుంట ఎస్ఐ శేఖర్ రెడ్డి

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:

యువత, విద్యార్థులు డ్రగ్స్ కు అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని జమ్మికుంట ఎస్ఐ శేఖర్ రెడ్డి అన్నారు. బుధవారం జమ్మికుంట పట్టణంలోని పద్మశాలి భవన్ లో డ్రగ్స్ పై విద్యార్థుల తల్లిదండ్రులతో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ శేఖర్ రెడ్డి మాట్లాడుతూ నేటి యువత, విద్యార్థులు డ్రగ్స్, మత్తు పదార్థాలకు అలవాటు పడి చెడు అలవాట్లకు లోనై తమ భావి భారత జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ఆయన తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లల నడవడికను వారి అలవాట్లను గమనిస్తూ ఉండాలని వారి ప్రవర్తనలో ఏమైనా మార్పులు చోటు చేసుకుంటే మందలించి సక్రమమైన మార్గంలో పెట్టాలని ఎస్ఐ సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ శేఖర్ రెడ్డి తో పాటు పోలీసు సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# అనుమతులు లేకుండా వెలిసిన షటర్లు

**మున్సిపల్ ఆదాయానికి భారీగా నష్టం**

**రాజీవ్ రహదారిపైనే దుకాణాలు**

**ప్రమాదాలకు నిలయంగా మారిన మూలమలుపు**

**తొలగించాలని పలువురు డిమాండ్**

సుల్తానాబాద్ ప్రభాతవార్త:

సుల్తానాబాద్ రాజీవ్ రహదారిని ఆనుకుని ఎలాంటి అనుమతులు లేకుండా షెటర్లు వెలిసాయి. దీంతో మున్సిపల్ ఆదాయానికి భారీగా నష్టం ఏర్పడుతున్నప్పటికీ మున్సిపల్ అధికారులు మాత్రం చూసి చూడనట్టు వ్యవహరించడం కొసమెరుపు. సుల్తానాబాద్ రాజీవ్ రహదారి నిత్యం రద్దీగా ఉండి ప్రజలతోపాటు వాహనాల రవాణా ఎక్కువగా జరుగుతుంటుంది. పట్టణంలోని కూరగాయల మార్కెట్ ఎదురుగా రాజీవ్ రహదారిని ఆనుకొని పలు హోటల్లు, చికెన్ సెంటర్లు, కటింగ్ షాపు, తదితర దుకాణాలు రహదారిపైనే ఇష్టానుసారంగా ఏర్పాటు చేసి నడిపిస్తున్నారు. నిత్యం రద్దీగా ఉండడంతో ప్రయాణికులకు, వాహనదారులు తీవ్ర ఇబ్బం దులను ఎదుర్కొంటున్నారు. రోడ్డుపైనే చికెన్ సెంటర్ జాలీలు, బైక్ పార్కింగ్ లు, హోటల్లు, ఏర్పాటు చేయడంతో ప్రజలు వాహనదారులు అనేక ఇబ్బందులకు లోనై మూలమలుపు వద్ద ఎన్నో ప్రమాదాలు జరుగుతున్నాయి. గతంలో ఇదే మూలమలుపు వద్ద ప్రమాదాలు జరిగి ప్రాణాలు గాలిలో కలిసిపోయిన సంఘటనలు సైతం ఉన్నాయి. ఐనప్పటికీ ఇటు పోలీసు




యంత్రాంగం, మున్సిపల్ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించి పట్టించుకోకపోవడం పై ప్రజలు మండిపడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత మున్సిపల్ అధికారులు అనుమతులు లేని షెటర్లను తొలగించి రాజీవ్ రహదారి పైన ఏర్పాటు చేసిన దుకాణాలను తొలగించే విధంగా చర్యలు తీసుకొని మూల మలుపు వద్ద ప్రమాదాలు జరగకుండా చూడాలని పోలీసులను, మున్సిపల్ అధికారులను ప్రజలు కోరుతున్నారు.

## ప్రజల పక్షాన నిలబడే వారి మీద బిజెపి, ఆర్ఎస్ఎస్ ప్రభుత్వం అంతర్యుద్ధం

**సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా**

**కరీంనగర్ ఉమ్మడి జిల్లా కమిటీ**

గోదావరిఖని, ప్రభాతవార్త:

దేశ పౌరుల మీద, ప్రజల తరఫున నిలబడే వారి మీద ఒక విధానం గా చేసుకొని బిజెపి, ఆర్ఎస్ఎస్ ప్రభుత్వం అంతర్యుద్ధం చేస్తుందని సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా కరీంనగర్ ఉమ్మడి జిల్లా కమిటీ కార్యదర్శులు జూపాక శ్రీనివాస్, గుజ్జుల సత్యనారాయణ రెడ్డి, పెద్దపల్లి డివిజన్ కార్యదర్శి తోకల రమేష్ ఒక సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. ఛత్తీస్ ఘడ్ రాష్ట్రం నారాయణపూర్ జిల్లా మాడ్ అడవుల్లో కేంద్ర, రాష్ట్ర ప్రత్యేక బలగాలు పెద్ద ఎత్తున చుట్టుముట్టి మావోయిస్టు పార్టీ నేతలను, గెరిల్లా దళ సభ్యులను 80 మందిని ఎన్కౌంటర్ చంపినట్లు వార్తలు వచ్చాయని, మృతులలో మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావు ఉన్నట్లు ప్రచారం జరుగుతుందని, మృతుల వివరాలను పోలీస్ అధికారులు ప్రకటించాల్సి ఉందని తెలిపారు. పదుల సంఖ్యలో ఇలా చుట్టుముట్టి కాల్చి చంపడం ఆనవా యతిగా మారిందని, ఇప్పటికే సంవత్సర కాలంలో 500 మందిని చంపేశారని, అందులో అమా యకులు, సాధారణ ఆదివాసులు కూడా ఉన్నారని తెలిపారు. ఈ నరమేధం ఆపాలని పౌర సమాజం కోరు తుందని, పౌర సమాజ విజ్ఞప్తిని, శాంతి యుత చర్చలకు సిద్ధం అన్న మావోయిస్టు పార్టీ ప్రతిపాదనను కనీసం పట్టించుకోవడం లేదని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఫాసిస్ట్ విధానాన్నే అమలు జరుపుతుందని, ఇప్పటికైనా మధ్య భారతంలో జరిగే నరమేధాన్ని ఆపాలని అన్నారు. రక్తపు చేరులతో, పచ్చటి అడవిని, అదివాసి ప్రాంతాలను ధ్వంసం చేయ వద్దని, ఆదానీ, అంబానీ, ఇతర విదేశీ, స్వదేశీ కార్పొరేట్ కంపెనీల ధన దాహం కోసం బీజేపీ సర్కార్ ప్రజలను, ప్రజా నాయకులను చంపడం ఆపాలని డిమాండ్ చేశారు. మొత్తం ఎన్ కౌంటర్ హత్యలపై సుప్రీమ్ కోర్టు జోక్యం చేసుకొని న్యాయ విచారణ జరపాలని సీపీఐ (ఎంఎల్) ప్రజా పంథా తరపున కోరారు.



## కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని కలిసిన ఆల్ ఇండియా కోల్ పెన్షనర్స్ అసోసియేషన్ ప్రతినిధులు

గోదావరిఖని, ప్రభాతవార్త:



బొగ్గు గని కార్మిక పెన్షనర్ల సమస్యలను పరిష్కరించాలని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డిని ఆల్ ఇండియా కోల్ పెన్షనర్స్ అసోసియేషన్ ప్రతినిధులు డాక్టర్ బికె.శ్రీవాస్తవ్, పికె.సింగ్ రాథోడ్ మంగళవారం న్యూఢిల్లీలోని శాస్త్రి భవన్‌లో కలిసి కోరినట్లు ఆల్ ఇండియా కోల్ పెన్షనర్స్ అసోసియేషన్ హైదరాబాద్ శాఖ కన్వీనర్లు దండంరాజు రామచందర్ రావు,ఆళవందార్ వేణు మాధవ్ ఒక సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. బొగ్గు రంగంలో పెన్షనర్ల దుస్థితి, వేగవంతమైన సంస్కరణల ఆవశ్యకత గురించి ఆయనకు వివరించారని, తక్కువ పెన్షన్‌తో బతికే బొగ్గు పెన్షనర్ల బాధలను మంత్రికి వివరించడంతోపాటు కోల్ ఇండియా, సింగరేణి పెన్షనర్లను వేధిస్తున్న సమస్యలను, చాలా కాలం క్రితం ఉద్యోగ విరమణ పొందిన వారి దయనీయ స్థితిని పరిష్కరించడానికి జోక్యం చేసుకోవాలని అసోసియేషన్ ప్రతినిధులు అభ్యర్థించారని వారు తెలిపారు. ప్రస్తుత పెన్షన్ సరిపోక పెన్షనర్లు ఆకలితో అలమటిస్తున్న దుస్థితి, పెన్షన్‌ను పెంచడానికి వేగవంతమైన సంస్కరణల కోసం జోక్యం చేసుకోవాలని కోరారని, ఇందుకు మంత్రి సానుకూలంగా స్పందించారని తెలియజేస్తూ వారు హర్షం ప్రకటించారు.

## ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు

సుల్తానాబాద్, ప్రభాతవార్త:



మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని పట్టణంలోని నెహ్రూ విగ్రహం వద్ద రాజీవ్ గాంధీ చిత్రపటానికి స్థానిక నాయకులతో కలిసి పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గౌరవ ఎమ్మెల్యే మాట్లాడుతూరాజీవ్ గాంధీ ప్రధానిగా ఉన్నప్పుడు గ్రామాల అభివృద్ధి కోసం నేరుగా కేంద్రం నుండి నిధులు గ్రామపంచాయతీలలో జమ చేసి పల్లెల అభివృద్ధికి శ్రీకారం చుట్టారని అన్నారు. దేశంలో టెక్నాలజీని ప్రవేశపెట్టిన ఘనత రాజీవ్ గాంధీకే దక్కుతుందన్నారు. ఏఐసిసి అగ్రనేత రాహుల్ గాంధీని ప్రధానిగా చేసి రాజీవ్ గాంధీకి ఘన నివాళులు అర్పించే సమయం ఆసన్నమైందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, చిలుక సతీష్, వేగోళం అబ్బయ్య గౌడ్, బిరుదు కృష్ణ, ముస్త్యాల రవీందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆలయంలో చోరీకి పాల్పడ్డ నిందితునికి ఏడు నెలల జైలు శిక్ష

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల ధరూర్ క్యాంప్ కోదండ రామాలయంలో17 అక్టోబర్ 2024 రోజు చొరబడి హుండీ లో నుండి రూ 4 000 దొంగిలించి చోరీకి పాల్పడ్డ జగిత్యాల మండలం రూరల్ తాటిపల్లికి చెందిన వద్లూరి నాగరాజుకు ఏడు నెలల జైలు శిక్ష, రూ 100 జరిమానా విధిస్తూ జగిత్యాల ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ శ్రీనిజ కోయిల్కార్ తీర్పు చెప్పారు.

# పెద్దపల్లి వార్త

## జీవితాన్ని అంకితం చేసిన మహానీయుడు రాజీవ్ గాంధీ

గోదావరిఖని, ప్రభాతవార్త:




దేశానికి తన జీవితాన్ని అంకితం చేసిన మహానీయుడు మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ అని ఐఎన్‌టియుసి సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ధర్మపురి అన్నారు. ఐఎన్‌టియుసి ఆర్జీ 1 వైస్ ప్రెసిడెంట్ సదానందం ఆధ్వర్యంలో భారత మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతిని గోదావరిఖనిలోని జనక్ భవన్‌లో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ చిత్ర పటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాజీవ్ గాంధీ ఆధునిక భారత దేశ నిర్మాణానికి పునాది వేసిన దూరదృష్టి పర్కుడెన నాయకుడని, ఆయన తీసుకున్న నిర్ణయాలు సాంకేతికత, విద్య, సమాచార రంగాల్లో దేశాన్ని ముందుకు నడిపించాయని అన్నారు. ముఖ్యంగా ఐటి రంగంలో ఆయన చూపిన దూరదృష్టి కారణంగానే నేడు భారత్ డిజిటల్ ప్రపంచంలో అగ్రస్థానంలో నిలుస్తోందని అని అన్నారు. రాజీవ్ గాంధీ ఆశయ దిశగా ప్రతీ ఒక్కరూ ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వికాస్ కుమార్ యాదవ్, వడ్డెపల్లి దాస్, ఆంజనేయులు, మంద రమేష్, తాటి రాజయ్య, గడ్డం వెంకటేశ్వర్లు, బర్ల మనోహర్ తదితరులున్నారు.

## సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సంఘంలో చేరికలు

గోదావరిఖని, ప్రభాతవార్త:



సింగరేణి ఆర్జీ 1 పరిధిలోని సెక్టార్ 2లో పని చేస్తున్న సివిల్ కాంట్రాక్టు కార్మికులు 20 మంది సిఐటియు అనుబంధ సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సంఘంలో చేరారు. బుధవారం సంఘం రాష్ట్ర కార్యదర్శి వేల్పుల కుమారస్వామి, గోదావరిఖని పట్టణ కార్యదర్శి ఎం.సారయ్య సంఘంలో చేరిన కార్మికులకు కండువాలు కప్పి సంఘంలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర కార్యదర్శి వేల్పుల కుమారస్వామి మాట్లాడుతూ సింగరేణిలో పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సిఐటియు సమరశీల పోరాటాలు నిర్వహిస్తుందని అన్నారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సిఐటియు చేస్తున్న పోరాటాలకు ఆకర్షితులై సంఘంలో చేరిన సివిల్ కాంట్రాక్టు కార్మికులకు అభినందనలు తెలియజేశారు. భవిష్యత్తులో కార్మికుల సమస్యల పరిష్కారానికై జరిగే పోరాటాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా సిఎంపిఎఫ్ సమస్య కార్మికులను తీవ్రంగా కలచివేస్తుందని అన్నారు. వెంటనే ఈ సమస్య పరిష్కారానికి సింగరేణి యాజమాన్యం చొరవ చూపాలని, సమస్యను పరిష్కరించాలని, లేని పక్షంలో ఆందోళనలు ఉద్భృతం చేస్తామని అన్నారు. సంఘంలో చేరిన వారిలో నీరటి వేణు, చలిగంటి శంకర్, శ్రీపెల్లి వీరచారి, జూపాక సాగర్, సరిగొమ్ముల మధు, పొన్నం విజయ్, సంగెం శేఖర్, రాసమల్ల గౌరీ, తంగల్లపల్లి రాజేష్, ఒర్సు అనిల్, నసుపురి సత్యం, గొడిసెల కమలాకర్, లింగబత్తుల శ్రీను, దుస్సా సారయ్య, బక్కతట్ల వెంకటేష్, పెరుక భాస్కర్ ఉన్నారు.

# మార్కండేయ ఆలయంలో అహల్యబాయి జయంతి వేడుకలు

**దేశం,ధర్మం కోసం పోరాడిన వారి చరిత్రను భవితరాలకు అందించాలి**

**అహల్యబాయి జయంతి ఉత్సవాల కమిటీ జిల్లా కన్వీనర్ మర్రిపెల్లి సత్యమ్**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా కేంద్రంలోని మార్కండేయ ఆలయంలో పుణ్యశ్లోక, లోకమాత, రాజమాత రాణి అహల్యబాయి హోల్కర్ జయంతి ఉత్సవాలలో భాగంగా మహాహారతి ఇచ్చి ఘనంగానిర్వహించారు. ఈసందర్భంగా అహల్య బాయి జయంతి ఉత్సవాల కమిటీ జిల్లా కన్వీనర్ బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్ మాట్లాడుతూ అహల్యబాయి బాల్యం నుండే గొప్ప శివ భక్తురాలని ఆమె భక్తికి మెచ్చి ఎనిమిదేళ్ల వయసులోనే ఇండోర్ రాజు అయిన మల్హార్ రావు హోల్కర్ అహల్యబాయి తండ్రిని ఒప్పించి తన కొడుకు అయిన ఖండేరావుతో వివాహం జరిపించారని అన్నారు. ఒక గొర్రెల కాపరి కుటుంబంలో పుట్టిన అహల్యబాయి పెళ్లి తర్వాత అనతికాలంలోనే భర్తను, మామను, కొడుకును కోల్పోయిన పట్టువదలని విక్రమా ర్కుడిలా ఇంతింతై వటుడింతై అన్నట్లుగా రాజ్యాధికారం చేతబూని స్వయంగా 500 మంది మహిళలతో సైన్యం ఏర్పాటు చేసుకొని శత్రువులపై పోరాడి తన సంస్థానాన్ని సురక్షితంగా పాలించిన గొప్ప యోధురాలు అని అన్నారు. మొఘలుల చేత ధ్వంసం చేయబడ్డ దేవాలయలైనా కాశి, మథుర, అయోధ్య, పూరి జగన్నాథ్, శ్రీశైలం, వైద్యనాథ్, కేదారినాథ్, త్రయంబకేశ్వర్ లాంటి 157 దేవాలయాలను ధార్మికమైన దాత్రుత్వంతో సొంతడబ్బుతో పునరుద్ధరించి హిందుత్వం పట్ల, సనాతన ధర్మం పట్ల తనకున్న చిత్తశుద్ధిని చాటుకున్నారని అన్నారు. అంతేకాకుండ కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు అటక్ నుంచి కటక్ వరకు జీర్ణోద్ధరణకు గురైన వందలాది గుళ్లను పునర్ని ర్మించారని భక్తుల సౌకర్యార్థం ధర్మశాలలు నిర్మించారని నివాస ప్రాంతాలకు దూరంగా ఉన్న ఆలయాలకు భక్తులు నడవడానికి వీలుగా రోడ్లను నిర్మంచారని అన్నారు. ఇలాంటి చరిత్ర కలిగిన భారతదేశ రాణుల, రాజుల చరిత్రను బావితరాలకు తెలియనీయకుండా భారతీయ సనాతన ధర్మాన్ని మరుగున పడేసేందుకు స్వాతంత్ర్యనంతరం వరుసగా అయిదు పర్యాయాలు కాంగ్రెస్, కమ్యూనిస్ట్ భావజాలం ఉన్నవారిని విద్యా మంత్రులుగా చేసి భారతీయుల అసలైన చరిత్రను భ్రష్టు పట్టించి అక్బర్, బాబర్, అలెగ్జాండర్ ల చరిత్రను మాత్రమే పాఠ్యపుస్తకాల్లో చేర్చి భారతీయ విద్యార్థుల మస్తకంలోకి పుస్తకం రూపంలో ప్రాథమిక దశనుండే విషం ఎక్కించారని అయినా భారతీయ జీవన విధానం, సనాతన దర్మాన్ని అంతం చేయలేకపోయారని దానికి స్ఫూర్తి అహల్య బాయి లాంటి వారియొక్క కృషి, పట్టుదల, పరిపాలన విధానమే కారణం అని అన్నారు. నరేంద్ర మోదీ కూడ రాణి అహల్య బాయిని స్ఫూర్తిగా తీసుకొని అమెరికా, లండన్, సౌదీ, దుబాయ్ ఇతర దేశాలలో గుళ్ళు నిర్మించారని అదే స్ఫూర్తితో ఆపరేషన్ సిందూర్ పేరుతో సోఫియా ఖురేషి, వ్యోమిక సింగ్ లు పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదులను మట్టి కరిపించారని అన్నారు. రానున్న నూతన విద్యావిధానంలో భారతదేశ వీరుల చరిత్రను పాఠ్యపుస్తకాల్లో పాఠ్యంశాలుగా చేర్చి భావితరాలకు భారతీయుల గొప్పతనాన్ని తెలియజెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అనంతరం ప్రసాదం వితరణ చేశారు. ఈకార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నలువాల తిరుపతి కమిటీ సభ్యులు సంబారి కళావతి, దురిశెట్టి మమత బిజెపి జగిత్యాల పట్టణ అధ్యక్షులు కొక్కు గంగాధర్, జిల్లా నాయకులు సుంకేటి దశరథరెడ్డి, జంబర్తి దివాకర్, కస్తూరి సత్యం, జున్ను రాజేందర్, ఆముద రాజు, కౌడ్ వెంకటి సింగం పద్మ, పుష్ప, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# చొప్పదండి వార్త



## విద్యార్థులకు నూతన మెలకువలతో పాఠాలు బోధించాలి

మల్యాల, ప్రభాతవార్త:



రానున్న విద్యా సంవత్సరంలో విద్యార్థులకు నూతన మె లకువలతో పాఠాలు బోధించాలని జగిత్యాల జిల్లా విద్యాధికారి రాము అన్నారు, బుధవారం మల్యాల ఎన్ఎస్వి పాఠశాలలో కెపాసిటీ బిల్డింగ్ అనే అంశంపై ఉపాధ్యాయులకు నిర్వహించిన శిక్షణ తరగతులను సందర్శించారు, శిక్షణ తో అనుభవాలతో రానున్న విద్యా సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలలపై తల్లిదండ్రులు, విద్యార్థులకు నమ్మకం పెరిగేలా ఉపాధ్యాయులు పాటుపడాలన్నారు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ని ఉపయోగించుకుని విద్యార్థులకు డిజిటల్ పాఠాలను బోధించి, పాఠశాలకు హాజరు శాతాన్ని పెంచేలా చర్యలు తీసుకోవాలన్నారు, కార్యక్రమంలో మల్యాల మండల విద్యాధికారి జయసింహారావు తోపాటు సి ఆర్ పి లు పాల్గొన్నారు.

## హిందూ ఏక్తా యాత్రను విజయవంతం చేద్దాం

**బిజెపి జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ**

చొప్పదండి ప్రభాత వార్త:



హనుమాన్ జయంతి రోజున హిందూ ఏక్తా యాత్రను కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో చేపడుతున్న ఏక్తా యాత్ర నువ్వు విజయవంతం చేయాలని బిజెపి జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ గౌడ్ అన్నారు ఈ మేరకు ఈనెల22 గురువారం నిర్వహించే ర్యాలీలో హిందూ బంధువులు, హిందూ సంఘాలు బిజెపి శ్రేణులు పాల్గొని విజయవంతం చేయాలని బీజేపీ జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పట్టణం లోని పలు ప్రాంతాల్లో, ఆటోలోకు వాల్ పోస్టర్లు అంటించిన అనంతరం మాట్లాడుతూ ప్రప్రదమంగా కరీంనగర్ లో పదేళ్ల క్రితం కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో ప్రారంభమైన హిందూ ఏక్తా యాత్రకు రాష్ట్రవ్యాప్తంగా ఎంతో గుర్తింపు, ప్రాధాన్యత వచ్చిందని తెలిపారు. ప్రతి ఏటా హనుమాన్ జయంతి రోజున కరీంనగర్ పట్టణంలో అత్యంత వైభవంగా నిర్వహిస్తున్న హిందూ ఏక్తాయాత్ర నేడు హిందువుల సంఘటిత శక్తి కి దిక్సూచిగా మారిందని ఆన్నారు. రేపు జరిగే ఈ యాత్ర మరింత వైభవంగా జరిగేలా తగిన ఏర్పాట్లు జరుగుతున్నాయని, కరీంనగర్ పట్టణంలోని వైశ్య భవన్ నుండి సాయంత్రం నాలుగు గంటలకు ప్రారంభమై పట్టణంలోని పుర వీధుల గుండా ఈ యాత్ర కొనసాగనున్నట్లు, రాజకీయాలకతీతంగా ప్రజలు, హిందూ ధర్మం గురించి ఆలోచించే సమాజం, యువత స్వచ్ఛందంగా యాత్రకు హాజరై విజయవంతం చేసి హిందువుల ఐక్యతను చాటి చెప్పాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు చిల్ల శ్రావణ్ నాయకులు బత్తిని ప్రశాంత్, మంచికట్ల మల్లేష్, జిట్ట కుమార్, తాడూరి రామకృష్ణ, కోటగిరి ప్రశాంత్, అర్థవెల్లి శ్రీనివాస్, సిరిపురం గంగారాం, సులువు సంతోష్, బొల్లం సాంబమూర్తి, కుమార్, మహేష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రిని కలిసిన అడాస్త్రా చైర్మన్ ముద్ద నరేందర్ గౌడ్

చొప్పదండి ప్రభాతవార్త:



చొప్పదండి పట్టణంలో నూతనంగా ప్రారంభించే అడాస్త్ర ఇంగ్లీష్ మీడియం పాఠశాల చైర్మన్ డాక్టర్ ముద్దం నరేందర్ గౌడ్ కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ను కలిశారు. ఈ మేరకు పాఠశాల ప్రారంభోత్సవానికి రావలసిందిగా బిజెపి జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ గౌడ్ తో కలిసి కేంద్ర హోంశాఖ సహాయం మంత్రిని ఆహ్వానించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాణ్యమైన విద్యాప్రమాణాలను అందించాలని సూచించారు.

## వివాహ వేడుకలో పాల్గొన్న సామాజికవేత్త తుడిలచ్చన్న

గంగాధర, ప్రభాత వార్త:



గంగాధర మండలం కేంద్రంలోని రామ్ కో సిటీ కేబుల్ నెట్వర్క్ దూసలక్ష్మీనారాయణ కూమార్తె వివాహ కార్యక్రమంలో పాల్గొన్న చొప్పదండి నియోజకవర్గ సామాజిక వేత్త తుడి లచ్చన్న హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో టి ఎల్ యువసేన సభ్యులు పాల్గొన్నారు .

## హిందూ ఏక్తా యాత్ర పోస్టర్ను ఆవిష్కరించిన భజన మండలి భక్తులు

చొప్పదండి ప్రభాతవార్త:



మండల పరిధిలోని గమ్లపూర్ గ్రామంలో భజన మండలి భక్తులు హిందూ ఏక్తా యాత్ర పోస్టర్ను ఆవిష్కరించినారు బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణ హాజరై మాట్లాడుతూ హనుమాన్ జయంతి సందర్భంగా కరీంనగర్ లోని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ నేతృత్వంలో నేడు సాయంత్రం నాలుగు గంటలకు కరీంనగర్ లోని వైశ్య భవన్ నుండి హనుమాన్ జయంతి ర్యాలీ కొనసాగుతుంది ర్యాలీకి పీఠాధిపతులు మరియు ఇతర రాష్ట్రాల నుండి కళాకారులు నృత్య కళాకారులు హాజరవుతారు కావున యాత్రలో పాల్గొని విజయవంతం చేయాలని హిందువుల ఐక్యత చాటాలని పిలుపునిచ్చారు హనుమాన్ భక్తులు కుల సంఘ నాయకులు మహిళలు మేధావులు భజన మండలి భక్తులు అభిమానులు ఎక్కువ సంఖ్యలో హాజరై హిందూ ఎక్తా యాత్రలు విజయవంతం చేయాలని మా యొక్క మనవి పోస్ట్ ఆవిష్కరించిన కార్యక్రమంలో విలాసాగరం అంజయ్య రామడుగు ప్రశాంత్ ఆమనగంటి మహేష్ పాలమకుల వెంకటేష్ చిర్ర మల్లేశం మునిగాల తిరుపతి కోట ప్రకాశ్ గుజ్జుల జగన్ రెడ్డి కంకణాల సంతోష్ రేవెల్లి మధు రాముడు ప్రవీణ్ కస్ప చంద్రమోళి తదితరులు పాల్గొన్నారు.

## 23 నుండి రాజీవ్ యువ వికాస ఇంటర్వ్యూలు

మల్యాల, ప్రభాతవార్త:

రాజీవ్ యువ వికాస పథకం ద్వారా స్వయం ఉపాధి వివిధ వ్యక్తిగత రుణాలు పొందుటకు గాను దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఈ నెల 23 నుండి28 వరకు మల్యాల మండల పరిషత్ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో స్వాతి తెలిపారు, ఉదయం 10 గంటల నుండి నిర్వహించే లబ్ధిదారుల ఎంపిక కు అభ్యర్థులు తాము దరఖాస్తు చేసుకున్న ఆన్లైన్ ఫారం, ఆధార్, రేషన్ కార్డు, కులం, ఆదాయం సర్టిఫికెట్ ,పాన్ కార్డు, బ్యాంకు పాస్ బుక్, విద్యార్హతల సర్టిఫికెట్లు, పాస్పోర్ట్ సైజ్ ఫోటోతో హాజరు కావాలని తెలిపారు, ఈనెల 23న ఈ బీసీ, మైనార్టీ, ఎస్ టి లకు, 24న ఎస్సీలకు, 26 నుండి 28 తేదీల వరకు బీసీల కార్పొరేషన్ ఆధ్వర్యంలో అభ్యర్థులకు ఇంటర్వ్యూ నిర్వహించడం జరుగుతుందని వివరించారు,

# సర్వేయి చెరువు కట్టకు గండి

- భయాందోళనలో వాహనదారులు
- మరమ్మత్తులు చేపట్టాలని కోరుతున్న గ్రామస్తులు



కొనరావుపేట, ప్రభాతవార్త: కొనరావుపేట మండలం నిజామాబాద్ గ్రామంలోని సర్వేయి కట్టకు గండిపడింది. దీంతో చెరువు కట్టపై నుంచి రాకపోకలు కొనసాగించే వాహనదారులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ చెరువు కట్ట నుంచి మండల కేంద్రానికి, నిజామాబాద్ నుంచి, ఇతరత్రా మండల గ్రామాల నుంచి నిత్యం వాహనదారులు వెళ్తుంటారు. ఈ చెరువు కట్టపై గండిపడటంతో ఎప్పుడు ఏమి జరుగుతుందోనని భయాందోళనకు గురవుతూ ప్రమాదపుటంచున ప్రయాణం చేస్తున్నారు. ప్రమాదం జరగక ముందే ప్రభుత్వం వెంటనే కట్టకు మరమ్మత్తులు చేయించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# పోచమ్మ బోనాల్లో పాల్గొన్న బిజెపి జిల్లా కౌన్సెల్ సభ్యుడు

వేములవాడ, ప్రభాతవార్త. వేములవాడ రూరల్ మండలం నూకలమర్రి గ్రామంలో మున్నూరు కాపుల ఆధ్వర్యంలో చేపట్టిన పోచమ్మ బోనాల కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు ఉప్పుల గౌతం ఆహ్వానం మేరకు బిజెపి జిల్లా కౌన్సెల్ సభ్యుడు జక్కుల తిరుపతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులతో కలిసి పోచమ్మ తల్లిని దర్శనం చేసుకున్నారు. అమ్మవారి దీవెనలతో రానున్న కాలంలో వర్షాలు అధికంగా పడి రైతులకు అధిక దిగుబడి రావాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని, రాబోయే రోజుల్లో రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి వచ్చేలా పోచమ్మ తల్లి దీవెనలు అందించాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు చెట్టిపల్లి రవి కిషోర్, గోపు ప్రవీణ్, దాసె తిరుపతి, మంద రాజేందర్, బిజెవైఎం మాజీ మండల అధ్యక్షులు జంగం వంశీ, సామోజీ గౌతం, బూత్ అధ్యక్షులు లింగంపల్లి కిషోర్, జంగం నరేష్, తోట శేఖర్, గొల్లపల్లి వెంకటేష్, లింగంపల్లి అనిల్, కొత్తపల్లి గంగాధర్, చెందనం కిషోర్, సామల రమేష్, వనపర్తి పర్శ రాములు, మూడరపు మహేందర్, శ్రీరామోజు శివ, గుగ్గిళ్ల పరశురాములు, నాగుల ప్రమోద్ తదితరులున్నారు.



# దేశానికి రాజీవ్ గాంధీ చేసిన సేవలు మరువలేనివి

- కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఫిరోజ్ పాషా

కొనరావుపేట, ప్రభాతవార్త. దేశానికి ప్రధానిగా రాజీవ్ గాంధీ చేసిన సేవలు మరువలేనివని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఫిరోజ్ పాషా అన్నారు. దేశ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతిని కొనరావుపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ మండల శాఖ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు రాజీవ్ గాంధీ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. దేశానికి ఆయన చేసిన సేవలను స్మరించి కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు చేపూరి గంగాధర్, మార్కెట్ డైరెక్టర్లు మాందాల లింబయ్య, ప్రభాకర్ రెడ్డి, అజీం పాషా, సింగల్ విండో డైరెక్టర్ రమేష్ రెడ్డి, యూత్ అధ్యక్షులు బండి ప్రభాకర్, నాయకులు బుర్ర రవీందర్, రవీందర్ రెడ్డి, లింబయ్య, బాయిని దేవరాజు, ప్రకాష్, రాస రవీందర్ తదితరులున్నారు.



## భూ భారతి ఆర్జీల పరిష్కార విధానాన్ని పరిశీలించిన సీసీఎల్ఏ ఐఏఎస్ మకరంద్

రుద్రంగి ప్రభాత వార్త:



తెలంగాణ ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూ భారతి రెవెన్యూ చట్టం అమలులో భాగంగా రుద్రంగి మండలంలో నిర్వహించిన రెవెన్యూసదస్సులో స్వీకరించిన ఆర్జీల పరిష్కార విధానాన్ని సీసీఎల్ఏ చీఫ్ కమీషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ ఐఏఎస్ మకరంద్ బుధవారం రోజున పరిశీలించారు. ఐఏఎస్మకరంద్ కు రెవెన్యూ అధికారులు పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మండల రెవెన్యూ అధికారులతో సమావేశం నిర్వహించి భూభారతి రెవెన్యూ సదస్సులో స్వీకరించిన ఆర్జీల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆర్జీలను ఎప్పటికప్పుడు ఆన్లైన్ చేయాలని ఆదికారులను ఆదేశించారు. ఆర్ ఓఆర్ చట్టం ప్రకారం ఆర్జీలను క్షేత్ర స్థాయిలో విచారణ జరిపి గడువులోగా సమస్య పరిష్కరించే విధంగా కృషి చేయాలని అధికారులకు సూచనలు, సలహాలు చేశారు.రైతులకు వారి భూములపై పూర్తి హక్కులను కల్పించేందుకు ప్రభుత్వం భూ భారతి చట్టం అమలు చేస్తుందని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో తాసీల్దార్ పుష్పలత, ఫైలెట్ ప్రాజెక్టు ఇంచార్జులు భూపతి, షరీఫ్, డీటీ మనోహర్, ఆర శ్యామ్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు ఐదు రోజుల వృత్యంతర శిక్షణ

కొనరావుపేట, ప్రభాతవార్త:



కొనరావుపేట మండలంలోని తెలంగాణ మోడల్ స్కూల్లో 74 మంది ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులకు 5 రోజుల వృత్యంతర శిక్షణను మండల విద్యాధికారి మురళీనాయక్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లల ఉజ్వల భవిష్యత్ నిర్మాణంలో ఉపాధ్యాయులు పునరంకితం కావాలని, పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్నారని, నాణ్యమైన చదువుల వల్ల మాత్రమే వారి జీవితాన్ని మార్చుకునే అవకాశం ఉంటుందని, కాబట్టి ప్రభుత్వ పాఠశాలల్లో మంచి నాణ్యమైన విద్య అందుతుందనే భరోసాను తల్లిదండ్రులకు కల్పించి, ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలని ఆకాంక్షించారు.

## వివాహ వేడుకల్లో చల్మెడ

చందుర్తి మే 21 ప్రభాతవార్త: చందుర్తి మండలం రామన్నపేట గ్రామానికి పోతరాజు ప్రశాంత్ వివాహం రామన్నపేటలో బుధవారం జరగగా వేడుకకు బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్చార్జ్ చల్మెడ లక్ష్మీ నరసింహారావు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఆయన వెంట మాజీ ఎంపీపీ చిలుక పెంటయ్య, మాజీ సర్పంచ్ దమ్ము అంజయ్య, నాయకులు బైర గొని రమేష్, బత్తుల కమలా కర్, పోతరాజు నగేష్, అజయ్ ఏరెడ్డి రాజిరెడ్డి లు ఉన్నారు.



# వేములవాడ వార్త

## ఘనంగా మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి

వేములవాడ రూరల్ ప్రభాతవార్త:



దేశ మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ 34వ వర్ధంతి వేములవాడ రూరల్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు మాట్లాడుతూ భారతదేశ 6వ ప్రధానమంత్రిగా , ఆనాడు యువ నాయకుడిగా దేశానికి కావలసిన మౌలిక సౌకర్యాల కల్పనలో, ప్రపంచ దేశాలతో పోటీపడే విధంగా భారతదేశాన్ని అన్ని రంగాలలో ముందుంచే క్రమంలో టెక్నాలజీ కంప్యూటర్స్, మొబైల్స్ నెట్వర్కింగ్ అనేకమైన శాస్త్ర సాంకేతికలను పరిచయం చేసిన ఘనుడని అన్నారుఈ కార్యక్రమంలో వేములవాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, మాజీ ఎంపీపీ రంగు వెంకటేష్ గౌడ్, యూత్ రూరల్ పార్టీ అధ్యక్షులు రోమాల ప్రవీణ్ కుమార్, ఎస్సీ సెల్ రూరల్ అధ్యక్షులు నేదురి రమేష్ ,మాజీ సర్పంచ్ పిట్టల వెంకటేష్ గ్రామ శాఖ అధ్యక్షులు గుడిసె శంకర్, నాయకులు విష్ణు ప్రవీణ్ వేల్పుల రాజు సుధీర్ కమలాకర్ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ గాంధీకి నివాళులు అర్పించిన కాంగ్రెస్ నాయకులు

రుద్రంగి ప్రభాత వార్త:



రుద్రంగి మండల కేంద్రంలోనిరాజీవ్ గాంధీ 34వ వర్ధంతి వేడుకలను బుధవారం రోజున రుద్రంగిలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు సామ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు పూలమాలవేసి నివాళులు అర్పించిన్నారు. దేశానికి ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వ్యవసాయ మార్కెట్ కమిటీ చెర్మెన్ చెలుకల తిరుపతి హాజరై మాట్లాడుతూ దేశంలో సాంకేతిక విప్లవానికి నాంది పలికింది రాజీవ్ గాంధీనే అన్నారు. అభివృద్ధి చెందుతున్న దేశాల సరసన భారత దేశాన్ని నిలిపిన ఘనత ఆయనదేనని గుర్తుచేశారు. దేశంలో బీదరికాన్ని పారద్రోలి సమసమాజ స్థాపనకు ఆయన చేసిన కృషి ఎప్పటికి మరవలేమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తర్రె లింగం, పల్లి గంగాదర్, ఇప్ప మహేష్, అక్కెనపెల్లి శ్రీనివాస్, అల్లూరి లచ్చిరెడ్డి, పల్లికొండ వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# హుస్సేన్ మియా వాగుపై హై లెవెల్ నూతన వంతెనకు శంకుస్థాపన

జూలపల్లి,ప్రభాతవార్త:



భూపాలపట్నం నుండి మేడారం వయా జూలపల్లి మండలంలోని పెద్దాపూర్,జూలపల్లి గ్రామంలో హుస్సేన్ మియా వాగుపై హై లెవల్ నూతన వంతెన నిర్మాణం కోసం 5 కోట్ల రూపాయల నిధులతో స్థానిక అధికారుల, నాయకులతో కలిసి పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ నెరవేర్చడం కోసం ప్రభుత్వాన్ని ఒప్పించి నూతన వంతెన నిర్మాణానికి శంకుస్థాపన చేసుకోవడం సంతోషకరమైన విషయమని అన్నారు. జూలపల్లిలో వర్షం వస్తే రాకపోకలకు అంతరాయం కలిగించే వంతెన గత ప్రభుత్వాలు నాయకులు చేయలేక పోయారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవతో జూలపల్లి, పెద్దాపూర్ ప్రజల రైతుల కోరిక మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం నుండి ఐదు కోట్ల రూపాయలతో నూతన బ్రిడ్జి నిర్మానించడం జరుగుతుందని అన్నారు.ఇది కరీంనగర్,పెద్దపల్లి జిల్లాలకు సంబంధించిన ప్రధానమైన వంతెన కాబట్టి ప్రజలు నిత్యం జూలపల్లి నుండి కరీంనగర్ వెళ్లే రహదారి కావడంతో జూలపల్లి ప్రజల కోరిక మేరకు నూతన వంతెన నిర్మాణం చేసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు. అలాగే కాకా వెంకటస్వామి విగ్రహం నుండి పోలీస్ స్టేషన్ వెళ్లే దారి వరకు డబల్ రోడ్డు నిర్మాణాన్ని త్వరలో చేపడతామని తెలిపారు. అలాగే రైతులు వడ్లను వర్షానికి తడవకుండా టార్పోలిన్ కవర్లను కప్పుకొని తమ ధాన్యాన్ని రక్షించుకోవాలని తెలిపారు.తన పర్యవేక్షణలో కొనుగోలు త్వరగా జరిగే విధంగా చర్యలు తీసుకుంటారని తెలిపారు.అలాగే రైతులు అనురాధకార్థలో నార్లు పోసి ముందస్తు వ్యవసాయ పద్ధతులను అనుసరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గండు సంజీవ్,దూళికట్ట సింగిల్ విండో చైర్మన్ పుల్లూరి వేణుగోపాల్ రావు,లోక జలపతి రెడ్డి,పోట్టాల శంకరయ్య,మార్కెట్ వైస్ చైర్మన్ కొమ్మ పోశాలు,సిరికొండ కొమురయ్య,బొజ్జ శ్రీనివాస్, గొట్టిముక్కల రవీందర్ రెడ్డి,బండి స్వామి,ఈర్ల స్వామి,ఆర్అండ్ బి ఈఈ భాను సింగ్,ఏఈ సింధూరి, బ్రిడ్జి కాంట్రాక్టర్ మల్క రాజేశం,కాంగ్రెస్పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# రామగుండం కమిషనరేట్‌కు మూడవ స్థానం

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:

క్యూఆర్ కోడ్, సిఎఫ్‌సి ద్వారా పోలీసు సేవలపై ప్రజల నుండి వచ్చిన మొత్తం అభిప్రాయాల ఆధారంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా డిజిపి ఆదేశాల మేరకు టాప్ 10 యూనిట్‌లను ఎంపికలో యూనిట్‌ల వారిగా రామగుండం పోలీస్ కమీషనరేట్ మూడవ స్థానం సాధించింది. అదేవిదంగా రాష్ట్ర వ్యాప్తంగా పోలీస్ స్టేషన్‌ల వారిగా టాప్ 10 ఎంపికలో పెద్దపల్లి జోన్ అంతర్గాం పోలీస్ స్టేషన్ కూడా మూడవ స్థానం సాధించింది. ప్రజలకు, బాధితులకు మెరుగైన సేవలను అందించేందుకు తెలంగాణ పోలీస్ శాఖ పోలీస్ శాఖ గురించి, స్టేషన్లలోని సిబ్బంది గురించి ప్రజలేమనుకుంటున్నారు... పోలీస్ స్టేషన్లలో ప్రజలకు సరైన ఆదరణ, సేవలు లభిస్తున్నాయా... ఫిర్యాదుదారులతో సిబ్బంది ఏ విధంగా ప్రవర్తిస్తున్నారు... అనే విషయాలు తెలుసుకోవడం కోసం క్యూఆర్ కోడ్‌ను రూపొందించి!! ప్రజల నుంచి వచ్చిన మొత్తం అభిప్రాయాల ఆధారంగా ఎంపిక చేశారు. ఈ మేరకు బుధవారం రాష్ట్ర డిజిపి జితేందర్ చేతుల మీదుగా రామగుండం కమీషనరేట్ తరుపున మంచిర్యాల డిసిపి భాస్కర్, అంతర్గాం ఎస్ఐ వెంకట్ అవార్డులను అందుకున్నారు. సమాజానికి వారు వారి అంకితభావంతో కూడిన అమూల్యమైన సేవ అందిచడం, పోలీసులు ప్రజలకు సేవలను మెరుగుపరచడానికి వీలు



కల్పించిందని, రాష్ట్ర వ్యాప్తంగా ఈ గుర్తింపు పొందడానికి ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ పోలీస్ మీకోసమే ఉన్నదనే భరోసా నమ్మకం కల్పిస్తూ విధులు నిర్వహిస్తూన్న పోలీస్ అధికారులను, సిబ్బందిని ఈ సందర్భంగా అంబర్ కిషోర్ ఝా అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు.

## జిపి నిధులతో ఫార్మేషన్ రోడ్డు పనులు ప్రారంభం

ఓదెల ప్రభాతవార్త:



ఓదెల మండల కేంద్రంలో తారకరామా కాలనీ డి 8 6 కెనాల్ వరకు గ్రామపంచాయతీ జనరల్ ఫండ్ 7 లక్షల నిధులతో తారకరామా కాలనీ నుండి డి 86 కెనాల్ వరకు ఫార్మేషన్ రోడ్డు పనులను ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చీకట్ల మొండయ్య మాజీ ఎంపిటిసి బోడకుంట చిన్నస్వామి ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు కృషితో తారకరామ కాలనీ ప్రజల చిరకాల వాంఛ ,వారి కళ నేటితో నెరవేరిందని ఎమ్మెల్యే ఆదేశాల మేరకు రైల్వే గేట్ నుండి డి 86 కెనాల్ వరకు గ్రామపంచాయతీ జనరల్ ఫండ్ ఏడు లక్షల నిధులతో ఫార్మేషన్ రోడ్డు పనులు బుధవారం నుండి ప్రారంభించడం జరిగిందని వారన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చీకట్ల మొండయ్య ,మాజీ ఎంపిటిసి బోడకుంట చిన్నస్వామి, ఎస్ఎంఎస్ మాజీ చైర్మన్ ఇప్పనపల్లి వెంకటేశ్వర్లు మాజీ వార్డు సభ్యులు అల్లం సతీష్, గొర్ల శ్రీనివాస్, మీనుగు సంతోష్, క్యాతం జగన్, రాపల్లి రాజయ్య, దూలం సదానందం, గొర్ల సాయి, ఉజ్జేతుల ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు

## నిర్వహణలో లేని మీ సేవ సెంటర్ల లాగిన్‌లను వాడుతున్న ఆన్‌లైన్ కేంద్రాలపై చర్యలు తీసుకోవాలి

పెద్దపల్లి, ప్రభాతవార్త:



నిర్వహణలో లేని మీ సేవ సెంటర్ల లాగిన్‌లను కొంత మంది ఆన్‌లైన్ కేంద్రాల నిర్వహకులు వాడుతున్నారని, అలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని మీ సేవ కేంద్రాల నిర్వహకులు కోరారు. బుధవారం పెద్దపల్లి తహశీల్దార్‌కు మీ సేవ కేంద్రాల నిర్వహకులు వినతి పత్రాన్ని అందజేశారు. నిర్వహణలో లేని మీసేవ కేంద్రాల లాగిన్‌ను ఆన్‌లైన్ సెంటర్‌లు వినియోగించుకొని తప్పుదోవ పట్టిస్తున్నారని, ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న ఆన్‌లైన్ సెంటర్లపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ విషయంపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మీసేవ నిర్వహకులు మిట్టపల్లి శ్రీనివాస్, బంక భూమయ్య, నాగుల మల్లేశం, మహేందర్, బాబు, రామకృష్ణ, సురేష్, రాజేందర్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్‌సిఓఎ క్లబ్‌లో క్వార్టర్ కౌన్సెలింగ్

గోదావరిఖని, ప్రభాతవార్త:

గోదావరిఖనిలోని ఆర్‌సిఓఎ క్లబ్‌లో సింగరేణి ఆర్జీ 1, 2, 3 ఏరియాల్లో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు నాన్ ఆప్టేడ్ క్వార్టర్ కౌన్సిలింగ్‌ను బుధవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఆర్జీ 1 ఎస్ఓటూ జిఎం గోపాల్ సింగ్ హాజరై కౌన్సిలింగ్ ప్రారంభించారు. ఈ క్వార్టర్ కౌన్సిలింగ్‌లో డి, టి 2 కటెప్ మొత్తం 239 క్వార్టర్‌లకు కౌన్సెలింగ్ చేపట్టారు. అర్హత, గ్రేడ్, పదవీని బట్టి క్వార్టర్‌లను ఇచ్చినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, ఎఐటియుసి వైస్ ప్రెసిడెంట్ మహేష్, సీనియర్ పర్సనల్ అధికారి శ్రావణ్ కుమార్, హనుమంత రావు, సంక్షేమ అధికారులు రవీందర్, ఇక్బాల్ షరీఫ్, గణేష్, సీనియర్ అసిస్టెంట్‌లు శ్రీనివాస్, అన్వేష్, సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఒకే చోట కలిసిన ఐదు తరాల కుటుంబ సభ్యులు

వేములవాడ రూరల్ ప్రభాతవార్త:



వేములవాడ అర్బన్ మండలం రుద్రవరం గ్రామంలోని తునికి వారి కుటుంబ సభ్యులు తునికి వారి కుటుంబ ఆత్మీయ సమ్మేళనం బుధవారం నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఐదు తరాల కుటుంభం సభ్యులు ఒకే చోట చేరి ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకున్నారు. వారి కుటంబ సభ్యులతో రోజంతా సంతోషంగా గడిపారు. ఈ సందర్భ కుటుంబ పెద్ద తునికి రాజయ్య ,ఎల్లవ్వ కుమారుడు మాట్లాడుతూ.. నాలుగు ఐదు తరాల కుటుంబ సభ్యులమంతా ఒకే చోట కలవడం చాల సంతోషంగా ఉందన్నారు. తమ చిన్న నాటి నుండి రుద్రవరం గ్రామంలోనే నివాసమున్నామని కానీ మధ్యమానేరు జలాశయం ద్వారా రుద్రవరం నుండి వెళ్ళిపోవాల్సి వచ్చిందని గుర్తుచేసుకున్నారు. కాల క్రమేణా కుటుంబ సభ్యులు ఒక్కొక్కరిగా దూరమయ్యామని సిద్ధిపేట, హైదరాబాద్ తదితర ప్రాంతాల్లో స్థిరనివాసం ఏర్పరుచుకున్నారని ఆవేదన చెందారు. కానీ ఈ రోజు అందరం ఒకే చోట చేరి పండగ వాతావరణంలో కుటుంబ సభ్యులతో గడపడం చాల అదృష్టంగా భావిస్తున్నమని అన్నారు. ఐదు తరాల కుటంబ సభ్యులు ఒకే చోట కలిసి అందరిని ఆశ్చర్యంలో ముంచెత్తారని చెప్పవచ్చు ఇలాంటి కార్యక్రమాలు కుటుంబ కలహాలను , మనస్పర్థల ను తొలగించి బంధువుల్లో ప్రేమను ఆప్యాయతను పెంచుతాయని వారు అన్నారు .

## శిక్షణా తరగతుల పై అవగాహన

జూలపల్లి,ప్రభాతవార్త:



జూలపల్లి మండల కేంద్రంలో బుధవారం రెండవ రోజు శిక్షణా కార్యక్రమంలో మండల విద్యాధికారిని కె. సరస్వతి మాట్లాడుతూ ఎలిగేడు,జూలపల్లి మండల ఎస్జిటి,ఎల్ ఎఫ్ ఎల్ హెచ్ఎం లకు కెపాసిటీ బిల్డింగ్‌పైన విద్యార్థులను తెలుగు,ఇంగ్లీష్, గణితం, పరిసరాల విజ్ఞానం లో మెలుకువలు నేర్పగలరని, వాటిలో విద్యా ప్రమాణాలు సాధించి లెర్నింగ్ అవుట్ కమ్స్ సాధించేలా ఈ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ శిక్షణ కార్యక్రమంలో జూలపల్లి మరియు ఎలిగేడ్ మండల రిసోర్స్ పర్సన్స్ రాజేందర్ రెడ్డి,సంపత్ కుమార్, భాస్కర్,యోగేందర్,సీఆర్పీల తిరుమల,సతీష్ సీసీఓ మధు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో జూలపల్లి, ఎలిగేడు మండల ఉపాధ్యాయులు చాలా ఉత్సాహంగా పాల్గొంటున్నారు.

## చందుర్తి ఎస్ఐ అంజయ్యకు ఉత్తమ పురస్కారం

చందుర్తి మే 21 ప్రభాతవార్త:

విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన చందుర్తి ఎస్ఐ బొమ్మెన వేణి అంజయ్య రాష్ట్ర డిజిపి జితేందర్ చేతుల మీదుగా బుధవారం ఉత్తమ పురస్కారాన్ని అందుకున్నారు, రాష్ట్రస్థాయిలో, రాజన్న సిరిసిల్ల జిల్లాలో పెండింగ్ కేసుల పరిష్కారంలో నేర పరిశోధన చేసి కేసులను త్వరితగతిన పరిష్కరించడంలో ముందుండగా ఈ పురస్కారాన్ని అందు కున్నారు.పురస్కారంతోపాటు క్యాష్ రివార్డును అందుకున్నారు, ఉత్తమ పురస్కారాన్ని అందుకున్న చందుర్తి ఎస్సై అంజయ్య ను జిల్లా ఎస్పీ మహేష్ బి గితే వేములవాడ ఏ ఎస్ పి శేషాద్రిని రెడ్డి చందుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు అభినందించారు, ఈ సందర్భంగా ఎస్సై అంజయ్య మాట్లాడుతూ జిల్లా పోలీస్ అధికారుల సహకారంతో మండలంలో కేసుల ను త్వరితగతిన పరిశోధించి శాంతిభద్రతల పరిరక్షణకు మరింత కృషి చేస్తానన్నారు.



# ఉరుములు,మెరుపులతో గొల్లపల్లిలో భారీ వర్షం

గొల్లపల్లి, ప్రభాతవార్త :



ప్రజలు ఎండల తో ఒకవైపు ఉక్క పోతతో ఉక్కిరి బిక్కిరి అవుతుంటే గొల్లపల్లి మండల వ్యాప్తంగా ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసి బుదవారం మధ్యాహ్నం ఒక్క సారిగా వాతవారణం చల్లబడింది. అకాల వర్షంతో దాన్యం కొనుగోలు కేంద్రాలలో లారీలలో తరలించడానికి సిద్ధంగా ఉన్న దాన్యం బస్తాలు సుమారు 1500 బస్తాలు తడి సాయి అలాగే ధాన్యం కుప్పలపై రైతులు ముందస్తుగా కవర్లు కప్పి ఉంచారు. మండలంలోని ఆత్మకుర్ దమ్ముక్నపేటలో శ్రీ భూక్రాంజనేయస్వామి ఆలయంలో 16వ వార్షికోత్సవం నిర్వహిస్తున్నారు ఆకాల వర్షానికి భక్తులు ఇబ్బంది పడ్డారు.ఇస్రాజ్ పల్లి లో బీరప్ప పట్నాలు నిర్వహిస్తుండగా బారీ వర్షం దాటికి టెంట్లు కుప్ప కూలాయి. భారీ వర్షంతో ఇస్రాజ్ పల్లిలో గ్రామపంచాయతీలోకి వరద నీరు చేరింది, మండల కేంద్రంలో బస్టాండ్ ప్రాంతం లో నీరు నిలిచి జలమయమవటంతో వాహనదారులు ఇబ్బంది పడ్డారు. కొద్ది రోజులుగా రికార్డు స్థాయిలో గరిష్ట ఉష్ణోగ్రతలతో ప్రజలు



ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. ఈ నేపథ్యంలో బుధవారం కురిసిన అకాల వర్షంతో కొంత ఊరట కలిగించినా, పిడుగుల మోతలతో ఉల్లిక్కిపడ్డారు. మరో రెండు రోజుల పాటు వర్ష సూచన ఉన్నట్లు వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు.

## దేశానికి రాజీవ్ గాంధీ చేసిన సేవలు చిరస్మరణీయం

ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్

ధర్మపురి, ప్రభాతవార్త:



దేశానికి మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ చేసిన సేవలు చిరస్మరణీయమని ధర్మపురి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు.రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా ధర్మపురి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం నిరంతరం ఆయన కృషి చేశారని పేర్కొన్నారు. భారతదేశం అభివృద్ధి కోసం సర్వశక్తుల కృషి చేశారని, పేద ప్రజల గుండెల్లో చిరకాలం నిలిచిపోతారని అన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ జక్కు రవీందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సంగనబట్ల దినేష్, వేముల రాజేష్,సంగ నర్సింహులు, చిలుములు లక్ష్మణ్, సింహరాజ్ ప్రసాద్

## హత్య కేసులో ఇరువురి నిందితులకు జీవిత ఖైదు

ధర్మపురి, ప్రభాతవార్త:

గత మూడు సంవత్సరాల క్రితం పాత కక్షల కారణంతో రాయపట్నం గ్రామానికి చెందిన ఘటికె చిన్నయ్య అనే రైతును స్తంభంపెల్లి గ్రామానికి చెందిన ఘటికె తిరుపతి, చెట్ల సుధాకర్ లు హత్యకు పాల్పడిన సంఘటనలో ఇరువురు నిందితుకు జీవిత ఖైదుతో పాటు ఒక్కొక్కరికి రూ. 12000 జరిమానా విధిస్తూ జగిత్యాల జడ్జ్ నారాయణ బుధవారం తీర్పు వెల్లడించారు. కేసుకు సంబంధించిన వివరాలను స్థానిక సీఐ రాం నర్సింహరెడ్డి బుధవారం వివరించారు.ధర్మపురి మండలం రాయపట్నం గ్రామానికి చెందిన ఘటికె చిన్నయ్య సుమారు మూడేళ్ళ క్రితం వెల్గటూర్ మండలం స్తంభంపల్లి గ్రామ పరిధిలో గల తన పొలంనవద్దకు వెళ్ళాడు. పొలంలోని గడ్డి కుప్పలు తీయడానికి ప్రయత్నిస్తున్న సమయంలో విద్యుత్ వైర్లు తగిలి అక్కడికక్కడే మరణించాడు. మృతుడి భార్య చిన్నయ్య మరణం పట్ల అనుమానం వ్యక్తం చేస్తూ వెల్లటూరు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. స్తంభం పెల్లి గ్రామానికి చెందిన ఘటికె తిరుపతి,చెట్ల సుధాకర్ లతో చిన్నయ్యకు పలుమార్లు గొడవలు జరిగాయి. పాత కక్షలను దృష్టిలో పెట్టుకొని చిన్నయ్యను చంపాలని ఉద్దేశంతో సుధాకర్ ,తిరుపతి లు చిన్నయ్య పొలం వద్ద విద్యుత్ వైర్లు అమరిచినట్లు దర్యాప్తులో తేలింది. చిన్నయ్య మృతికి కారణమైన తిరుపతి, సుధాకర్ లను అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరచగా, విచారణ చేపట్టిన జగిత్యాల జడ్జ్ నారాయణ ఇరువురి నిందిలకు జీవిత ఖైదు తో పాటు ఒక్కొక్కరికి రూ.12000 జరిమానా విధిస్తూ తీర్పు వెల్లడించారు.

## ఇంజనీరింగ్ కళాశాలల ఫీజు పెంపు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి

ఏబీవిపీ డిమాండ్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



ఇంజనీరింగ్ కళాశాలల ఫీజులను పెంచొద్దని ఏబీవీపీ జగిత్యాల శాఖ ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించడం జరిగింది. అనంతరం జిల్లా వ్యాప్తంగా మహిళల మీద జరుగుతున్న అత్యాచారాలను అరికట్టాలని ఫోక్సో కేసులపై కఠినమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఏబీవీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మాల్యాల రాకేశ్ మరియు కరీంనగర్ విభాగ్ కన్వీనర్ అజయ్ మాట్లాడుతూ రాష్ట్రంలో మూడేళ్లకు ఒకసారి పెరిగే ఇంజనీరింగ్ కళాశాలల ఫీజులను ఇష్టారీతిన పెంచడానికి ప్రతిపాదనలు పంపిన టీ ఏ ఎఫ్ ఆర్ సి నిర్ణయాన్ని ఎబివిపి తీవ్రంగా వ్యతిరేకిస్తోంది . కళాశాలలు తప్పుడు అడిట్ లెక్కలు చూపిస్తూ ఫీజులు పెంచుకొని పేద విద్యార్థుల దగ్గర లక్షలకు లక్షలు డబ్బులు వసూలు చేయడానికి సిద్ధం అవుతున్నాయి. టీ ఏ ఎఫ్ ఆర్ సి పంపిన ప్రతిపాదనలను విద్యాశాఖ ఉన్నత అధికారులు తిరస్కరిస్తూ చివాట్లు పెట్టారు. దీనితో మనం అర్థం చేసుకోవచ్చు ఇంజనీరింగ్ కళాశాలలో ఫీజుల పెంపును ఆశాస్త్రీయబద్ధంగా పెంచడానికి అనుమతి అడుగుతున్నాయి. డిమాండ్ లో ఉన్న కోర్సులకు లక్షల రూపాయలు డొనేషన్ల పేరుతో వసూలు చేస్తూ ఉన్నాయి అయినప్పటికీ ప్రైవేటు ఇంజనీరింగ్ కళాశాల యజమాన్యాల దాహం తీరకుండా ప్రభుత్వానికి ఫీజులు పెంపు చేయమని తప్పుడు లెక్కలు సమర్పించడం ఎంతవరకు సమంజసం. ఇంజనీరింగ్ బి కేటగిరి అడ్మిషన్లను కూడా మెడికల్ కాలేజీల విధానంవలె ఆన్లైన్లో నిర్వహించాలని ఎబివిపి డిమాండ్ చేస్తుంది.టీచింగ్ ,నాన్ టీచింగ్ ,లైబ్రరీ ,ల్యాబ్స్ ఇలా ఎటువంటి వసతులు లేకున్నా తప్పుడు ఆడిట్ రిపోర్ట్స్ తో దోచుకోవడానికి సిద్ధం అవుతున్నాయి ప్రైవేట్ కళాశాలలు . కొన్ని కళాశాలలు ఏకంగా 2 లక్షలు పెంచుకునేందుకు ప్రతిపాదనలను పెట్టింది .ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాలల తీరు చూస్తుంటే పేద ,మధ్య తరగతి విద్యార్థులకు ఇంజనీరింగ్ విద్య అందని ద్రాక్ష లాగా మారేలా ఉంది. ఒక వైపు కళాశాలలు ఫీజులు పెంచుతుంటే మరోవైపు ప్రభుత్వం నుంచి వచ్చే ఫీజు రీయింబర్స్మెంట్ మాత్రం పెంచక విద్యార్థుల జేబులో నుండి డబ్బులు కట్టే పరిస్థితి నెలకొంది.వెంటనే విద్యాశాఖ ఉన్నతాధికారులు స్పందించి పేద విద్యార్థులకు ఇంజినీరింగ్ విద్య అందుబాటులో ఉండే విధంగా ఫీజులను నిర్ణయించాలని ఎబివిపి డిమాండ్ చేస్తుంది. తప్పుడు ఆడిట్ లెక్కలు చూపించిన కళాశాలలను బ్లాక్ లిస్ట్ లో పెట్టాలి. కళాశాలలు సమర్పించిన ఆడిట్ రిపోర్టుపై సమగ్ర విచారణ జరిపి కళాశాలలపై చర్యలు తీసుకోవాలి. అలాగే నాణ్యత ప్రమాణాలు పాటించని కళాశాలల పైన చర్యలను తీసుకోవాలని ఎబివిపి విజ్ఞప్తి చేస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో విభాగ్ హాస్టల్స్ కన్వీనర్ రాసురి ప్రవీణ్ నాయకులు సిద్దార్థ, శ్రీకాంత్,నిఖిల్ తదితరులు పాల్గొన్నారు

# ధర్మపురి వార్త



## రాజీవ్ యువ వికాసం ఎంపికకు ఇంటర్వ్యూలు

గొల్లపల్లి, ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన పథకం రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తు చేసుకున్న వారికి నేటి నుండి 27వ తేది వరకు మండల స్థాయి కమిటీ ఆధ్వర్యంలో లబ్ధిదారులను ఎంపి క చేయడం జరుగుతుందని బ్యాంకుల వారీగా ఇంటర్వ్యూలు మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఉదయం 10 గంటల నుండి నిర్వహించబడతాయని ఎంపీడీవో సామ రామిరెడ్డి తెలిపారు. మండల వ్యాప్తంగా వివిధ బ్యాంకులకు లోన్ కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు 22వ తేది కేడీసీసీ గొల్లపల్లి, టి జి బి గొల్లపల్లి, లక్ష్మీపూర్, 23వ తేది యూనియన్ బ్యాంక్ గొల్లపల్లి, 26 వ తేది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అబ్బాపూర్ ,అగ్గిమల్ల, ఆత్మకూర్, బీ బీ రాజు పల్లి, భీమ్రాజు పల్లి, బొంకూర్,చందోలి, దట్నూర్, గొల్లపల్లి, 27వ తేది గోవిందుపల్లి ,గుంజపడుగు, శ్రీరాముల పల్లె, ఇస్రాజ్ పల్లె, లోత్తునూర్, రాఘవపట్నం, రాపల్లి, తిరుమలపూర్ పీడీ, వెంగలాపూర్, వెనుగుమట్ల గ్రామాలకు చెందిన వారు తేదీల వారిగా ఇంటర్వ్యూ కు హాజరుకావాలని వెంట దరఖాస్తుకు సమర్పించిన ధ్రువపత్రాల తో హాజరు కావాలని సూచించారు.

## బి బి కే ఆధ్వర్యంలో మహిళలకు ఆటల పోటీలు

గొల్లపల్లి, ప్రభాతవార్త :



బి బి కే ట్రస్ట్ అండ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండలంలోని భీమ్రాజు పల్లి లో మహిళలకు ఆటల పోటీలు నిర్వహించారు. కబడ్డీ, కోకో , ముగ్గులు,పాటల పోటీలు నిర్వహించగా ముగ్గుల పోటీలలో ప్రథమ, ద్వితీయ, తృతీయ విజేతలుగా గుండేటి మైత్రి, కళ్లెం సంధ్యారెడ్డి, ముంజ శ్రీహికబడ్డీ పోటీలలో ప్రథమ, ద్వితీయ దూస వర్షిత, కళ్లెం సంధ్యారెడ్డి, జూనియర్స్ లో మల్లిక, ధన్య శ్రీ, పాటల పోటీల్లో రేవల్లె గంగ భవాని, ధన్య శ్రీ, శ్రావణి, కోకో పోటీల్లో పలువురు క్రీడాకారులు విజేతలుగా నిలిచారు. బిబికె ఫౌండర్ చైర్మన్ బొమ్మన కుమార్ విజేతలకు బహుమతి ప్రధానం చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ప్రతి సంవత్సరం యువతకు మహిళా క్రీడాకారులకు ఆటల పోటీలు నిర్వహించడం జరుగుతుందని కుమార్ ప్రకటించారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

ధర్మపురి,ప్రభాతవార్త:



ధర్మపురిపట్టణ శివారులో బుధవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో ధర్మపురికి చెందిన ఒడ్నాల భూమేష్ అనే యువకుడు మృతి చెందాడు. స్థానిక ఎస్సై ఉదయకుమార్ తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. భూమేష్ భార్య బిందు జగిత్యాలలో టిటిసి ట్రైనింగ్ చేస్తుంది. కాలేజ్ కు వెళ్లడానికి భూమేష్ ఆమెను ద్విచక్ర వాహనంపై తీసుకెళ్తూ ధర్మపురి బస్టాండ్ లో డ్రాప్ చేస్తుంటాడు. బుధవారం ఉదయం బస్సు జగిత్యాల బయలుదేరగా బస్సు ను అందుకోవడానికి ద్విచక్ర వాహనంపై తన భార్యను ఎక్కించుకొని వెళ్తుండగా,పెట్రోల్ బంక్ సమీపం వరకు చేరుకోగా ఎదురుగా వస్తున్న టాటా ఏసీ వాహనం పెట్రోల్ బంక్ కు వెళ్లడానికి అకస్మాత్తుగా కుడివైపు టర్న్ చేయడంతో భూమేష్ బైకును ఢీ కొట్టింది. దాంతో బైకు పైనుండి ఇరువురు పడిపోవడంతో భూమేష్ కు తలకు తీవ్ర గాయాలు కాగా అతని భార్య బిందుకు కాలుకు గాయాలయ్యాయి. గాయపడిన భూమేష్ ను జగిత్యాల్ లోని ఓ ఆసుపత్రికి తీసుకువెళ్లగా, అక్కడి నుండి కరీంనగర్ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మరణించినట్లు వైద్యులు తెలిపారు. కాగా టాటా ఏసీ డ్రైవర్ సల్లూరి రాజేష్ పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

# కొండంత కాషాయ వర్ణం

**కొండగట్టు అంజన్నకు మొక్కులు చెల్లించుకున్న దీక్షపరులు**
**శ్రీరామ జయరామ జయ జయ రామ స్మరణతో కొండంత ఆధ్యాత్మిక శోభ**
**అంజన్న సన్నిధిలో దీక్షలు విరమించుకుంటున్న భక్తులు**



మల్యాల,ప్రభాతవార్త:





కరీంనగర్-జగిత్యాల ప్రధాన మార్గంలో ఎత్తైన కొండలపై కొలువుదీరిన కొండగట్టు అంజన్న ఆలయం వేలాదిమంది భక్తుల రాకతో కొండంత కా షాయ వర్ణం తలపిస్తుంది, రాష్ట్రంలోనే ప్రముఖ పుణ్యక్షేత్రాలలో ఒకటైన మల్యాల మండలం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయంలో మొదలైన పెద్ద హనుమాన్ జయంతి ఉత్సవాలకు రాష్ట్ర నలుమూలల నుండి దీక్షా స్వాములు, హనుమాన్ దీక్ష పరులు కొండపైకి వచ్చి శ్రీ స్వామివారి సన్నిధిలో తమ మొక్కులను చెల్లించుకుని, దీక్షలు విరమించుకుంటున్నారు, జయంతి రెండవ రోజు బుధవారం ఉదయం పెద్ద సంఖ్యలో భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు, జయంతి పురస్కరించుకొని యాగ శాలలో చేపట్టిన హోమ కార్యక్రమాలను ఆలయ అర్చకులు ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా యాగశాలలో అర్చకుల ఆధ్వర్యంలో హోమాలు, మంత్రపుష్పం, తీర్థప్రసాదము నియోగం, నవగ్రహ ఆరాధన, సుందరకాండ పారాయణం, సహస్రనామార్చనలు, మహా నివేదిత, మంత్రపుష్పం, ప్రత్యేక అభిషేకాలను నిర్వహించారు, కాగా, జయంతికి ముందే దీక్షలు చేపట్టిన భక్తులు ఇరుముడులతో జైశ్రీరామ్,, జై హనుమాన్ నామ స్మరణతో కొండ పైన నగర సంకీర్తనలతో స్వామివారి దర్శనానికి బారులు తీరారు, మాల విరమణ, కేశఖండనం, కోనేరు స్నానం అనంతరం దీక్ష స్వాములు స్వామివారిని తరించుకున్నారు,

### కొండంత ఆధ్యాత్మిక శోభ

మూడు రోజులు జరిగే హనుమాన్ జయంతోత్సవాల సందర్భంగా కొండగట్టు దిగువ నుండి ఘాట్ రోడ్డు జేఎన్టీయూ మార్గం కొండపైన ఆలయ పరిసరాలలో ఎటు చూసినా కాషాయ దండు లా దీక్ష పరులు సాధారణ భక్తుల సందడి నెలకొంది, అంతేకాకుండా శ్రీరామ జయరామ జయ జయ రామా.. శ్రీ ఆంజనేయం నా మస్మరణలుతో కొండగట్టు ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది.

### 800 మంది పోలీసులతో భారీ బందోబస్తు

**- సీసీ కెమెరాలతో నిఘా**

కాగా జయంతోత్సవాల సందర్భంగా ఎటువంటి సంఘటనలు చోటు చేసుకోకుండా పటిష్టమైన పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేశారు, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ నేతృత్వంలో 800 పోలీసు బలగాలతో కొండగట్టు ఉత్సవాలపై పటిష్ట మైన భద్రత ఏర్పాట్లు చేశారు. భక్తులకు ఎటు వంటి సమస్య తలెత్తకుండా వారికి సరైన సూచనలు చేస్తూ స్వామి



వారి దర్శనం కలిగించే విధంగా మర్యాదతో భక్తులకు సహకరించాలని ఎస్పీ ఆదేశించారు,

### వాకి టాకీలు,, సీసీ కెమెరాలతో నిరంతరం పర్యవేక్షణ

జయంతి సందర్భంగా ఎటువంటి సమస్యలు తలెత్తకుండా భక్తులకు ఎప్పటికప్పుడు ఏర్పాట్లు చేసేందుకు ఆలయ అధికారులు వాకి, టాకీలను వినియోగిస్తున్నారు. అంతేకాకుండా ఆలయంలో ముఖ్యమైన స్థలాలతో పాటు భక్తులు రద్దీగా ఉండే ప్రాంతాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి నిరంతరం పర్యవేక్షి స్తు న్నారు. సమస్య ఉత్పన్నమైతే నిమిషాల్లో పరిష్కరిం చేందుకు సిబ్బందిని అప్రమత్తం చేసేందుకు గాను వినియోగప డుతున్నాయి,

### కొండపైకి ఉచిత బస్సులు

అన్నదానాలుజయంతికి వచ్చే భక్తులకు కొండగట్టు దిగువ స్టేజి నుండి కొండపైన వైస్ జంక్షన్ వరకు జేఎన్టీయూ మార్గం ద్వారా రెండు ఆర్టీసీ ఉచిత బస్సులను నడుపుతున్నారు, మరోవైపుభక్తులకు పలు స్వచ్ఛంద సంస్థలు అన్నదానాలతో పాటు మంచినీరు మజ్జిగ అందిస్తున్నారు.

## కలెక్టరేట్‌లో వైభవోపేతంగా మానస-రాజేష్‌ల కళ్యాణ మహోత్సవం

**- నూతన వధూవరులను ఆశీర్వదించిన కలెక్టర్, ఎమ్మెల్యే, ఉన్నతాధికారులు**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:





పెద్దపల్లి సమీకృత జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలోని శ్రీ వెంకటేశ్వర కళ్యాణ మండపంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆధ్వర్యంలో మానస రాజేష్‌ల కళ్యాణ మహోత్సవం వైభవోపేతంగా జరిగింది. తబిత బాలల సంరక్షణ సంస్థ పుత్రిక చి.ల.సౌ. ఎన్.మానస, రేణుక యాకయ్యల ఏకైక పుత్రుడు ఎం.రాజేష్ కళ్యాణం బుధవారం ఉదయం 11 గంటల 5 నిమిషాల సుముహూర్తంన ఘనంగా జరిగింది. ఈ వివాహానికి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, స్థానిక ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు, డిసిపి కరుణాకర్, అదనపు కలెక్టర్ డి.వేణు టిఎన్‌జిఓ అధ్యక్షులు బొంకూరి శంకర్, జిల్లా ఉన్నతాధికారులు, అధికారులు, బంధుమిత్రులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. నేడు పెళ్లి చేసుకుంటున్న నూతన వధూవరుల కోసం జిల్లాలోని టీఎన్జీవో సంఘం సేకరించిన 61,800 రూపాయల చెక్కును కలెక్టర్ అందించారు.

## వేగవంతంగా ధాన్యం కొనుగోళ్ళు

**కలెక్టర్ సత్య ప్రసాద్**

మెట్‌పల్లి,ప్రభాతవార్త:





వర్షాలు మొదలైన దృష్ట్యా ధాన్యం కొనుగోళ్ళు వేగవంతం చేసి,ప్రతి రోజు కొనుగోలు కేంద్రాల నుంచి వెంటనే ధాన్యం తరలింపు చేయాలని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ అన్నారు.మెట్పల్లి మండలంలోని బండలింగాపూర్ గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేసారు.ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా జరుగుతుందని,కొనుగోలు కేంద్రాలకు వచ్చే నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేయాలనిఅధికారులను ఆదేశించినట్లు తెలిపారు. కొనుగోలు కేంద్రంలో ధాన్యం కొనుగోలు వివరాలు, అధికారులను అడిగి తెలుసుకున్నారు.వడగళ్ల వర్షాలు పడే అవకాశాలు ఉన్నందున అందుబాటులో తార్పలిన్ కవర్లు, అందుబాటులో ఉండాలని, కొనుగోలు చేసిన ధాన్యం ను వెంటనే మిల్లులకు పంపించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.ధాన్యం రవాణా నిమిత్తం లారీల కొరత ఎక్కడా లేదని,రైతుల దగ్గర నుంచి కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను ఎప్పటికప్పుడు ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేయాలని, కొనుగోలు కేంద్రాల సంబంధిత అధికారులు అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ అన్నారు.జిల్లా కలెక్టర్ వెంటమెట్పల్లి రెవెన్యూ డివిజనల్ అధికారి శ్రీనివాస్,డి సి ఓ మనోజ్ కుమార్,తహసిల్దార్ శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న ఆలయంలో భక్తుల రద్దీ

వేములవాడ, ప్రభాతవార్త:

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయంలో బుధవారం భక్తుల రద్దీ నెలకొంది. స్వామివారిని దర్శించుకునేందుకు క్యూలైన్లలో భక్తులు బారులు తీరారు. స్వామివారిని దర్శించుకునేందుకు అంజన్న భక్తులు ఆలయానికి భారీ సంఖ్యలో తరలి వచ్చారు. అంజన్న భక్తులతో రాజన్న ఆలయ ప్రాంగణం కిటకిటలాడింది. భక్తులు మొక్కులు చెల్లించుకొని స్వామివారిని దర్శించుకున్నారు. స్వామివారి దర్శనానికి మూడు గంటల సమయం పట్టింది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

## విద్యుత్ స్తంబాలను, వైర్లను తొలగించండి

కొనరావుపేట, ప్రభాతవార్త:



తన పొలంలో గత 30 ఏళ్ల క్రితం ఏర్పాటు చేసిన ఇనుప విద్యుత్ స్తంభం, వైర్లను తొలగించాల కొనరావుపేట మండలం నిజామాబాద్ గ్రామానికి చెందిన ప్యాట సంజీవ్ అనే రైతు కోరాడు. తన పొలంలో ఇనుప విద్యుత్ స్తంబాటలతో ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేశారని, గత నాలుగు సంవత్సరాల క్రితం ట్రాన్స్ఫార్మర్ దగ్గరకు వెళ్లేందుకు దారి లేకపోవడంతో ట్రాన్స్ఫార్మర్ తొలగించి వేరే చోటులో ఏర్పాటు చేశారని, కానీ విద్యుత్ వైర్లను, ఇనుప స్తంబాలను తొలగించకపోవడంతో తాను ఇబ్బందులు ఎదుర్కొంటున్నానని తెలిపారు. ఈ విషయంపై సెస్ ఎఇ దివ్యకు తెలియజేసిన పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారని ఆవేదన వ్యక్తం చేశాడు. ప్రమాదవశాత్తు ఏదైనా జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని ప్రశ్నించారు. ఇప్పటికైనా సెస్ అధికారులు స్పందించి ఇనుప స్తంబాలను, వైర్లను తొలగించాలని కోరాడు.

## బాటా షోరూంను సందర్శించిన మాజీ మంత్రి జీవన్ రెడ్డి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జిల్లా కేంద్రంలోని ప్రాముఖ వ్యాణిజ్య కూడలిలోని ఎల్ జి రాం లాడ్జ కాంప్లెక్స్ లో నూతనంగా ఏర్పాటు చేసిన "బాట" షోరూంను నిర్వాహకులు బుధవారం విక్రయాలను లాంఛనంగా ప్రారంభించగా, ప్రారంభోత్సవ కార్యక్రమానికి పలువురు రాజకీయ ప్రముఖులను ఆహ్వానించారు. వారి ఆహ్వానం మేరకు మాజీ మంత్రి జీవన్ రెడ్డి "బాటా" షోరూంను సందర్శించి యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. నిర్వాహకుల్లో ఒకరైన కరీంనగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎల్ రమణ సోదరుడు ఎల్. శేఖర్ కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జీవన్ రెడ్డి వెంట జగిత్యాల రూరల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జున్ను రాజేందర్, కాంగ్రెస్ నాయకులు చంద రాధకిషన్, రఘువీర్ గౌడ్ బాటా షోరూం నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మహత్యకు యత్నించిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైమ్), ప్రభాతవార్త:



గోదావరిఖని గాంధీ నగర్ లో నివాసముండే సాంబమూర్తి (53) సింగరేణి ఉద్యోగి ఈనెల 4న తన ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్యకు యత్నించగా చికిత్స పొందుతూ బుధవారం మృతి మృతి చెందాడని గోదావరిఖని వన్ టౌన్ ఎస్సై ఎల్.భూమేష్ తెలిపారు. మద్యానికి బానిసై ఉద్యోగానికి వెళ్లకుండా ఇంట్లో వారిని ఇబ్బందులకు గురి చేస్తుండగా కుటుంబ సభ్యులు మందలించడంతో ఉరివేసుకొని ఆత్మహత్యకు యత్నించాడు. గమనించిన కుటుంబ సభ్యులు సింగరేణి ఆసుపత్రికి, మెడికవర్ హాస్పిటల్ తరలించగా చికిత్స పొందుతూ నాడీ వ్యవస్థ దెబ్బతిని కోమాలోకి వెళ్లి మృతి చెందాడని తెలిపారు. మృతుని కుమారుడు కార్తికేయ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## నకిలీ విత్తనాలను అరికట్టేందుకు టాస్క్‌ఫోర్స్ కమిటీ ఏర్పాటు

జిల్లా వ్యవసాయాధికారి

పెద్దపల్లి, ప్రభాతవార్త:

జిల్లాలో నకిలీ విత్తనాలు అరికట్టడానికి టాస్క్ ఫోర్స్ కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా వ్యవసాయాధికారి డి.ఆదిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. విత్తన తనిఖీ కొరకు సహాయ వ్యవసాయ సంచాలకులు ఎం.శ్రీనాథ్ (8977752820), విత్తన ధ్రువీకరణ అధికారి వై.సునీల్!! (7288879682), కమాన్‌పూర్ పోలీస్ జె.రవళి (9550279233)లతో టాస్క్ ఫోర్స్ కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. వీరు నిరంతరం 24/7 అందుబాటులో ఉంటారని, రైతులు ఎవరైనా బిజీ 3 పత్తి విత్తనాలు, హెచ్‌టి పత్తి విత్తనాలు రాత్రి వేళల్లో గ్రామాల్లో తిరిగి అమ్మే విత్తనాల గురించి సమాచారం తెలిస్తే వీరికి సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని, నకిలీ విత్తనాలు అరికట్టడంలో ఎవరైనా తమకు తెలిసిన సమాచారం ఉంటే అందించి రైతు సంక్షేమానికి తోడ్పడాలని కోరారు.

## తిరంగా యాత్రను విజయవంతం చేయాలి

జూలపల్లి,ప్రభాతవార్త:



గురువారం పెద్దపల్లి కాలేజ్ గ్రౌండ్ లో నుండి స్టార్ట్ అయ్యే తిరంగా యాత్ర ను కులాలకు మతాలకు పార్టీలకు అతీతంగా జాతీయ జెండాలను పట్టుకొని మిల్ట్రీ సోదరులకు అనుకూలంగా ఈ యాత్ర ను విజయవంతం చేయాలని బిజెపి జిల్లా నాయకులు కంకణాల జ్యోతిబస్ కోరడం జరిగింది.వారి వెంట సంకెళ్ల నరసయ్య,జక్కని ఉమేష్,కొక్కుల భద్రయ్య, గూడూరు నరేష్ పాల్గొనడం జరిగింది.

## నిల్వ చేసిన, నాణ్యత లేని ఆహార పదార్థాలు విక్రయిస్తే జరిమానాలు

పెద్దపల్లి, ప్రభాతవార్త:



టిఫిన్ సెంటర్ల నిర్వహకులు నిల్వ చేసిన, నాణ్యత లేని ఆహార పదార్థాలు విక్రయిస్తే జరిమానాలు తప్పవని పెద్దపల్లి మున్సిపల్ కమిష నర్ ఆకుల వెంకటేష్ హెచ్చరించారు. పెద్ద పల్లిలోని కమాన్ చౌరస్తా వద్ద టిఫిన్ సెంటర్ పరిశుభ్రత పాటించనందుకు యాజమాన్యానికి మున్సిపల్ సిబ్బంది బుధవారం 5వేల రూపాయల జరిమానా విధించింది. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ టిఫిన్ సెంటర్ నిర్వాహకులు పరిశుభ్రత పాటించాలని, కిచెన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డ్ ఆఫీసర్లు ప్రదీప్, శ్రీనివాస్, కుమార్, సుధీర్, సానిటరీ ఇన్‌స్పెక్టర్ రామోహన్ రెడ్డి, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు

## ఇంజనీరింగ్ కళాశాలల ఫీజు పెంపు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

ఇంజనీరింగ్ కళాశాలల ఫీజులను పెంచొద్దని ఏబీవీపీ జగిత్యాల శాఖ ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించడం జరిగింది. అనంతరం జిల్లా వ్యాప్తంగా మహిళల మీద జరుగుతున్న అత్యాచారాలను అరికట్టాలని ఫోక్సో కేసులపై కఠినమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా ఏబీవీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మాల్యాల రాకేశ్ మరియు కరీంనగర్ విభాగ్ కన్వీనర్ అజయ్ మాట్లాడుతూ రాష్ట్రంలో మూడేళ్లకు ఒకసారి పెరిగే ఇంజనీరింగ్ కళాశాలల ఫీజులను ఇష్టారీతిన పెంచడానికి ప్రతిపాదనలు పంపిన టీ ఏ ఎఫ్ ఆర్ సి నిర్ణయాన్ని ఎబివిపి తీవ్రంగా వ్యతిరేకిస్తోంది . కళాశాలలు తప్పుడు ఆడిట్ లెక్కలు చూపిస్తూ ఫీజులు పెంచుకొని పేద విద్యార్థుల దగ్గర లక్షలకు లక్షలు డబ్బులు వసూలు చేయడానికి సిద్ధం అవుతున్నాయి. టీ ఏ ఎఫ్ ఆర్ సి పంపిన ప్రతిపాదనలను విద్యాశాఖ ఉన్నత అధికారులు తిరస్కరిస్తూ చివాట్లు పెట్టారు. దీనితో మనం అర్థం చేసుకోవచ్చు ఇంజనీరింగ్ కళాశాలలో ఫీజుల పెంపును ఆశాస్త్రీయబద్ధంగా పెంచడానికి అనుమతి అడుగుతున్నాయి. డిమాండ్ లో ఉన్న కోర్సులకు లక్షల రూపాయలు డొనేషన్ల పేరుతో వసూలు చేస్తూ ఉన్నాయి అయినప్పటికీ ప్రైవేటు ఇంజనీరింగ్ కళాశాల యజమాన్యాల దాహం తీరకుండా ప్రభుత్వానికి ఫీజులు పెంపు చేయమని తప్పుడు లెక్కలు సమర్పించడం ఎంతవరకు సమంజసం. వెంటనే విద్యాశాఖ ఉన్నతాధికారులు స్పందించి పేద విద్యార్థులకు ఇంజినీరింగ్ విద్య అందుబాటులో ఉండే విధంగా ఫీజులను నిర్ణయించాలని ఎబివిపి డిమాండ్ చేస్తుంది. ఈ కార్యక్రమంలో విభాగ్ హాస్టల్స్ కన్వీనర్ రాసురి ప్రవీణ్ నాయకులు సిద్దార్థ, శ్రీకాంత్,నిఖిల్ తదితరులు పాల్గొన్నారు

## అనర్హులకు ఇందిరమ్మ ఇండ్లు

### విచారణలో అధికారులు

చందుర్తి మే 21 ప్రభాతవార్త:




తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇండ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ గృహాలు మంజూరు చేయగా ఇందులో కొంతమంది అధికార బలంతో గృహాలను మంజూరు చేయించుకున్నట్లు బట్టబయలైంది, మంగళవారం చందుర్తి మండల కేంద్రంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ జా చేతుల మీదుగా ప్రొసీడింగ్ కాపీలను ఇవ్వగా ఇందులో అధికార పార్టీ నాయకుల కుటుంబ సభ్యులు కనపడడం విమర్శలకు తావునిచ్చింది, వ్యవసాయ భూములు, ఇంతకుముందు గృహాలు ఉన్న వారు మళ్లీ ఇందిరమ్మ గృహాల మంజూరు పత్రాలను అందుకున్నారు, రామన్నపేట గ్రామంలో వ్యవసాయ భూములు, వేములవాడ పట్టణంలో బంగ్లాలు ఉన్నవారు మళ్లీ ఇందిరమ్మ గృహాల పట్టాలు అందుకున్నారు, ఈ విషయం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ దృష్టికి వెళ్లగా బుధవారం అధికారులు అనర్హుల వివరాలను సేకరించారు, మండలంలో రామన్నపేట, బండపల్లి, నర్సింగాపూర్ తదితర గ్రామాల్లో అనర్హులను ఇందిరమ్మ గృహల జాబితా నుండి తొలగించాలని జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేసినట్లు తెలిసింది,అలాగే దేవుని తాండ తో పాటు మరికొన్ని గ్రామాల్లో కూడా అనర్హులకు ఇందిరమ్మ గృహాలు వచ్చినట్లు తెలుస్తుంది, ఏది ఏమైనా ఇందిరమ్మ గృహాలు అర్హులకు అందే విధంగా అధికారులు చర్యలు చేపడుతున్నారు.

## చందుర్తి మండలంలో గాలి వాన బీభత్సం

చందుర్తి మే 21 ప్రభాతవార్త:





చందుర్తి మండలంలోని పలుగ్రామాల్లో గాలి వాన బీభత్సానికి రోడ్డుకు ఇరువైపుల ఉన్న చెట్లు బుధవారం నేల కోరిగాయి, దీంతో పలుగ్రామాలకు రాక పోకలు నిలిచి పోయి ప్రయాణీకులు తీఇబ్బందులు పడ్డారు. చందుర్తి మండలం బండపల్లిఎన్గల్‌గ్రామాల మధ్య ఆర్ అండ్ బీ రోడ్డు చెట్టు కూలి పోతేస్థానికుల సహాయంతో చోట్ల కొమ్మలను నరికి వేసితొలగించారు. అలాగే కోరుట్ల వేములవాడ ప్రధారహదారైనా చందుర్తి గ్రామ శివారున ఆర్ అండ్ బీ రోడ్డుపై చెట్లు కూలి పోయాయి. ఈదురు గాలులకుచెట్లతో పాటు గ్రామాలకు రెండు గంటల పాటు విద్యుత్‌సరఫరా నిలిచి పోయింది. అంతే కాకుండా కొనుగోలుకేంద్రాల్లో ఉన్న ధాన్యం రాశులు తలడిసి పోయాయి.ధాన్యం కొనుగోలు జాప్యంతో కల్లాల్లో రైతులు 40రోజులుగా పడి గాపులు గాస్తున్న పట్టించుకునే దిక్కులేకుండా పోయిందని మండలంలోని పలు గ్రామాల్లోనిరైతులు వాపోతున్నారు. గాలివాన బీభత్సవం నష్టాన్ని మిగిలించింది.

## ఈనెల 25న గ్రామ పాలనాధికారి పరీక్షలు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

చీఫ్ కమీషనర్, భూ పరిపాలన శాఖ, హైదరాబాద్, తెలంగాణ ఆదేశముల క్రమము తేది: 25/05/2025 ఆదివారం ఉదయం 10.30 నుండి మధ్యాహ్నం 01:30 వరకు నిర్వహించే గ్రామ పాలన అధికారి రాత పరీక్ష జగిత్యాల జిల్లాలోని ఎస్ కె ఎన్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ధర్మపురి రోడ్, జగిత్యాల యందు నిర్వహించడం జరుగుతుంది.అభ్యర్థులు పరీక్ష ప్రారంభానికి ఒక గంట ముందుగా పరీక్ష హాలులోకి అనుమతించబడతారు.

## జిల్లాలో రెండు ఉత్తమ పోలీస్ స్టేషన్లుగా ఎంపిక

-క్యూఆర్ కోడ్ , సిటీజన్ ఫీడ్ బ్యాక్ ఆధారంగా మేడిపల్లి పోలీస్ స్టేషన్ కు రెండవ స్థానం, ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ కు ఆరవ స్థానం

-మొదటి పది స్థానాలో జిల్లా కు రెండు స్థానాలు రాష్ట్ర డిజిపి జితేందర్ చేతులమీదుగా ప్రశంసా పత్రాలను అందుకున్న పోలీసు అధికారులు

-ప్రత్యేకంగా అభినందించిన జిల్లా ఎస్పి అశోక్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



ప్రజలకు బాధితులకు మెరుగైన సేవలందించడంలో రాష్ట్రస్థాయిలో పది పోలీస్స్టేషన్లలో జగిత్యాల జిల్లాలో రెండు పోలీస్ స్టేషన్లు ఎంపిక కావడం అభినందనీ యమని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ పేర్కొన్నారు. ప్రజలకు, బాధి తులకు మెరుగైన సేవలను అందించేందుకు పోలీస్ శాఖ గురించి, స్టేషన్లలోని



సిబ్బంది గురించి ప్రజలేమను కుంటున్నారు? పోలీస్ స్టేషన్లలో ప్రజలకు సరైన ఆదరణ, సేవలు లభిస్తున్నాయా, ఫిర్యాదుదా రులతో సిబ్బంది ఏ విధంగా ప్రవర్తిస్తున్నారు? అనే విషయాలు తెలుసుకోవడం కోసం ఓ క్యూఆర్ కోడ్‌ను రూపొందించారు. క్యూఆర్ కోడ్ , సి ఎఫ్ సి ద్వారా పోలీసు సేవలపై ప్రజల నుండి వచ్చిన మొత్తం అభిప్రాయాల ఆధారంగా రాష్ట్ర స్థాయిలో 10 పోలీస్ స్టేషన్ లు ఎంపిక కాగా జగిత్యాల జిల్లా న్నుడి ఉత్తమ ప్రతిభ కనబరిచిన మేడిపల్లి ఎస్.ఐ శ్యామ్ రాజ్(రాష్ట్ర స్థాయిలో రెండవ స్థానం),ఇబ్రహీంపట్నం ఎస్సై అనిల్ (రాష్ట్ర స్థాయిలో ఆరవ స్థానం ) వచ్చి ఉత్తమ పోలీస్ స్టేషన్లుగా లు గా ఎంపిక కావడం జరిగింది. బుధవారం హైదరాబాదులోని డీజీపీ కార్యాలయం నందు పోలీస్ అధికారులకు ప్రశంసా పత్రాలను అందజేయడం జరిగింది.జిల్లా పోలీసు శాఖకు చెందిన ఇద్దరు పోలీసు అధికారులు తమ కృషి, నిష్ట, మరియు సమర్ధతతో రాష్ట్రస్థాయిలో గుర్తింపు తెచ్చి ప్రశంసా పత్రాలు అందుకున్న అధికారులను జిల్లా ఎస్పి అశోక్ కుమార్ ఐపిఎస్ ప్రత్యేకంగా అభినందించారు.భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షి స్తున్నాను అని అన్నారు.

## హిస్టరీ అండ్ టూరిజం మేనేజ్మెంట్ విభాగములో రాజేష్‌కు డాక్టరేట్

ఎడ్యుకేషన్ కేయు, మే 21 ప్రభాతవార్త:

కాకతీయ విశ్వవిద్యాలయం హిస్టరీ అండ్ టూరిజం మేనేజ్మెంట్ విభాగ, టూరిజం మేనేజ్మెంట్ పరిశోధకుడు నిమ్మల రాజేష్ కు విశ్వవిద్యాలయ పరిక్షల నియంత్రణ అధికారి ఆచార్య రాజేందర్ కట్ల డాక్టరేట్ ప్రకటించారు, డాక్టర్ నిమ్మల రాజేష్"హిస్టారికల్ మొన్యుమేంట్స్ ఇన్ నార్త్ తెలంగాణ ఫర్ ది ప్రమోషన్ ఆఫ్ టూరిజం ఏ స్టడీ " అనే అంశంపై విభాగ విశ్రాంత ఆచార్యులు డాక్టర్ టి. దయాకర్ రావు పర్యవేక్షణలో పూర్తీ చేసారు, కంటాయపాలెం గ్రామం, తొర్రూరు మండలం కు చెందినా డాక్టర్ నిమ్మల రాజేష్ ను పలువురు బోధన, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు అబినందించారు.

## కేయూఎన్ఎస్ఎస్ విద్యార్థులకు అభినందనలు

ఎడ్యుకేషన్ కేయు, మే 21 ప్రభాతవార్త:

కాకతీయ విశ్వవిద్యాలయ బయో టెక్నాలజీ విభాగ జాతీయ సేవా పథకం ఇద్దరు వాలంటీర్ లు ఈనెల 15, 16 తేదిలలో, కర్ణాటక రాష్ట్రం లోని, మంగళూర్ లోని యేనిపోయా డీమ్డ్ టూ బి యూనివర్సిటీ లో నిర్వహించిన ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ ఐకాన్ యూత్ - 2025 కాకతీయ యూనివర్సిటీ నుంచి పాల్గొన్న ఇద్దరు వాలంటీర్ లు గుజ్జర వికాస్ తేజ, శ్రీజా జాదవ్ లు విజయవంతంగా పాల్గొన్నారు అని, కాకతీయ యూనివర్సిటీ జాతీయ సేవ పథకం ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఆచార్య ఈసం నారాయణ తెలిపారు, వీరిలో గుజ్జర వికాస్ తేజ ఇన్నోవేటివ్ హారిజన్స్ ఐడియాథన్ ఫర్ ట్రాన్స్ఫర్మేటివ్ స్టార్టప్స్" అనే అంశం పై పోస్టర్ ప్రదర్శించినట్టు, శ్రీజా జాదవ్ థీమ్ పేపర్ ను ప్రదర్శించినట్టు ఆయన తెలిపారు, వీరిని వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం, విభాగ అధిపతి డాక్టర్ టి. శాస్త్రి, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రాధిక అబినందనలు తెలిపారు.

# రాష్ట్రంలో అత్యధిక సార్లు బీఫారం పొందింది నేనే

## మాజీ మంత్రి జీవన్ రెడ్డి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



కాంగ్రెస్ పార్టీ నుండి రాష్ట్రంలో అత్యధిక సార్లు బీఫారం పొందిన వ్యక్తి నేనేనని గెలిచినా ఓడిన నియోజకవర్గ అభివృద్ధి కోసం పార్టీ బలోపేతం కోసం పనిచేశానని పేర్కొన్నారుజగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్లో మాజీ మంత్రివర్యులు తాటిపర్తి జీవన్ రెడ్డి బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించారు.సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూఆర్ కృష్ణయ్య స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలనడం పైరాహుల్ గాంధీ ఆలోచన విధానానికి అనుగుణంగా బలహీన వర్గాలకు జనాభా ప్రాతిపదిక హక్కులు కల్పించాలనికుల గణన చేపట్టి అన్ని రాజకీయ పార్టీలను సమన్వయం చేసి, రాష్ట్ర గవర్నర్ ద్వారా విన్నవించడం జరిగింది9వ షెడ్యూల్ లో చేర్చి రాష్ట్రాలకే అధికారం కల్పించేలా చర్యలు చేపట్టాలి అన్నారుబలహీన వర్గాల వారికి విద్య, ఉద్యోగాలలో 42 శాతం రిజర్వేషన్ కల్పించే అవకాశం ఉంటుంది.గాంధీభవన్ లో స్థానిక ఎమ్మెల్యే అంశం చర్చకు రావడం తో చట్ట సభలకు ఎంపికయ్యే అభ్యర్థులు ఏ పార్టీ వారు అనేది స్పీకర్ మాత్రమే చెప్పగలరు అని చెప్పాను.నేను ఏదో సహనం కోల్పోయిన..అసహనం గా మాట్లాడుతున్న అంటున్నారు.. నేను ఎక్కడ సహనం కోల్పోయిన చెప్పాలన్నారురాజీవ్ గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ 1985లో లో చేరిన 40 ఏళ్లుగా పార్టీ కోసం పని చేస్తున్న..చెప్పడానికి గర్వంగా ఉంది అన్నారుఅవును నిజమే..అత్యధిక సార్లు బీ ఫారం పొందిన. అత్యధికంగా బీ ఫారం పొందడం కాంగ్రెసు పార్టీ తో నాకు ఉన్న అనుబంధం తెలియజేస్తుంది అన్నారుపార్లమెంట్ లో ఏ పరిస్థితిలో పోటీ చేయాల్సి వచ్చింది..జగిత్యాల శాసన సభ కు ఉప ఎన్నిక రావడం తో అప్పుడు కాంగ్రెస్ కు 24 సీట్లు మాత్రమే ఉండగా, రాష్ట్రం అంతా జగిత్యాల ఎన్నికల పై దృష్టి సారించింది 1 లక్ష ఓట్లు పోలితే 54 వేల ఓట్లు మెజార్టీ సాధించిన..జగిత్యాల ప్రజలకు నా పై ఉన్న అభిమానం. ఉన్నారునేను గెలిసిన ఏ ఎన్నికల్లో అయినా జగిత్యాలలో మెజార్టీ వచ్చింది.1985 లో రాజకీయాలకు అతీతంగా ఓట్లు వేసి గెలిపించారు.ప్రజల సమస్యల కోసం పాటుపడుతున్నానని ప్రజలు ఓట్లు వేసి గెలిపించారు.తెలంగాణ ఉద్యమం ఉధృతంగా సాగుతున్న సమయంలో కేసీఆర్ పై పోటీ చేసిన అన్నారుఎం పీ ఎన్నికల్లో మత పరంగా ఓటర్లను ప్రభావితం చేశారో..అందరికీ తెలుసు అన్నారుఎమ్మెల్సి గా విద్యావంతుల ఏకైక ప్రతినిధిగా ఎన్నికయ్యను. మహిళలు, నిరుద్యోగులు, ఉద్యోగుల సమస్యలు లేవనెత్తి పరిష్కారానికి కృషి చేసిన అన్నారు2014 లో ఉత్తర తెలంగాణ లోని మూడు ఉమ్మడి జిల్లా ల నుండి ఏకైక ప్రతినిధినీ.ప్రజల సమస్యలు పరిష్కారం కోసం ప్రభుత్వం పై ఒత్తిడి తెస్తూ. బీ ఆర్ ఎస్ ప్రజా వ్యతిరేక విధానాలు వ్యతిరేకించిన ఒకే ఒక్కడిని నేనే అన్నారువిద్యుత్ అదనం వినియోగం కింద అదనపు డిపాజిట్ ప్రవేశపెడితే. వినియోగదారులతో ధర్నా చేస్తే సి ఎండి అదనపు డిపాజిట్ ఉపసంహరించుకున్నారు.చిప్ లిక్కర్ విరమించుకోవాలని ఉద్యమించిన ఘనత నాదేనన్నారుస్థానిక కాంగ్రెస్ నాయకులు అకుంఠిత దీక్షతతో పార్టీ కోసం పని చేస్తున్నారు.నేను వ్యక్తిగత ప్రయోజనాలతో ఎన్నడూ అధికార పార్టీ తో అంటకాగేందుకు ప్రయత్నం చేయలేదు అన్నారుప్రజల ప్రయోజనమే నా ప్రయోజనంగా భావించాను. ఎన్నడు వేరువలే. అన్నాడుకాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కష్టంతో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది అన్నాడుఅభివృద్ధి అంటే డబుల్ బెడ్రూమ్ మినహా ఏది కనపడదా... ఉమ్మడి రాష్ట్రంలో 4000 ఇళ్ల నిర్మాణాలు హైదరాబాద్ మినహా ఎక్కడ చేపట్టలేదు. నిరుపేదల సొంత ఇంటి కల నెరవేర్చాలని నూకపెల్లి లో భూసేకరణ చేసి 4000 ఇళ్లు మంజూరు చేసిన ఉన్నారుపురోగతి లో ఉన్న ఇల్లు పూర్తి చేస్తే పూర్తి అయ్యేవి.ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేస్తే కాంగ్రెస్ పార్టీ కి ఎక్కడ పేరు వస్తాధో అని డబుల్ బెడ్రూమ్ తెర పైకి తీసుకు వచ్చారు అన్నారుఇందిరమ్మ ఇళ్లు కొన్ని కూల్చివేసి. డబుల్ బెడ్రూమ్ నిర్మాణం చేపట్టారు.కవిత జగిత్యాల లో మా ఎమ్మెల్యే సంజయన్న అని అన్నది నిజమా అబద్ధమా ఐదు సంవత్సరాలు ఎమ్మెల్యేగా అధికారం చెల్లించారుడబుల్ బెడ్రూమ్ ఇళ్ల నిర్మాణాలను తెర పైకి తీసుకు వచ్చింది జీవన్ రెడ్డి.అభివృద్ధి రెండు రకాలు సాధారణంగా చేసే అభివృద్ధి..జగిత్యాలలో మెడికల్ కళాశాల ఏర్పాటు సాధారణం రాష్ట్రం మొత్తం పాలసీ అదిజిల్లాకో మిషన్ కాకతీయ అనేది ఒక పాలసీ..కూకట్పల్లి తర్వాత బయట ఏర్పాటు చేసిన కలశాల జే ఎన్ టి యూ, అగ్రికల్చర్ కలశాల , చలిగాల్ వాలాంతరి, ధరూర్ క్యాంప్,స్థలాన్ని సేకరించానని నేను ఎప్పుడు అనలేదు అన్నారుస్థలాన్ని కాపాడిన అంటేబస్ డిపో ఎలా పెట్టారు.. సబ్స్టేషన్ ఎలా ఏర్పాటు చేశారు అంటే అది పబ్లిక్ అవసరాల కోసం ఏర్పాటు చేశానన్నారునా పార్టీ కార్యాలం కోసం నేను ఎన్నడూ చేయలేదు..బీ ఆర్ ఎస్ పార్టీ కార్యాలయం కోసం ఎకరం భూమి కేటాయించుకున్నావా లేదా ఉన్నారుపదేళ్లు అధికారంలో ఉన్నావు కదా 1 కోటి రూపాయలు పెట్టి జగిత్యాల నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయలేదువీ ఆర్ కే నుండి బీటీ రోడ్డు వేసిన యావర్ రోడ్డు పై ట్రాఫిక్ తగ్గించేందుకు బై పాస్ రోడ్డు వేసిన.యావర్ రోడ్డు వెడల్పు కోసం తీర్మానం చేస్తే తొక్కి పెట్టారు.టీ డీ అర్ తెరపైకి తీసుకు వచ్చారు.అందరినీ ఒప్పించి, మెప్పించి యావర రోడ్డు వెడల్పు చేసిన.ఉన్నది మాట్లాడితే ఉలిక్కి పడుతావా అన్నారు.యావర్ రోడ్డు ప్రభుత్వ స్థలాలు వద్ద వెడల్పు చేసినావు శ్రీనివాస థియేటర్ మంచాలు కృష్ణ సంబంధించిన రోడ్డు వద్ద వెడల్పు చేయలేదునా రాజకీయ జీవితం నల్లేరు నడక కాదు..మీ అంత అదృష్ట వంతుడిని కాదు.పోరాట స్ఫూర్తితో ప్రజా జీవితంలో కొనసాగుతున్న. కాంగ్రెస్ మాదే ఉన్న పార్టీలు అన్ని నీవేజనతా పార్టీ, ఎక్కడ ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీ నీది. అన్నారుకవిత సంజయ్ ను గెలిపించేందుకు కాలుకు బలుపా కట్టుకుని గెలిపించింది.అంతర్ గాం లో ఎంత మెజార్టీ తీసుకు వచ్చినవి చెప్పాలి..ప్రజలు ఎవరికి బాధ్యత అప్పగిస్తేఆ పని చేసి పెట్టాలి అన్నారుఅభివృద్ధి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు చేత కదా..వ్యక్తి గత ప్రయోజనాలే అభివృద్ధి అంటే దానికి ఎవరు జవాబు చెప్పలేరు..కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ఉన్న పార్టీ..ఇందిరా, రాజీవ్ గాంధీ స్ఫూర్తి తో పార్టీ పటిష్టత కోసం కృషి చేస్తున్నాం.రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి చట్టంలో మార్పు తెచ్చి బీసీని మున్సిపల్ ఛైర్మన్ చేసిన అన్నారుమానసికంగా గురి చేస్తే రాజీనామా చేస్తేచట్టంలో లోపాన్ని ఆసరా చేసుకొని బలహీన వర్గాలకు చెందాల్సిన అధికారం ఉన్నత వర్గాలకు కట్టబెట్టింది ఎవరు..జగిత్యాల మున్సిపల్ ఛైర్పర్సన్ పదవి, మండల పరిషత్ పదవి హక్కులను కాలరాసి మాట్లాడితే ఎలా అన్నారురాజకీయంగా అత్యధికంగా బీ ఫారం తీసుకోవడం ఎంత అనుబంధం ఉంటే వస్తుంది..14 సార్లు పోటీ చేసిన..అత్యధికంగా గెలిసింది నేను..ఓడింది నేను..నర్సింగ్ పూర్ లో గత ప్రభుత్వంలో 100 ఎకరాలు అన్యాక్రతం అయితే ఉలుకు లేదు.. పలుకు లేదు..నేను ప్రభుత్వ భూమిని కాపాడిన అన్నారుప్రజా జీవితం ఒక పోరాటం గా భావిస్తా. ఉమ్మడి రాష్ట్రంలో ఎక్కడ మొత్తం స్థానిక ఎన్నికలు గెలవలేదు. మన దగ్గర..రత్నాకర్ రావు దగ్గర మొత్తం మనం గెలిసినం..అన్నారుఉమ్మడి రాష్ట్రంలో ప్రతి రోజు త్రాగు నీరు సరఫరా చేసినం.ప్రభుత్వ కార్యాలయాల వద్ద రోడ్డు వెడల్పు చేసినావు. వ్యక్తిగత ప్రయోజనాలకోసం కాళ్లల్ల కట్టే పెట్టీ అభివృద్ధి కోసం అంటే ఎలా.. అని నిలదీశారు. ప్రజా జీవి తమలో అనేక ఆటుపోట్లు ఎదుర్కొన్న ఓడిన గెలిచిన ప్రజాసేవకే అంకితం అంకితం అయ్యి నియోజకవర్గ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం పని చేసినట్టు పేర్కొన్నారు, ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు బండ శంకర్ గాజంగి నందయ్య కొత్తమోహన్ చల్గాల్ రాజేందర్ మన్సూర్ చందా రాధా కిషన్ గాజుల రాజేందర్ చాంద్ పాషా పరమేష్ బాబు రఘువీర్ గౌడ్ స్వామి గౌడ్ జీవన్ మహిపాల్ పూర్ణచందర్ రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

## మహిళలు ఔత్సాహితకను పెంపొందించుకోవాలి

-ఎంఐఎస్ అధికారి అక్కల రమేష్

సంగెం, మే 21, ప్రభాతవార్త:

మహిళల్లో ఔత్సాహికితను పెంపొందించుకున్నప్పుడే అన్ని రంగాల్లో సమానంగా రాణిస్తారని ఎంఐఎస్ అధికారి అక్కల రమేష్ అన్నారు. బుదవారం రోజున సంగెం మండలంలో మొండ్రాయి గ్రామంలో ప్రజ్వల్ రైతు ఉత్పత్తిదారుల సంఘం క్షేత్రసిబ్బంది తీటి ప్రవీణ్, నాగరాజుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ఎంఐఎస్ అధికారి అక్కల రమేష్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళలను ఉద్దేశించి రమేష్ మాట్లాడుతూ మహిళా సంఘాలు, క్షేత్రస్థాయి నుండి మహిళల్లో వారు ఔత్సహికతను పెంపొందించుకున్నప్పుడే అన్ని రంగాల్లోనూ రాణించగలుగుతారని, ఇందులో మహిళల పాత్ర గణనీయమైనని దీనికి కుటుంబ పోషణతో పాటు వ్యవసాయ రంగంలో కూడా మహిళలు ముఖ్య పాత్ర వహించాలని ఆయన వారికి సూచించారు. పురుషులతో పాటు మహిళలు కూడా సమాన స్థాయిలో ఎదగాలని వారు సాధికారతను పెంపొందించుకోవాలని అంతేకాకుండా మహిళలు ఎవరిపై ఆధారపడకుండా తమంతట తాము ప్రతి రంగంలోనూ అభివృద్ధితో పాటు ఔత్సహికతను పెంపొందించుకున్నప్పుడే సమాజంలో వారు గుర్తింపు పొందుతారని అదేవిధంగా మహిళా సంఘాలు వారి శ్రేయోభివృద్ధి కోసం వివిధ కుటీర పరిశ్రమలు స్థాపించుకొని సమాజాభివృద్ధి కోసం తోడ్పడాలని వారు సమాజంలో గౌరవంగా రాణించాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో టియు మేనేజర్ అయాషనిషాక్, గ్రామ బీసీ కో ఫార్మర్స్, వీవో సంఘ సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.